నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 319
మంగళవారం | 9 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం శు.విదియ రా.8.31 వరకు, ఉత్తరాభాద్ర రా.9.04 వరకు, వర్జ్యం ఉ.7.19 నుంచి 8.50 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ. 8.17 నుంచి 9.07 వరకు తిరిగి రా. 10.50 నుంచి 11.37 వరకు

# రీల్స్ లేవు.. షార్ట్స్ లేవు..

## రోడ్డెక్కిన నేపాల్ యువత

- సోషల్ మీడియా పై నేపాల్ సర్కార్ నిషేధం
- జెన్ జెడ్ పేరుతో ఖాట్మండ్ లో ఆందోళనలు
- యాప్స్ పై నిషేధాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం
- పార్లమెంట్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నం-. భద్రతా బలగాలు కాల్పులు
- 16 మంది మృతి 80 మందికి పైగా తీవ్ర గాయాలు

నేపాల్ రాజధాని నగరం ఖాట్మండ్‌లో జెన్‌జెడ్ పేరుతో యువత సారథ్యంలో భారీ ఆందోళనలు చోటుచేసుకుంటున్నాయి. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రభుత్వంలో అవినీతి, సోషల్ మీడియా యాప్స్ పై నిషేదాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతోంది. మొదట అంతంతా మాత్రంగా మొదలైన ఈ ఉద్యమం నగరాలకు వ్యాపించి.. అనంతరం పార్లమెంట్ సమీపంలో యువత పెద్ద ఎత్తున ఆందోళనకు దిగింది.

6లో



### ఉపరాష్ట్రపతి ఎన్నికకు

# అంతా రె'ఢీ'

- ఉపరాష్ట్రపతి పదవికి జగ్దీప్ ధనౖడ్ రాజీనామా తో అనివార్య ఎన్నిక
- ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు
- తొలి ఓటు వేయనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- సాయంత్రానికి ఫలితం వెలువడే అవకాశం



6లో

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. ఈ ఎన్నికకు దూరంగా ఉంటామని ఇప్పటికే బీఆర్ఎస్, బీజేడీలు ప్రకటించాయి.

## గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌తో పర్యావరణం నాశనం

ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కాంగ్రెస్ నేత సోనియా గాంధీ వ్యాసం - జాతీయస్థాయిలో చర్చనీయాంశమైన వైనం

న్యూఢిల్లీ : భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్ట్పై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ పర్యావరణాన్ని మాత్రమే కాకుండా, స్థానిక ఆదివాసీల హక్కులను కూడా తీవ్రంగా ప్రమాదంలోకి నెట్టేస్తోందని ఆమె హెచ్చరించారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ఆమె రాసిన వ్యాసం ప్రస్తుతం జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది.



6లో

## స్వల్ప లాభాల్లో సూచీలు

ఆఖరి గంటలో అమ్మకాల ఒత్తిడి
దూసుకెళ్లిన టాటా మోటర్స్ షేర్లు

బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు సెషన్ ముగిసే సమయానికి లాభాలు కొంత తగ్గినప్పటికీ సోమవారం సానుకూలంగానే ముగిశాయి.



5లో

### మేడారం, బాసర ఆలయాల..

# అభివృద్ధికి ప్రణాళికలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

- సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి
- భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలి
- భవిష్యత్ అవసరాలకు జంపన్నవాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి
- ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి, అడ్లూరి



2లో

మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేవాలయాల అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### జీఎస్టీ 2.0.. స్వదేశీ అని

# గర్వంగా చెప్పండి


ఎంపీలకు ప్రధాని మోడీ సూచన - సంస్కరణలను మేక్ ఇన్ ఇండియా లోనే భాగం
అవగాహన కల్పించేలా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండని పిలుపు
20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు
హస్తకళాకారులు, చిన్న పరిశ్రమలు పాల్గొనేలా స్వదేశీ ప్రదర్శనలు, జాతరలు పెట్టాలి

: జీఎస్టీ 2.0 పేరిట తెచ్చిన సంస్కరణలను మేక్ ఇన్ ఇండియా ప్రచారంలో భాగంగానే పరిగణించాలని.. వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ల డంతో పాటు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్డీయే ఎంపీలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు.



6లో

## అంతా ఇంతే!






ప్రచారానికి హెలీకాప్టర్ దొరకలేదని ఇలా...

### నగర ప్రజల

## దాహార్తిని తీర్చేందుకే...



- గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించాం
- ఫేస్ 2-3 లకు శంకు స్థాపన చేస్తు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం గండిపేట మండలం ఉస్మాన్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, మరియు 3 కు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి హాజరై శంకుస్థాపన చేశారు.


వివరాలు-3లో

### తలసరి ఆదాయంలో దేశంలోనే

# తెలంగాణ నెంబర్ వన్

- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధి
- కర్ణాటక, హర్యానాలను అధిగమించి రికార్డు సాధించాం
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయంలో (ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో) అగ్రస్థానంలో నిలిచిందని , కర్ణాటక, హర్యానాలను అధిగమించి ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం పరిశ్రమలు, సేవా రంగం స్థిరమైన వృద్ధితో మొత్తంగా తెలంగాణ భారతదేశంలో అత్యంత చురుకైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మనమందరం దీని నుంచి ప్రేరణ పొంది, మన ప్రజల సమగ్ర సంక్షేమం కోసం మరింత కృషికి ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. తెలంగాణ రైసింగ్ లో బ్యాంకర్ల పాత్ర ఉంది ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందనీ తెలిపారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



"మీరు ప్రపంచంలో చూడాలనుకునే మార్పు మీరు స్వయంగా అవ్వండి."
- మహాత్మా గాంధీ



"వక్త లేకుండా మనశక్తి బలం కాదు అది సమన్వయం అయ్యి, ఏకీకృతం అయితేగాని బలం."
- సర్దార్ వల్లభాయ్ పటేల్



"మరణాన్ని భయపడను అని ఎవరు చెప్తే, వారు అబద్ధం చెప్తున్నారు లేదా గోర్ఖా సైనికుడు."
- ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్ షా

# తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

● వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధి ● కర్ణాటక, హర్యానాలను అధిగమించి రికార్డు సాధించాం
● రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయంలో (ప్రతి వ్యక్తి ఆదాయంలో రూ. 3.87 లక్షలతో) అగ్రస్థానంలో నిలిచిందని , కర్ణాటక, హర్యానాలను అధిగమించి ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారి ఈ అగ్రస్థానాన్ని సాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం పరిశ్రమలు, సేవా రంగం స్థిరమైన వృద్ధితో మొత్తంగా తెలంగాణ భారతదేశంలో అత్యంత చురుకైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తూ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మనమందరం దీని నుంచి ప్రేరణ పొంది, మన ప్రజల సమగ్ర సంక్షేమం కోసం మరింత కృషికి ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. తెలంగాణ రైసింగ్ లో బ్యాంకర్ల పాత్ర ఉంది ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణాల విభాగంలో మంచి ఫలితాలు సాధించటం పట్ల సంతోషంగా ఉందనీ తెలిపారు. ప్రాధాన్య రంగంలో %ూజూ%(వార్షిక కరుణ ప్రణాళిక) రుణ లక్ష్యాలలో మొదటి త్రైమాసికంలోనే 33.64% సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నిరంతరం అధిక సీడీ రేషియోను కొనసాగించడం గర్వకారణం. ఈ త్రైమాసికంలో ఇది 126.50% గా ఉంది. తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటి. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో బలమైన వృద్ధితో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను మన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించి, పలు పథకాలను అమలు చేస్తోంది, అర్హులైన రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, కొన్ని పంటలకు బోనస్, ప్రధాన-మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటివి ఉన్నాయి. వీటి ఫలితంగా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా పెరుగుతోంది అన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టి సీఎల్డబ్ల్యూ -2024 పథకం కింద అర్హులైన వారికి రుణ మాఫీని తక్కువ సమయంలోనే అమలు చేసి చరిత్ర సృష్టించాం అని తెలిపారు. వీటిలో గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి, రైతులకు నిధులు విడుదల చేసాం అన్నారు. పంట ఉత్పత్తి, ముఖ్యంగా వరి ఉత్పత్తి పెరగడంతో, తెలంగాణ ఎఫ్సీఐ కి వరి సరఫరా చేసే ప్రధాన రాష్ట్రాలలో ఒకటిగా ఎదుగుతోందనీ వివరించారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోంది, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు, ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాంకులు మరింత రుణ సహాయం అది చాలా అన్నారు. వ్యాపారానికి అనుకూలమైన, సృజనాత్మక విధానాలు మరియు ప్రభుత్వ చొరవల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి, పరిశ్రమల వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఇటీవల హైటెక్స్ లో రోడ్షో నిర్వహించాం. హ్యామ్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో 13,000 కి.మీ. అంతర్గత రహదారుల నిర్మాణానికి ఇది ప్రారంభం. ఇది రాష్ట్రానికి మరింత మౌలిక వసతులు అందించి, కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. ఈ ప్రాజెక్ట్ లో బ్యాంకులు చురుకుగా పాల్గొనాలని కోరుతున్నాం. ఎంఎస్ఎంఈ రంగం రాష్ట్రంలో అత్యధిక ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలలో ఒకటి. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో బ్యాంకులు ఈ రంగంలో 33.42% ఎసీపీ రుణ లక్ష్యాలు సాధించడం అభినందనీయ విషయం. ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నందున, బ్యాంకులు మరింత దృష్టి పెట్టి, క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రోస్మాల్ ఎంటర్ప్రైజెస్ కవరేజ్ వర్కింగ్ క్యాపిటల్ రుణాలను పెంచాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తుంది. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట 30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సకాలంలో, పెద్ద ఎత్తున బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధి కోసం బ్యాంకులు మరింత ప్రాధాన్యత ఇవ్వాలి,రాష్ట్రంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు ఖర్చు చేస్తుంది, ఇందిరమ్మ లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆశిస్తున్న యువకుల పట్ల బ్యాంకర్లు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి అన్నారు. వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంలో యాంకర్లు మానవి కోణంలో ఆలోచన చేయాలి అన్నారు. అంతే తప్ప రుణం కావాలంటే ఆస్తులు తాకట్టు పెట్టాలి, బ్యాంకుల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని బ్యాంకర్లు ఒత్తిడి చేయడం సరైనది కాదని డిప్యూటీ సీఎం అన్నారు. ఇది సమాజ సమగ్ర అభివృద్ధికి అవసరం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక చేరిక లో బ్యాంకులు నిరంతరం అవసరమైన వారికి సేవలు అందిస్తున్నాయి.సీఎంజేడీవై ఖాతాలు ప్రారంభించడం, సామాజిక భద్రత మరియు బీమా పథకాల కింద లబ్ధిదారులందరినీ కవర్ చేయడంలో పూర్తి సంతృప్తి వచ్చేలా కొనసాగించాలి అన్నారు. బ్యాంకింగ్ రంగం ఆర్థిక సాధికారత, ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు అభినందిస్తూ, భాగస్వాములందరి మధ్య మరింత బలమైన సహకారం అవసరం. కలిసికట్టుగా, మనం తెలంగాణలో సమగ్ర, సాంకేతిక ఆధారిత, సుస్థిర బ్యాంకింగ్ వైపు ముందుకు సాగుదాం అన్నారు. ఈ త్రైమాసిక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు డిప్యూటీ సీఎం తెలిపారు.

# యూరియా కొరత.. పాపం బీజేపీదే

● తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వివక్ష ● యూరియా కొరత వల్ల తెలంగాణ రైతుల్లో ఆందోళన
● యూరియాపై రైతులను రెచ్చగొడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ ● ఎరువులు 100 శాతం కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత
● రాష్ట్రానికి రావాల్సిన 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ● కేంద్రం సరఫరా చేసింది 5.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే ● తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది
రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. సోమవారం గాంధీభవన్లో శంకర్ నాయక్ ఎమ్మెల్సీ, మల్రెడ్డి రామ్ రెడ్డి రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్, సామ రామ్మోహన్ రెడ్డి మీడియా కమిటీ ఛైర్మన్, కత్తి వెంకట్ స్వామి, కైలాష్ నేత లతో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ రైతాంగం ఎరువులకు సంబంధించిన పడుతున్న ఇబ్బందుల పై ముఖ్యమంత్రి , పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేశారు. అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులము కలిసాం..పలుమార్లు లెటర్ ల ద్వారా విజ్ఞప్తి చేశాం. కానీ బీజేపీ ప్రభుత్వం ఎరువుల సరఫరా పై తెలంగాణ పట్ల ఇక్కడి రైతుల పట్ల వివక్ష చూపుతుంది రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి ఎరువుల తయారీ ,సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. ఎరువులు 100 శాతం బాధ్యత కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున చాలా సార్లు విజ్ఞప్తి చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి 22 వేల కోట్ల రుణమాఫీ, రైతు భరోసా ద్వారాఎకరాకు రూ.6 వేల చొప్పున 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేయడం ,సన్న వడ్ల కి రూ.500 బోనస్ ఇవ్వడం రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత రావాలని బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి. ఎరువులకు సంబంధించిన ఇబ్బంది ఉంది.. దీనికి బాధ్యత వహించాల్సిన వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. తెలంగాణ రైతాంగంను గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొడుతున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో యూరియా ఇస్తే ఓటు వేస్తాం లేకపోతే వేయము అని కేటీఆర్ అన్నారు. యూరియా ఇవ్వలేదు.. రేపు ఎవరికి ఓటు వేస్తారు..తెలుగు బిడ్డకు వేస్తారా ఎవరికి వేస్తారో చూస్తాం. రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ లో నాలుగు నెలలు ఉత్పత్తి ఆపివేసి తెలంగాణ రైతాంగాన్ని కావాలని ఇబ్బంది పెట్టారు. నేను రైతు బిడ్డగా మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల ఇబ్బందులు క్షేత్ర స్థాయిలో గమనిస్తున్నాం. రాష్ట్రానికి రావాల్సిన 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా 5.2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ను నిలదీయాలి.. బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ రాజ్యసభ సభ్యులు, లోక్ సభ సభ్యులు ఉన్న తెలంగాణ రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. మేము కేంద్రం మీద నెపం నెట్టడం లేదు... రసాయనాల ఎరువులకు సంబంధించిన శాఖ కేంద్రంలో ఉంటుంది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీరు తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తే తెలంగాణ రైతాంగం గోస మీకు పట్టినట్లయితే తెలంగాణ రైతాంగం అవసరమైన ఎరువులు అందించేలా మీరు మాట్లాడండి. ఎరువుల లోటు వల్ల దిగుబడుల పై ప్రభావం పడే అవకాశం ఉంది. విత్తనాలు ,విద్యుత్ ఇంకా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.. ఎరువులు మొత్తం కేంద్రానివే మీరు రాజకీయాల కక్ష ఉంటే.. వేధింపులు చేయాలనుకుంటే తెలంగాణ ప్రజా ప్రతినిధుల పై చేయండి.. కానీ తెలంగాణ రైతాంగం పై కాదు. రైతుల రోడ్ల మీద నిలబడే పరిస్థితి తెచ్చారు. రాష్ట్ర ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి తో తో మాట్లాడి తెలంగాణ లో త్వరలో బీజేపీ కి వ్యతిరేకంగా కార్యాచరణ తీసుకుంటాం.. రైతుల సహకారంతో ఒత్తిడి తీసుకొస్తాం. రైతుల పట్ల బాధ్యతగా మిమ్మలని అడుగుతున్నాం. అన్నదాత లు కష్టాల్లో ఉంటే తెలంగాణ పై ప్రభావం ఉంటుంది. దిగుబడి తగ్గితే రాష్ట్ర ఆదాయంపై ,రైతుల ఆదాయంపై ,మొత్తం వ్యవస్థల మీద ప్రభావం ఉంటుంది. వెంటనే యుద్ధ ప్రాతిపదికన తెలంగాణ కు ఎరువులు పంపించాలి. స్వయంగా ఢిల్లీ వెళ్ళి వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర మంత్రులను కలిశారు. పార్లమెంట్ లో లోక్ సభ రాజ్యసభ సభ్యులు ఎరువుల పై డిమాండ్ చేస్తూ నిరసనలు చేశారు. మా ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని సంబంధిత మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. మేము కూడా కేంద్ర మంత్రి హరిప్రియ పటేల్ ను కలిసి ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశాం. ఫెడరల్ సిస్టమ్ లో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్న తెలంగాణ ఎరువుల కొరత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు బీజేపీ పాపం. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కు రైతులపై అవగాహన లేదు ఎరువుల కొరత పై మీ అధినాయకత్వాన్ని ఎందుకు అడగలేదు.. ఎరువుల కొరత పై మీ పాత్ర, తీసుకున్న నిర్ణయం.. రాసిన లెటర్ బయటపెట్టండి బీఆర్ఎస్ పార్టీ రైతుల్లో భయాందోళనలు సృష్టించారు..కొంత మంది రైతులు ముందస్తు ఎరువులు కొనడం వల్ల ఇబ్బందులు వచ్చాయి. అధికారంలో ఉన్న పార్టీ కృత్రిమ ఎరువులను సృష్టిస్తుందా. రామచంద్ర రావు ఒక్కసారైనా ఎరువుల పై కేంద్ర ప్రభుత్వానికి లెటర్ రాశారా.. డిమాండ్ చేశారా. రామచంద్ర రావు కి ఎంత సేపు రిజర్వేషన్లు వ్యతిరేకించడం తెలుసు.. ఆయనకు ఎరువుల పై వ్యవసాయం పై అవగాహన ఉందా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# అబద్ధాల అంబాసిడర్‌గా కేటీఆర్

● మైదం మహేష్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదు ● జీతం ప్రాసెస్లో నిర్లక్ష్యం చేసిన ఇద్దరు సిబ్బందిని ఇప్పటికే విధుల నుండి తొలగించాం ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ
మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ములుగులో మల్టి పర్పస్ వర్కర్ మైదం మహేష్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకోవడం సిగ్గుచేటు అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క అన్నారు. టీఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట సఫాయి అన్నలు నిరసనలు చేస్తే పట్టించుకోని మీరు, నేడు మొసలి కన్నీరు కారిస్తే కార్మికులు నమ్మే పరిస్థితి లేదు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న వేలాది పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నాము. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నాము. మీ హయంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియక ఇబ్బంది పడిన 50 వేల మందికి పైగా ఎం.పీ.డబ్ల్యూ కార్మికులకు ఇప్పుడు ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు అందుతున్నాయి. ములుగులో మైదం మహేష్ జీతం ఆలస్యం కావడంలో ప్రభుత్వ తప్పిదం లేదు. జీతం ప్రాసెస్ చేసే సమయంలో స్థానిక పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వలన రెండు నెలల వేతనం ఆలస్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి, ములుగులో వందలాది మందికి జీతాలు సమయానికి అందాయి. మహేష్ విషయంలో మాత్రమే ఇలాంటి నిర్లక్ష్యం జరిగింది, అది కూడా స్థానిక సిబ్బంది పొరపాటుతో జరిగింది. బాధ్యులపై తక్షణ చర్య తీసుకొని పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి, బిల్ కలెక్టర్ను విధులనుంచి తొలగించాము. మైదం మహేష్ కుటుంబానికి పరిహారం అందించడం జరిగింది. కింది స్థాయి సిబ్బంది కారణంగా మైదం మహేష్ జీతం ఆలస్యం అయ్యింది తప్ప బడ్జెట్ లేక కాదని జీతం అందుకున్న మిగిలిన కార్మికులు, కార్మిక నాయకులు స్పష్టం చేశారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పాటైయ్యింది. ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోంది. మంచి నీళ్లు అనుకుని పొరపాటున పురుగుమందు తాగానని మైదం మహేష్ స్వయంగా చెప్పిన రికార్డులు ఉన్నాయి. అయినప్పటికీ దాన్ని రాజకీయంగా వాడుకోవడం, శవ రాజకీయాలు చేయడం కేటీఆర్ కే చెల్లింది. కేటీఆర్ పదేపదే అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక అబద్ధాన్ని నూరుసార్లు చెప్పి నిజమని నమ్మించడమే గోబెల్స్ పాఠం. కానీ కేటీఆర్ దానిని మించి పోయాడు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు తన సొంత నియోజకవర్గంలో సర్పంచ్ లు, కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పట్టించుకోలేదు. ముగ్గురు పిల్లలున్నారని ఆదుకోవాలని ఓ తల్లి విజ్ఞప్తి చేస్తే..నా కోసం పిల్లల్ని కన్నవా అని అవమానాలకు గురి చేశాడు. అలాంటి కేటీఆర్ ఇప్పుడు అధికారం పోగానే ప్రజల మీద కపట ప్రేమ ప్రదర్శించడం హాస్యాస్పదం గా ఉంది. మైదం మహేష్ విషయంలో కేటీఆర్ అబద్ధాలు మానుకోని నిజాల మీద బతకాలి. మైదం మహేష్ కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 'ఏఐ' సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

● ఆస్ట్రేలియా 'డికన్ యూనివర్సిటీ' భాగస్వామ్యంతో ఏర్పాటు ● మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' పై సంతకాలు



తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో 'ఏఐ' సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'డికన్ విశ్వవిద్యాలయం' ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్ వోఐ)పై సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో 'డికన్ యూనివర్సిటీ' వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా సంతకాలు చేశారు. అనంతరం ఈ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. 'అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఏఐ రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ఏఐలో నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు డికన్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నాం. ఇది కేవలం లాంఛనప్రాయ ఒప్పందం కాదు. రాబోయే రోజుల్లో కీలక రంగాల్లో తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షి సంబంధాల మెరుగుదలకు దిక్సూచీగా మారుతుంది. సమాజానికి ఉపయోగపడే అత్యాధునిక ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశోధనలు, వ్యవస్థాపకతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**ఏఐ కోర్సుల రూపకల్పన, శిక్షణ, స్టార్టప్ లకు చేయూత**

'ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ రంగాల్లో ప్రపంచానికి అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తెలంగాణ నుంచే అందించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం.

ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీ సంయుక్తంగా నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏఐ కోర్సులకు రూపకల్పన చేసి, ఇక్కడి యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణనిస్తాయి. మన ఏఐ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ మార్కెట్ లో తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వ వ్యాప్తం చేసేలా ఆస్ట్రేలియా నిపుణులు మార్గదర్శకత్వం చేస్తారు ' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

**ఏఐ ఆధారిత పౌర సేవలను అందించేలా...**

'ఏఐ కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాకుండా, సమ్మిళిత వృద్ధికి, మానవాభివృద్ధికి ఒక శక్తివంతమైన సాధనంగా మార్చేలా మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తోంది. ఈ లక్ష్య సాధనలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ మార్గదర్శిగా మారుతుంది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గవర్నెన్స్ తదితర రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంచి పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేలా సంయుక్త పరిశోధనలు నిర్వహిస్తాం. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనేందుకు కృషి చేస్తాం' అని తెలిపారు.అందుకే ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాంబీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్, వీసీ, డికన్ యూనివర్సిటీ 'ఏఐలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రజల శ్రేయస్సు కోసం సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతోనే భారత్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం.

ఇందుకోసం తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని గుర్తించాం. అందుకే ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాం' డికన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ మార్టిన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కాన్సుల్ జనరల్(ఆస్ట్రేలియన్ కాన్సులేట్- జనరల్ బెంగళూరు) స్టీవెన్, కాన్సుల్ ఆండ్రూ కాలిస్టర్, ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషనర్ వికా సింగ్, పొలిటిల్ అండ్ ఎకానమిక్ రీసెర్చ్ ఆఫీసర్ రంజని మాధవన్, డికన్ యూనివర్సిటీ ప్రతినిధులు రౌనీత్ పాహ్వా, ప్రియాంక సింగ్, గాయత్రి వేద్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం, బాసర ఆలయాల.. అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

● సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి ● భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలి ● భవిష్యత్ అవసరాలకు జంపన్నవాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి ● ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా ● మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ● సమావేశంలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి, అడ్లూరి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.దేవాలయాల అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి. 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచన. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం.ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తా. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి.

## ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేయండి

ఇంజనీర్లకు ఆర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డి ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టేలా,ప్రజల మన్ననలు పొందేలా ఆర్ అండ్ బి ఇంజనీర్లు పని చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ డిపార్ట్మెంట్ లో లేని విధంగా రోడ్లు భవనాలు శాఖ లో ముఖ్యమంత్రిని ఒప్పించి ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న పదోన్నతులు ఇచ్చుకున్నామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్ అండ్ బి శాఖ బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలని నూతనంగా నియామకమైన ఈఎన్సీ,సి.ఈ లతో మంత్రి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్ అండ్ బి ఈఎన్సి గా నూతనంగా నియామకమైన జె.మోహన్ నాయక్ సోమవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ఈఎన్సి బాధ్యతలు అప్పగించిన మంత్రికి మోహన్ నాయక్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్.ఈ ల నుండి ఇంచార్జి సి.ఈ లుగా నూతనంగా నియామకమైన .కిషన్ రావు, . లక్ష్మణ్,. వేంకటేశ్వర రావు, . శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా

## సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపడతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ఆధునీకరణను చేపడుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గారి సూచన మేరకు ఈ పనులను ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించి జనవరి మొదటి వారంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, మూడు నెలల వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ఆదేశించారని తెలిపారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



"సాధన మరియు అవకాశాలు కలిసిన చోటే విజయం ఉంటుంది."
- మేజర్ ధ్యాన్ చంద్



"నేను ఎప్పుడూ బంధువు అవ్వను."
- చంద్రశేఖర్ ఆజాద్




"బలిది స్వాతంత్ర్యములో సారాంశం."
- రాష్ బిహారీ బోస్

# నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకే...

● గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించాం ● ఫేస్ 2-3 లకు శంకు స్థాపన చేస్తు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం గండిపేట మండలం ఉస్మాన్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, మరియు 3 కు శంకుస్థాపన కు ముఖ్యమంత్రి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమని, కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు. 1965 లో మంజీరా నది నుంచి, 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని, నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా వాసులు ఫ్లోరైడ్, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషతుల్యమైన మూసీని ప్రక్షాళన చేస్తానని నల్లగొండ జిల్లా ప్రజలకు ఆనాడే మాట ఇచ్చానని, ఇందుకోసం మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశామని, ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని, ఇందులో 16 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి కోసం, 4 టీఎంసీల ను చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు ఎందుకు మూసీ నది ప్రక్షాళన చేయలేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్ తరలిస్తున్నాం, ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9 న తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తామని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మా ప్రభుత్వం తిప్పికొడుతుందని ఆయన తెలిపారు. ఇది ఇందిరమ్మ రాజ్యం.. పేదోళ్ల రాజ్యం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందిని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, కోటిన్నరకు పైగా జనాభా ఉన్న నగరానికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నగరానికి నిజాం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రాష్ట్రం వచ్చిన పదేళ్లలో గత ప్రభుత్వం గోదావరి నుంచి చుక్క నీరు అందించలేదన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని ,



మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జంటనగర వాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నామని, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, నగరవాసులకు అంతర్జాతీయ జీవన ప్రమాణాలను అందించాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ భేటి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ శుక్రవారం రోజున రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డెన్మార్క్ రాయబారితో జరిగిన భేటీలో వాణిజ్య,పారిశ్రామిక రంగంలో రెండు దేశాల మధ్య మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఐ. టి రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో ఇక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక వసతులు,ఫార్మా రంగంలో పురోగతిని ఆయన వివరించారు. ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుండి పారిశ్రామిక వేత్తలు తరలి వస్తున్నారని డెన్మార్క్ లాంటి దేశం కుడా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు.

**కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**
(AICTE ఆమోదం & JNTUH అనుబంధంగా ఉంది)
కోహెడ రోడ్, చింతపల్లి(గ్రా), ఇబ్రహీంపట్నం (మం), రంగారెడ్డి జిల్లా-501510 (TS)
Ph. no.: 8499981497 | www.kmce.in

**2025-2026 విద్యా సంవత్సరానికి కేటగిరీ బి- సీట్లు (మేనేజ్‌మెంట్ కోటా) కింద 1- సంవత్సరం M .Tech CSE లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.**

అడ్మిషన్లకు సంబంధించిన దరఖాస్తులను కళాశాల అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నుండి లేదా వెబ్‌సైట్ నుండి ఆన్‌లైన్‌లో, అన్ని పని రోజులలో ఉ. 10.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు పొందవచ్చు. పూరించిన దరఖాస్తు మరియు ప్రాసెసింగ్ ఫీజు రూ. 4,000/- కళాశాల కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. సీట్లు మెరిట్ ఆధారంగా కేటాయించబడతాయి మరియు తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరుగుతాయి. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 12/09/2025.
ఎం.టెక్ ట్యూషన్ ఫీజు: రూ. 57,000/- + జెఎన్‌టియుహెచ్ అనుబంధ రుసుము.
అప్‌డేట్‌కు సంబంధించి కళాశాల వెబ్‌సైట్: www kmce.in ని క్రమం తప్పకుండా సందర్శించండి.
**తేది: 08-09-2025** సెక్రటరీ

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
**సూపరింటెండింగ్ ఇంజనీర్-M & CTO ఎల్‌బి నగర్ జోన్**
**సంక్షిప్త టెండరు ప్రకటన**
**నిట్ నెం.08/SE(M)&CTO/LBNZ/GHMC/2025-26,** **తేది: 08-09-2025**
**పని పేరు:** 1) హయత్‌నగర్ సర్కిల్-3, GHMCలో పారిశుధ్యం, నిర్మాణం మరియు కూల్చివేత వ్యర్థాలు మరియు గ్రీన్ వేస్ట్‌ల కార్యక్రమం సందర్భంగా చేపట్టాల్సిన 2 నెలల వ్యవధిలోపు రోజుల వారీగా కార్యకలాపాల కోసం (30) రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనిని చేపట్టడానికి (1) నం. JCBని నియమించడం. 2) GHMCలోని LB నగర్ జోన్‌లో FY-2025-26 ఆర్థిక సంవత్సరానికి బొలెరో వాహన ట్యూబులు & టైర్ల సేకరణ (215X75 R15)
. **2 పనులకు మొత్తం అంచనా వ్యయం (రూ. లక్షలలో): రూ. 3.065 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 09-09-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 12-09-2025 మ॥ 3.00 గం॥లకు. **టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయం:** 12-09-2025 మ॥ 3.30 గం॥లకు. **ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం:** 12-09-2025 మ॥ 3.45 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** SE-M & CTO, LBNZ GHMC జోనల్ ఆఫీస్, గడ్డిఅన్నారం, హైదరాబాద్, సెల్: 7995009122. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- **SE-M & CTO ఎల్.బి.నగర్ జోన్, GHMC**
**DIPR.RO.No.7738-PP/CL/Advt/1/2025-26 , Dt: 08-09-2025**

# కమర్షియల్ టాక్స్, మైనింగ్ శాఖల రాబడుల్లో పెరుగుదల

● ఇతర శాఖల్లో ఆదాయ పెరుగుదలకు కమిటీలు ● సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులు వేగవంతం చేయండి
● ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కమర్షియల్ టాక్స్ శాఖలో 4.7%, మైన్స్ శాఖలో 18.6 శాతం పెరుగుదల కనిపిస్తున్నది ఇతర శాఖల్లో ఆదాయ సమీకరణలో వెనుకబాటు కనిపిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. మొదట ఒక ప్రాజెక్టులో పూడికతీత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను పూర్తిగా ట్రైబల్ ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని మంత్రులు సూచించారు. గిరిజనులకు యంత్ర సామాగ్రి అందుబాటులో ఉండదు ఈ నేపథ్యంలో ఐటీడీఏలోని ఇంజనీరింగ్ విభాగం యంత్ర సామాగ్రి సహాయం అందించాలని మంత్రులు సూచించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు.
సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైన్స్ డైరెక్టర్ శశాంక, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఫుడ్ గ్యాప్ ఉండొద్దు

● సకాలంలో సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలి ● గుడ్ల సరఫరాలో లోపాలు జరిగితే కఠిన చర్యలు
● మహిళల భద్రతపై త్వరలో సదస్సు ● మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరోప్రతినిధి: సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు. శాఖలో జరుగుతున్న పనుల పురోగతిపై, అమలవుతున్న పథకాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సమీక్ష సందర్భంగా మంత్రి సీతక్క అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గుడ్లు, పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలమృతం సరఫరాపై సమీక్ష జరిపారు. అధికారుల నివేదిక ప్రకారం పాలు మినహా మిగిలిన వస్తువులన్నీ 98 శాతం పైగా సరఫరా అవుతుండగా, పాలు మాత్రం గత నెలలో 58 శాతం మాత్రమే సరఫరా అయ్యాయని తెలిపారు. పాల సరఫరా లోపంపై మంత్రి సీరియస్గా స్పందించి, పాలతో సహా ఎక్కడా ఫుడ్ గ్యాప్ లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. గుడ్ల సరఫరా విషయంలో మంత్రి సీతక్క అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. 5 జిల్లాలు మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు టెండర్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలియజేశారు.
గుడ్ల సరఫరాలో కలర్ కోడింగ్ తప్పనిసరి అని మంత్రి స్పష్టం చేస్తూ, ప్రతి పది రోజులకు ఒకసారి ఏజెన్సీలు గుడ్లు సరఫరా చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం త్వరలో బ్రేక్ఫాస్ట్ స్కీం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. 1261 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి లక్ష్యాన్ని నిర్ణయించగా, 1181 కేంద్రాలకు స్థలాలు గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి లోపు భవనాల నిర్మాణం పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.
అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో బల్లలు, సిబ్బంది యూనిఫాంలు, చిన్నారుల యూనిఫాంలు తక్షణం సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రత అంశంపై కూడా మంత్రి దృష్టి సారించారు. త్వరలో ప్రభుత్వ ఉద్యోగినులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో మహిళా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, మహిళల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ నెల 19,20 తేదీల్లో మహిళా భద్రత పై చర్చించేందుకు రౌండ్ టేబుల్, మహిళా సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారి చేశారు మంత్రి సీతక్క..

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..

● రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
● గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు ● మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, సూర్య బ్యూరో : అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఈహెచ్ఎస్ విధి విధానాలు సిద్ధం చేయండి

అధికారులకు సీఎస్ కె.రామకృష్ణా రావు ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఎంప్లాయిస్ హెల్త్ స్కీం విధి విధానాలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ఈహెచ్ఎస్ విధి విధానాలపై సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం సీనియర్ ఐఏఎస్ అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో, ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి అమలవుతున్న వివిధ పథకాలను, ఇన్సురెన్స్ కంపెనీల విధానాలను అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరలో నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ వేతనం నుండి కొంత డబ్బును జమ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, నగదు రహిత ఆరోగ్య చికిత్స విధానం ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కేర్ అందించాలని ఉద్యోగులు కోరుతున్నారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మొత్తం కలిపి 7 లక్షల 14 వేల 322 మంది ఈహెచ్ఎస్ ద్వారా లబ్ధి పొందనున్నారని, ఈ పథకం కోసం సంవత్సరానికి సుమారు రూ.1300 కోట్ల అంచనా వ్యయం అవుతుందని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో ఆయా రాష్ట్రాలలో కొనసాగుతున్న ఈహెచ్ఎస్ విధి విధానాలను అధ్యయనం చేసి త్వరలో నివేదికను సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి డా.యోగితా రాణా ఆరోగ్య శాఖ కార్యదర్శి డా.క్రిస్టినా చోంగ్తు, , జీఏడీ కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాళోజీ కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లికృష్ణా రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం డా.బీఆర్.అంబేద్కర్ సచివాల యంలో సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యం లోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, కవి యాకుబ్ , ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

AZAD

**అజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్**
**CIN: L74210TG1983PLC004132**
రిజిస్టర్డ్ కార్యాలయం: 90/సి, 90/డి, ఫేజ్ 1, ఐడిఏ, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ-500055, భారతదేశం
ఈమెయిల్: cs@azad.in; ఫోన్: 91402309 7007; వెబ్‌సైట్: https://www.azad.in

**వీడియో కాన్ఫరెన్సింగ్ ('విసి') / ఇతర దృశ్య-శ్రవణ మార్గాలు ('ఓఏవిఎం') ద్వారా జరిగే నలభై రెండవ వార్షిక జనరల్ మీటింగ్ యొక్క ప్రకటన, బుక్ క్లోజర్, కటాఫ్ తేదీ మరియు ఈ-వోటింగ్ పై సమాచారం.**

కంపెనీస్ చట్టం, 2013లోని వర్తించే ఏర్పాట్లకు మరియు అక్కడ రూపొందించిన నియమాలకు, సెబీ (ఎల్‌ఓడిఆర్)నిబంధనలు, మరియు కార్పొరేట్ వ్యవహారాల శాఖ ("ఎంసిఏ") జారీ చేసిన, 12 మే, 2020వ తేదీకి చెందిన, 15 జనవరి, 2021వ తేదీకి చెందిన, 13 మే, 2022వ తేదీకి చెందిన, 5 జనవరి, 2023వ తేదీకి చెందిన సర్క్యులర్స్‌తో చదవబడే, 8 ఏప్రిల్, 2020కి చెందిన జనరల్ సర్క్యులర్స్ నంబర్స్ 14/2020, 13 ఏప్రిల్, 2020కి చెందిన 17/2020, 5 మే, 2020కి చెందిన 20/2020, 13 జనవరి, 2021కి చెందిన 02/2021, 14 డిసెంబర్, 2021కి చెందిన 21/2021, 5 మే, 2022కి చెందిన 2/2022, 28 డిసెంబర్, 2022కి చెందిన 10/2022, 25 సెప్టెంబర్ 2023కి చెందిన 09/2023కి అనుగుణంగా, 11 జులై, 2023వ తేదీకి చెందిన మాస్టర్ సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/PoD2/CIR/P/2023/120 120 మరియు 7 అక్టోబర్ 2023వ తేదీకి చెందిన SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 3 అక్టోబర్, 2024వ తేదీకి చెందిన సర్క్యులర్‌నంబర్ SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 మరియు సాధారణ వేదికలో సభ్యులు భౌతికంగా హాజరవకుండా ఎప్పటికప్పుడు (ఇప్పటి నుండి ఉమ్మడిగా "ద సర్క్యులర్స్" అని పిలువబడతాయి) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ") ద్వారా జారీ చేయబడిన ఏవైనా ఇతర సంబంధిత సర్క్యులర్స్ ప్రకారం 42వ ఏజిఎం నోటీసులో ఏర్పాటు చేసిన సాధారణ మరియు ప్రత్యేక వ్యాపారాలను నిర్వహించడానికి అజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల యొక్క **42వ వార్షిక జనరల్ మీటింగ్**("42వ ఏజిఎం") మంగళవారం, **సెప్టెంబర్ 30, 2025**న సాయంత్రం **04:00** గంటలకి (భారత కాల మానం ప్రకారం) వీడియో కాన్ఫరెన్సింగ్ / అదర్ ఆడియో విజువల్ మీన్స్ ("వీసి/ఓఏవిఎం") ద్వారా నిర్వహించబడనుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఎం/ఎస్ కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ఆఫ్ ది కంపెనీ ("ఆర్‌టిఏ"), వోటింగ్ కోసం మరియు విసి ద్వారా ఏజిఎంకు హాజరవడానికి కావలసిన సదుపాయం కేటాయిస్తుంది.

సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఏజిఎం నోటీసు కలిగిన వార్షిక నివేదిక యొక్క ఎలక్ట్రానిక్ కాపీ కంపెనీ/డిపాజిటరీస్‌తో రిజిస్టర్ చేయబడిన సభ్యుల ఈ-మెయిల్ అడ్రస్‌లకు ఈమెయిల్ ద్వారా మాత్రమే పంపించబడుతుంది. అయితే ఈ ఎలక్ట్రానిక్ కాపీ యొక్క భౌతిక కాపీని ఏ సభ్యుడైనా అభ్యర్థించితే వారికి మాత్రమే భౌతిక కాపీ పంపించబడుతుంది. ఏజిఎం నోటీసు కలిగిన వార్షిక నివేదిక కంపెనీ వారి www.azad.in వెబ్‌సైట్ పై అప్‌లోడ్ చేయబడింది. నోటీసును స్టాక్ ఎక్స్ఛేంజెస్ అనగా బిఎస్‌ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్స్ వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com కూడా పొందవచ్చు. ఇది ఆర్‌టిఏ వారి వెబ్‌సైట్ https://evoting.kfintech.com/ పై కూడా లభిస్తుంది.

**42వ ఏజిఎంలో చేరడానికి, 42వ ఏజిఎంకి ముందు రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా వోటు వేసే విధానం లేదా 42వ ఏజిఎం సమయంలో ఈ-వోటింగ్ ద్వారా వోటు వేయడానికి 42వ ఏజిఎం నోటీసులో ఉన్న ఆదేశాలు సహా నోట్సును సభ్యులు జాగ్రత్తగా చదవాలని అభ్యర్థిస్తున్నాము.**

సెబీ, మాస్టర్ సర్క్యులర్ నంబర్. SEBI/HO/MIRSD/POD-1/P/CIR/2023/70 తేదీ 17.05. 2023 ద్వారా సవరించబడిన సెబీ సర్క్యులర్‌నంబర్: SEBI/HO/MIRSD/POD-1/P/CIR/2023/181 తేదీ 17.11.2023 ద్వారా ఆదేశించబడునది ఏమనగా సెక్యూరిటీ హోల్డర్స్ (భౌతిక రూపంలో సెక్యూరిటీస్ కలిగిన వారు), కేవైసీ వివరాలతో (ఏవైనా వివరాలు అనగా పాన్; నామినేషన్ ఎంపిక; మొబైల్ నంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు మరియు నమూనా సంతకం సహా సంప్రదించవలసిన వివరాలు) అప్‌డేట్ చెందని ఫోలియో (లు) అలాంటి ఫోలియోల విషయంలో డివిడెండ్, వడ్డీ లేదా రిడంప్షన్ సహా ఏవైనా చెల్లింపుల కోసం ఏప్రిల్ 01, 2024 నుండి ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పొందడానికి అర్హులు. మీరు ఈ లింక్ https://www.sebi.gov.in/sebi_data/faqfiles/jan-2024/1704433843359.pdf (ఎఫ్ఏక్యూ సంబర్లు 38 & 39)ద్వారా సెబీ ఎఫ్ఏక్యూలను కూడా పరిశీలించవచ్చు. మీ ఫోలియో పై కేవైసి వివరాల నవీకరణ ఉద్దేశ్యం కోసం, మీరు వివరాలను మా ఆర్‌టిఏకి మరియు ఈ లేఖ యొక్క కాపీని ఎం/ఎస్. కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (యూనిట్ : అజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్), సెలీనియం టవర్-బి, ప్లాట్ నంబర్ 31 & 32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, సెరిలింగంపల్లి, హైదరాబాద్-500032, తెలంగాణాకు పంపించవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.

కంపెనీ వారి వెబ్‌సైట్ https://www.azad.in/company-announcements/లో అప్‌లోడ్ చేయబడిన ఈ కింది పత్రాలను & సెబీ సర్క్యులర్స్‌ను పెట్టుబడిదారులు డౌన్‌లోడ్ చేయవచ్చు. ఇవి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ https://ris.kfintech.com/clientservices/isc/isrforms.aspxలో కూడా అందుబాటులో ఉన్నాయి.

బుక్ క్లోజర్: సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు **శనివారం, 20 సెప్టెంబర్, 2025** నుండి **శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025** (రెండు రోజులు కలిపి) మూసివేయబడతాయి.

కటాఫ్ తేదీ: పేర్కొనబడిన 42వ ఏజిఎం కోసం 42వ ఏజిఎం మరియు ఈ-వోటింగ్ (ఏజీఎం సమయంలో రిమోట్ ఈ-వోటింగ్ మరియు ఈ-వోటింగ్‌రెండూ)లో కటాఫ్-తేదీ/రికార్డ్ తేదీగా కంపెనీ **శుక్రవారం, 19 సెప్టెంబర్ 2025**న నిర్ణయించింది.

విసి/ఓఏవిఎం: 42వ ఏజిఎం యొక్క నోటీసులో భాగంగా ఏర్పడిన వివరణాత్మకమైన ప్రక్రియ మరియు సూచనలను అనుసరించడం ద్వారా సభ్యులు విసి/ఓఏవిఎం 42వ ఏజీఎంలో పాల్గొనవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

ఈ-వోటింగ్: 42వ ఏజీఎం యొక్క నోటీసులో ఏర్పాటు చేసిన అన్ని తీర్మానాలపై ఎం/ఎస్ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ఆఫ్ ద కంపెనీ ("ఆర్‌టిఏ") అందచేసే ఈ-వోటింగ్ సేవలు ద్వారా తమ వోటును ఎలక్ట్రానికల్‌గా వేయడానికి సభ్యులకు సదుపాయం కల్పించబడుతుంది. రిమోట్ ఈ-వోటింగ్‌ఉదయం 9:00 (భారత కాల మానం ప్రకారం) గంటలకు **శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025**న ప్రారంభమవుతుంది మరియు **సోమవారం, 29 సెప్టెంబర్, 2025 సాయంత్రం 5:00 గంటలకు** (భారత కాల మానం ప్రకారం) ముగుస్తుంది. రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయం సోమవారం, 29 సెప్టెంబర్, 2025 సాయంత్రం 5:00 గంటలు (భారత కాల మానం ప్రకారం) ఆపుచేయబడుతుందని సభ్యులు గమనించవలెను. రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా ఎలక్ట్రానికల్‌గా తమ వోటు వేయని సభ్యులు తమ వోటును 42వ ఏజిఎం సమయంలో ఈ-వోటింగ్ ద్వారా వోటు చేయవచ్చు.

కటాఫ్/రికార్డ్ తేదీ అనగా **శుక్రవారం, 19 సెప్టెంబర్, 2025** నాడు సభ్యుల రిజిస్టర్‌లో / లబ్దిదారి యజమానుల యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదైన సభ్యులకు మాత్రమే 42వ ఏజిఎం సమయంలో రిమోట్ ఈ-వోటింగ్ (**శుక్రవారం, 26 సెప్టెంబర్, 2025 ఉదయం 9:00** గంటల (ఐఎస్‌టి) నుండి **సోమవారం, 29 సెప్టెంబర్, 2025, సాయంత్రం 5:00 గంటలకు** (ఐఎస్‌టి) మధ్యలో ముగుస్తుంది) యొక్క సదుపాయం పొందడానికి అర్హత గలదు. తీర్మానంపై వోటును సభ్యుడు వేసిన తరువాత, ఆమె/అతను తరువాత మార్చడానికి అనుమతించబడరు. రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా తమ వోటును ఎలక్ట్రానికల్‌గా వోటు చేయని సభ్యులు తమ ఈ-వోటింగ్‌ను 42వ ఏజిఎంలో వేయవచ్చు. 42వ ఏజిఎంకి ముందు రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా తమ వోటు వేసిన సభ్యులు 42వ ఏజిఎంకు హాజరు కావచ్చు కానీ అక్కడ మళ్లీ తమ వోటు వేయడానికి అర్హతను కలిగి ఉండరు.

ఈమెయిల్ ద్వారా నోటీసును పంపించిన తరువాత కంపెనీ యొక్క సభ్యులుగా మారిన పెట్టుబడిదారులు మరియు కటాఫ్ తేదీ నాటికి అనగా **శుక్రవారం, 19 సెప్టెంబర్, 2025** నాటికి షేర్స్ కలిగిన వారు 42వ ఏజీఎం యొక్క నోటీసులో కేటాయించిన ఈ-వోటింగ్ ఆదేశాలలో పేర్కొనబడిన విధానంలో మరియు 9 డిసెంబర్, 2020కి చెందిన సెబీ సర్క్యులర్‌కు అనుగుణంగా డిపాజిటరీస్/సంబంధిత డిపాజిటరి పార్టిసిపెంట్/కంపెనీ/ఆర్‌టిఏకి అభ్యర్థనను పంపించడం ద్వారా యూజర్‌ఐడి మరియు పాస్‌వర్డ్ సంపాదించవచ్చు.

ఈ-వోటింగ్ మరియు రిమోట్ ఈ-వోటింగ్ ప్రక్రియను నిజాయితీగా, న్యాయబద్ధమైన విధానంలో జరిగేలా పరిశీలించడానికి కంపెనీ సెక్రటరీ ప్రాక్టీస్ చేస్తున్న శ్రీ ఆషిష్ కుమార్ గగ్గర్‌ను స్క్రూటినైజర్‌గా కంపెనీ నియామకం చేసింది.

ఈ-వోటింగ్ విషయంలో ఏదైనా సందేహం కలిగితే మరియు/లేదా ఫిర్యాదు ఉంటే దయచేసి ఆర్‌టిఏ అనగా కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ విభాగం 'డౌన్‌లోడ్' లో లభించే 'హెల్ప్ & ఎఫ్ఏక్యూలు' మరియు 'ఈ-వోటింగ్ యూజర్ మేన్యువల్' చూడండి. ఏవైనా తదుపరి వివరాలు కోసం మీరు కంపెనీని cs@azad.in పై లేదా ఆర్‌టిఏని evoting@kfintech.com / umesh.pandey@kfintech.com పై కూడా సంప్రదించవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్: 1800 309 4001కి కాల్ చేయవచ్చు.

అజాద్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కోసం
సంతకం/-
ఫుల్ కమార్ గౌతమ్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియెన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 08 సెప్టెంబర్, 2025

## స్వదేశమే మన గమ్యం!

"మేరా భారత్ మహాన్" - నా భారతదేశం మహత్తరమైనది. ఈ మాట ఒక రాజకీయ నాయకుడి ప్రసంగం నుండి పుట్టింది కాదు. ఇది 1970 దశకంలో భారత ఆయిల్ కార్పొరేషన్ చేపట్టిన ఒక జాతీయ పౌరసేవా ప్రకటన (పబ్లిక్ అవేర్నెస్ క్యాంపెయిన్)లో భాగంగా రూపుదిద్దుకుంది. అయితే, ఈ నినాదం త్వరలోనే ప్రతి భారతీయుడి హృదయంలో స్థానం సంపాదించింది. పాఠశాల పిల్లల నుండి పెద్దల వరకు, గ్రామం నుండి నగరం వరకు, ఈ నినాదం దేశ భక్తికి ప్రతీకగా మారింది. ఆస్ట్రేలియాలో "%×అఌఋఌఅం Go Back అనే నినాదాలు గట్టిగా వినిపిస్తున్నాయి. అక్కడ ఎన్నో సంవత్సరాలుగా చదువుకుని స్థిరపడాలని కలలు కనేవారికి ఇది ఒక పెద్ద షాక్. ఒకప్పుడు ఆస్ట్రేలియా విద్యార్థులకు, వృత్తిపరులకు ఆహ్వాన పత్రం ఇచ్చిన దేశం. 2000లో అక్కడ చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య సుమారు 10,000 మాత్రమే ఉండగా, 2023 నాటికి ఇది 1,20,000 దాటింది. ఇది ఆస్ట్రేలియాలోని అంతర్జాతీయ విద్యా రంగానికి కోట్లాది డాలర్ల ఆదాయం తెచ్చినా, స్థానిక ప్రజలలో "విదేశీయులు ఉద్యోగాలు, నివాసాలు తీసుకుంటున్నారు" అనే భావన పెరిగింది. ఇటీవల సిడ్నీ, మెల్బోర్న్ వంటి నగరాల్లోనిరసనలు పెరుగుతూ ఉన్నాయి. ఇది కేవలం వలస సమస్య కాదు, సామాజిక ఆమోదం తగ్గిపోతున్న సంకేతం.

అమెరికా పరిస్థితి కూడా మారింది. 2010లో హెచ్ -1 బి వీసా దరఖాస్తులలో భారతీయుల వాటా 55% ఉండేది, 2023 నాటికి ఇది 73%కి పెరిగింది. కానీ వీసా కోటాలు పెరగకపోవడంతో వేలాది మంది నిరీక్షణలో ఉన్నారు. గ్రీన్కార్డ్ కోసం వేచిచూడాల్సిన సమయం భారతీయులకి 10-15 సంవత్సరాల వరకు పెరిగింది. 2022లో అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య 2,68,923 -ఇది చైనాకు తర్వాత రెండో స్థానం. అయినా చదువు పూర్తయ్యాక ఉద్యోగం, వీసా పొడిగింపు సవాళ్లుగా మారాయి. బ్రిటన్లో బ్రెగ్జిట్ తర్వాత పరిస్థితి మరింత సంక్లిష్టమైంది. వలస చట్టాలు కఠినతరం కావడంతో చదువు పూర్తయ్యాక అక్కడే ఉద్యోగం దొరకడం కష్టమవుతోంది. బ్రిటన్లో బ్రెగ్జిట్ తర్వాత వలస చట్టాలు కఠినతరం కావడంతో 2021లో ఇచ్చిన వర్క్ వీసాలు 3,50,000 ఉండగా, 2024లో ఇవి 2,10,000కి పడిపోయాయి. ముఖ్యంగా తక్కువ వేతన రంగాలలో పని చేసే అవకాశాలు తగ్గడంతో, కొత్తగా వచ్చేవారికి స్థిరపడటం కష్టమవుతోంది. ఈ పరిణామాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చదువు పూర్తయ్యాక విదేశాల్లో ఉద్యోగం దొరకక స్వదేశానికి తిరిగి రావాల్సిన విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఉద్యోగులు వీసా పొడిగింపు కోసం నిరంతరం అనిశ్చితిలో ఉండాలి. కుటుంబాల భవిష్యత్తు ప్రణాళికలు తారుమారవుతున్నాయి. ఒకప్పుడు "విదేశం అంటేనే భవిష్యత్" అనే భావన ఉన్నప్పటికీ, ఇప్పుడు అది స్థిరంగా ఉండదని తెలిసిపోతోంది. అందుకే మన దృక్పథం మారాలి. చదువు లేదా అనుభవం కోసం విదేశాలకు వెళ్లడం తప్పు కాదు, కానీ అది స్వదేశానికి తిరిగి వచ్చి ఉపయోగపడేలా ఉండాలి. ఈ పరిస్థితుల్లో మనం మన ఆలోచనను మళ్లీ సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చింది. విదేశాలకు వెళ్లి చదువుకోవడం తప్పు కాదు, అనుభవం సంపాదించుకోవడం తప్పు కాదు. కానీ ఆ విద్య, ఆ అనుభవం చివరికి మన దేశానికి ఉపయోగపడాలి. మన ప్రతిభ, మన శ్రమ, మన ఆవిష్కరణలు బీఇవన్నీ స్వదేశం కోసం పనిచేయాలి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "స్వదేశీ ఉద్యమం"ను మళ్లీ ప్రోత్సహిస్తున్నారు. ఆయన ప్రారంభించిన "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమం 2014లో 25 రంగాలలో పెట్టుబడులు, ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రూపుదిద్దుకుంది. అప్పటి నుండి ఆటోమొబైల్ ఉత్పత్తి 16% పెరిగింది, మొబైల్ ఫోన్ తయారీ 2014లో 6 కోట్ల యూనిట్ల నుండి 2023లో 31 కోట్ల యూనిట్లకు పెరిగింది. "ఆత్మనిర్భర భారత్" లక్ష్యం కేవలం ఆర్థిక స్వావలంబన కాదు, అది సాంకేతిక, విద్యా, రక్షణ రంగా లలో స్వయం సమృద్ధి సాధించడమూ. ఈ భావన కొత్తది కాదు. మహాత్మా గాంధీ స్వదేశీ ఉద్యమం ద్వారా బ్రిటీష్ వస్తువులకు బహిష్కారం ప్రకటించి, ఖద్దీ, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించారు. ఆ ఉద్యమం ఆర్థికంగానే కాకుండా, మానసికంగా కూడా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. స్వతంత్ర్యం వచ్చిన తరువాత పండిత జవహర్లాల్ నెహ్రూ ఆధునిక భారతానికి పునాది వేశారు. ఆయన 1950లో ప్రణాళికా సంఘం ద్వారా ఐదు సంవత్సరాల ప్రణాళికలను ప్రవేశపెట్టి, భారతి పరిశ్రమలు, శాస్త్రం, వ్యవసాయం, విద్యా రంగాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. 1960లో భిలాయ్, రౌర్కెలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు, 1963లో భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్, 1969లో ఇస్రో వంటి సంస్థలు నెహ్రూ కలల సాక్ష్యం. ఈ దారి 1980లలో ఇంద్రా గాంధీ, 1991లో పి.వి.నరసింహరావు, మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల ద్వారా మరింత విస్తరించింది. 21వ శతాబ్దంలో అటల్ బిహారీ వాజపేయి గారు జాతీయ రహదారి ప్రాజెక్టులు, టెలికాం విప్లవం ప్రారంభించి మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేశారు. గాంధీ గారి స్వదేశీ భావన, ఆత్మనిర్భర భారత్ లక్ష్యం బీఇవి నేటి పరిస్థితుల్లో మరింత ప్రాముఖ్యత పొందుతున్నాయి. మన పూర్వికులు స్వతంత్ర భారత్ కోసం ప్రాణత్యాగం చేశారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత, పండిత జవహర్లాల్ నెహ్రూ ఆధునిక భారతానికి బ్లూప్రింట్ రూపొందించారు. భవిష్యత్తు పరిశ్రమలు, శాస్త్రం, విద్య, సాంకేతికత మీద ఆధారపడిన భారతదేశం కావాలని ఆయన కలగన్నారు. ఇలాంటి చరిత్ర మనకు ఒక పాఠం చెబుతుంది %-% మన ప్రతిభ, మన శక్తి, మన సంపదలు మొదట మన దేశానికి ఉపయోగపడాలి. విదేశాలలో అవకాశాలు ఉంటే వాటిని నేర్చుకోవడానికి వినియోగించాలి, కానీ శాశ్వతంగా అక్కడే మిగిలిపోవడం కన్నా మన మాతృభూమికి వచ్చి కృషి చేయడం గొప్పది. ఎందుకంటే భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, ఇది మన పూర్వికుల త్యాగాల ఫలితం, మన సంస్కృతి, మన గౌరవం. నేటి భారత యువత ప్రపంచంలోనే అత్యధిక శక్తివంతమైన మానవ వనరులలో ఒకటి. భారతదేశంలో 15-35 ఏళ్ల వయస్సు గల యువ జనాభా సంఖ్య 2023 నాటికి సుమారు 63 కోట్లకు చేరింది. ఇది అమెరికా మొత్తం జనా భా కంటే రెండింతలు ఎక్కువ. ఈ విస్తారమైన మానవ వనరులు సరైన దిశలో ఉపయోగించబడితే, భారత్ ఆర్థిక,సాంకేతిక, శాస్త్ర రంగాలలో అగ్రస్థానానికి చేరుకోవడం అసాధ్యం కాదు. కానీ యువతలో చాలా మంది తమ ప్రతిభను విదేశాల్లోనే వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 7.5 లక్షల భారతీయ విద్యార్థులు విదేశాలకు చదువు కోసం వెళ్తున్నారు, వారిలో పెద్ద భాగం అక్కడే ఉద్యోగాలు చేసి స్థిరపడిపోతున్నారు. ఈ మేధస్సు ప్రవాహం (బ్రెయిన్ డ్రెయిన్ ) మన దేశానికి ఆర్థిక నష్టం మాత్రమే కాదు, సాంకేతికత మరియు ఆవిష్కరణల పరంగా కూడా వెనుకబడే పరిస్థితిని సృష్టిస్తోంది. భారతదేశంలోనే ఇప్పుడు అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయి. స్టార్టప్ రంగంలో భారత్ 2023 నాటికి 1,10,000 స్టార్టప్స్తో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. ఫిన్టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక శక్తి ,రక్షణ తయారీ, అంతరిక్ష పరిశోధన %-% వీటిలో ప్రపంచ స్థాయి అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఇస్రో 2023లో చంద్రయాన్-3 విజయవంతం చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఈ తరహా ప్రాజెక్టుల్లో భారత యువతకు భాగస్వామ్యం కావడానికి దేశంలోనే అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం కూడా యువత స్వదేశానికి రావడానికి ప్రోత్సహించే పథకాలు చేపడుతోంది. "స్టార్టప్ ఇండియా" ద్వారా పన్ను రాయితీలు, సులభ రుణాలు, పెట్టుబడుల మద్దతు లభిస్తున్నాయి. "మేక్ ఇన్ ఇండియా" కింద తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులు ఆకర్షించి, స్థానిక ఉపాధి అవకాశాలు పెంచుతున్నారు. "డిజిటల్ ఇండియా" ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ డిజిటల్ సేవ లు చేరాయి. వ్యవసాయ రంగంలో "పీఎం కిసాన్" వంటి పథకాలు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో ముద్ర రుణాలు, రక్షణ రంగంలో ప్రైవేట్ తయారీకి అనుమతులు బీఇవన్నీ యువతప్రతిభకు స్వదేశంలో వేదికలుగా నిలుస్తున్నాయి. యువత విదేశాలలో చదువు లేదా అనుభవం సంపాదించి తిరిగి స్వదేశానికి వచ్చి కృషి చేస్తే, వారు ఉద్యోగాలు సృష్టించగలరు, సాంకేతికతను దేశానికి తీసుకురాగలరు, ఆవిష్కరణల ద్వారా భారత్ను ప్రపంచ నాయకత్వ స్థానానికి తీసుకెళ్లగలరు. మన చరిత్ర చెబుతున్నట్లుగా - మహాత్మా గాంధీ గారు స్వదేశీ ఉద్యమం ద్వారా ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపారు, పండిత నెహ్రూ శాస్త్రం, పరిశ్రమల ద్వారా ఆధునిక భారత్కు పునాది వేశారు, డాక్టర్ అబ్దుల్ కలాం గారు విజ్ఞానంతో భవిష్యత్ భారత్ను స్వప్నించారు. మన ప్రతిభ, మన శక్తి, మన వనరులు %-% ఇవన్నీ మన దేశానికి అంకితం చేస్తేనే "మేరా భారత్ మహాన్" అనే నినాదం కేవలం మాటగా కాకుండా, వాస్తవంగా నిలుస్తుంది. ఇప్పటి యువత ఆలోచనల్లో మార్పు రావాలి,మన దేశం ప్రగతి కోసం వారి మేధో సంపదని వినియోగించాలి ,అప్పుడే భారత్ సూపర్ పవర్ గా ఎదుగుతుంది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి మాటలు ఎప్పటికీ మనకు ప్రేరణ: "స్వప్నాలు అనేవి నిద్రలో కనిపించేవి కావు, మనల్ని నిద్రపోనివ్వనివే నిజమైన స్వప్నాలు. ఆ స్వప్నాలను సాధించడానికి కృషి చేయండి. మీ కృషి, మీ సాధన దేశాన్ని మహత్తరమైన భవిష్యత్తులోకి తీసుకువెళ్తుంది."

# యువశక్తే భారతస్ఫూర్తి!

- ప్రపంచంలోనే అత్యధిక జనాభాకల దేశం గా భారతావని
- చాలా దేశాలలో . తగ్గుతున్న యువత పెరుగుతున్న వృద్ధుల సంఖ్య
- బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, జపాన్, రష్యా దేశాల్లో ఈ సమస్య మరీ ఎక్కువ
- పనివాళ్లు లేక అక్కడ పెరుగుతున్న రోబోట్లు, ఆటోమేషన్ వాడకం
- జననాల శాతం తగ్గిపోవటంతో పాఠశాలలో కనిపించని విద్యార్థులు

తేజస్విని
హైదరాబాద్

ప్రపంచం ఈరోజు ఒక పెద్ద జనాభా మార్పును చూస్తోంది. చాలా దేశాల్లో యువత సంఖ్య తగ్గిపోతుంది, వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. ఇది ఆ దేశాల ఆర్థిక స్థితికి, భవిష్యత్తుకు ముప్పు తెస్తోంది. ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, జపాన్, రష్యా వంటి దేశాల్లో ఈ సమస్య మరీ ఎక్కువ.బ్రిటన్ లో సగటు సంతానోత్పత్తి రేటు 1.5 మాత్రమే. అంటే ఒక జంటకు ఒక పిల్ల మాత్రమే పుడుతున్నట్టే. ఈ రేటు 2.1 కన్నా తక్కువైతే, ఆ దేశ జనాభా క్రమంగా తగ్గిపోతుంది. ప్రస్తుతం బ్రిటన్ జనాభాలో వృద్ధులు 19% దాటారు. పింఛన్లు, ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ఖర్చు చేసే డబ్బు ఎక్కువైపోతోంది.

ఫ్రాన్స్ లో పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నా, యువత శాతం తగ్గుతోంది. సంతానోత్పత్తి రేటు 1.8. అక్కడ ప్రభుత్వం పిల్లలు పుట్టిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం, ఉచిత ఆరోగ్య సేవలు ఇస్తోంది. కానీ ఎక్కువ పిల్లలు పుట్టించే వారు స్థానిక ఫ్రెంచ్ కంటే వలసవాదులే కావడంతో సామాజిక సమస్యలు వస్తున్నాయి. జర్మనీ లో రేటు 1.5 మాత్రమే. 1970లలో జర్మనీ ఒక శక్తివంతమైన పరిశ్రమ దేశం కాగా, ఇప్పుడు కార్మికులు కొరత కారణంగా ఉత్పత్తి దెబ్బతింటోంది. కొత్త టెక్నాలజీని నడపడానికి యువ ఇంజినీర్లు, టెక్నీషియన్లు కావాలి కానీ, వారు తక్కువవుతున్నారు.

జపాన్ లో పరిస్థితి చాలా ఆందోళన కలిగించే స్థాయిలో ఉంది. 29% జనాభా వృద్ధులు. అంటే ప్రతి ముగ్గురిలో ఒకరు 65 ఏళ్లు పైబడిన వారు. పాఠశాలలు ఖాళీ అవుతున్నాయి, గ్రామాలు వెలవెలబోతున్నాయి. పనివాళ్లు లేరు కాబట్టి రోబోట్లు, ఆటోమేషన్ వాడకాన్ని పెంచుతున్నారు. రష్యా లో 1990ల నుండి జనాభా తగ్గుదల మొదలైంది. 2022లో రష్యా జనాభా దాదాపు 5 లక్షలు తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం, ఆర్థిక ఆంక్షలు, యువకులు విదేశాలకు వెళ్లిపోవడం వల్ల పరిస్థితి మరింత దెబ్బతింది. చైనా లో ఒక బిడ్డ విధానం దశాబ్దాల పాటు అమలై, ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. 2022లో చైనా జనాభా 60 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా తగ్గింది. పని చేసే వయస్సు గల యువకులు తగ్గిపోవడంతో ఆర్థిక వృద్ధి మందగిస్తోంది.

ఈ పరిస్థితిలో, ఈ దేశాలు యువత కోసం ఇతర దేశాలను ఆశ్రయిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశం వైపు చూస్తున్నాయి, ఎందుకంటే మన దేశంలో 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత 63 కోట్లకు పైగా ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద యువ శక్తి. ఈ యువతను సరైన రీతిలో ఉపయోగిస్తే భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రస్థానంలో నిలవగలదు. ఈ దేశాల్లో స్థానిక క్రైస్తవులు తక్కువ పిల్లలు కనడానికి ముఖ్య కారణాల్లో ఒకటి చదువు మరియు కెరీర్పై ఎక్కువ దృష్టి పెట్టడం. యూరప్ మరియు పశ్చిమ దేశాల్లో విద్యా వ్యవస్థ చాలా ఖరీదైనది, దీర్ఘకాలం పాటు సాగుతుంది. ఎక్కువ మంది యువకులు చిన్న వయస్సులోనే ఉద్యోగం చేయకుండా, ఉన్నత విద్య కోసం చాలా సంవత్సరాలు గడుపుతారు. చదువు పూర్తయ్యే సమయానికి వయసు 25%-%28 సంవత్సరాలకు చేరుతుంది. ఆ తర్వాత ఉద్యోగం ప్రారంభించి, కెరీర్లో స్థిరపడటానికి ఇంకొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ సమయంలో పెళ్లి గురించి ఆలోచించే సమయం, ఆసక్తి రెండూ తగ్గిపోతాయి. మరొక ముఖ్యమైన కారణం ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం. యూరప్ దేశాల్లో గత 50 సంవత్సరాల్లో పెళ్లి వయసు గణనీయంగా పెరిగింది. 1970లలో మహిళలు సగటున 22 ఏళ్ల వయసులో పెళ్లి చేసుకుంటే, ఇప్పుడు అది 30 ఏళ్లకు చేరింది. పురుషుల విషయంలో 25 నుంచి 33 సంవత్సరాల వరకు పెరిగింది. ఆలస్యంగా పెళ్లి చేసుకుంటే పిల్లలు కలిగే సమయం చాలా తగ్గిపోతుంది. ఫలితంగా ఒకటి లేదా రెండు పిల్లలకే పరిమితమవుతున్నారు, కొన్నిసార్లు పిల్లలు కానివారూ ఎక్కువైపోతున్నారు. ఇక పెళ్లి కాని వ్యక్తుల సంఖ్య పెరగడం కూడా ఒక ప్రధాన సమస్య. పశ్చిమ దేశాల్లో సహజీవనం సాధారణమైపోయింది. చాలా మంది పెళ్లి చేసుకోకుండా జీవితం గడిపేస్తున్నారు. ఒకరితో ఒకరు ఉండినా, పిల్లలు కనకూడదని నిర్ణయించుకుంటున్నారు. ఈ విధంగా సమాజంలో పెళ్లి మరియు కుటుంబం అనే భావన క్రమంగా తగ్గిపోతోంది.

పిల్లలు పెంచడం ఖరీదు కూడా తక్కువ కాదు. యూరప్ దేశాల్లో విద్య, ఆరోగ్యం, ఆహారం, నివాసం వంటి అవసరాల ఖర్చులు చాలా ఎక్కువ. ఒక పిల్లను పుట్టించడం నుంచి 18 ఏళ్ల వరకు పెంచడానికి సగటున లక్షల యూరోలు ఖర్చవుతుంది. ఈ ఆర్థిక భారం భరించలేమని అనేక దంపతులు నిర్ణయించి, పిల్లల సంఖ్యను తగ్గిస్తున్నారు. చివరగా, వ్యక్తిగత స్వేచ్ఛ మరియు జీవనశైలి ప్రాధాన్యం కూడా పెద్ద పాత్ర పోషిస్తోంది. పశ్చిమ సమాజంలో వ్యక్తిగత స్వాతంత్ర్యానికి అత్యధిక ప్రాధాన్యం ఉంది. వారు తమ హాబీలు, ప్రయాణాలు, కెరీర్, వ్యక్తిగత సౌకర్యాలు కోల్పోవడానికి ఇష్టపడరు. పిల్లల వల్ల వచ్చే బాధ్యతలు, కట్టుబాట్లు తమ స్వేచ్ఛను తగ్గిస్తాయని భావిస్తారు. ఫలితంగా పిల్లలు లేకుండా జీవించడాన్ని లేదా ఒక పిల్లకే పరిమితమవడాన్ని ఎంచుకుంటారు.

కొన్ని ముస్లిం వర్గాలు, ముఖ్యంగా రోహింగ్యాలు, సూడాన్, సిరియా వంటి యుద్ధభూభాగాల నుండి వచ్చిన వలసవాదులు, ఎక్కువ పిల్లలను పుట్టించడం కొనసాగిస్తున్నారు. దీనికి వెనుక కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి. మతపరమైన సంప్రదాయాలు, కుటుంబాన్ని పెద్దగా ఉంచడం, సమాజంలో మంచి స్థానం పొందాలనే ఆలోచన %-% ఇవన్నీ పెద్ద కుటుంబాల ప్రాధాన్యతను పెంచుతున్నాయి. కుటుంబం పెద్దగా ఉంటే, వారికీ భవిష్యత్తులో మద్దతు వస్తుందనే భావన కూడా ఉంది. ఇంకా కొన్ని దేశాలలో ప్రభుత్వం అందించే పిల్లల సంక్షేమ పథకాలు, విద్య, ఆరోగ్య సహాయం వంటి సౌకర్యాలు ఎక్కువగా వలసవాదుల పిల్లలకు వెళ్తాయి. అందువలన వారు ఎక్కువ పిల్లలు పుట్టించడం లాభంగా భావిస్తారు. ఇది వలసవాదుల యువతను పెంచడం ద్వారా దేశాలకు కార్మిక శక్తి అందించడం లాగా కూడా మారుతుంది. కానీ సమస్య ఏంటంటే, ఈ పెద్ద కుటుంబాలు స్థానిక ప్రజలకు సరిపడని అవకాశాలను దక్కించుకుంటాయి. స్థానికులు తక్కువ పిల్లలు పుట్టిస్తే, ఉద్యోగాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ సౌకర్యాలు ఎక్కువగా వలసవాదుల పిల్లలకు వెళ్తాయి. దీని వల్ల స్థానిక ప్రజల్లో అసంతృప్తి, అసమానత భావన పెరుగుతుంది. కొన్నిసార్లు సామాజిక ఉద్రిక్తతలు, మతపరమైన సమస్యలు కూడా వస్తాయి. పెద్ద కుటుంబాల కారణంగా, గృహనిర్మాణం, రోడ్లు, విద్య, ఆసుపత్రులు వంటి సౌకర్యాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ పరిస్థితిలో, వలసవాదుల ప్రవాహం నియంత్రించకపోతే, దేశ భద్రత, ఆర్థిక పరిస్థితి, సామాజిక సమతుల్యతకూ ముప్పు ఉంటుంది.



భారతదేశంలో యువత ఎక్కువగా ఉంది. ఇంత పెద్ద యువ శక్తిని ఉపయోగించి మనం పరిశ్రమలు, వ్యవసాయం, ఐటీ, పరిశోధన, అంతరిక్ష పరిశోధన వంటి రంగాల్లో దేశ అభివృద్ధికి పెద్ద మార్గాన్ని సృష్టించవచ్చు. యువత తమ ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించి, అక్రమ వలసలను అంగీకరించకూడదు. ఇలా చేయడం ద్వారా మన దేశ భద్రత, ఆర్థిక స్థితి, సామాజిక సమతుల్యతను రక్షించుకోవచ్చు. భారతదేశం ఈ రోజుల్లో ప్రపంచంలోనే అత్యంత యువ శక్తిని కలిగిన దేశం. 15 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువకులు సుమారు 63 కోట్లకు పైగా ఉన్నారు. ఈ యువతను సరైన దారిలో వినియోగిస్తే, దేశం ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణపరంగా అగ్రస్థానంలో నిలవగలదు. యువత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కొత్త ఆవిష్కరణలు, పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా దేశ అభివృద్ధికి పెద్ద మార్గాన్ని సృష్టించవచ్చు.

ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం ముందుగా యువ ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగించాలి. ప్రతి యువకుడు తగిన శిక్షణ, నైపుణ్యం, పరిశ్రమకు అనుగుణమైన విద్యను పొందేలా చూడాలి. పరిశ్రమ, వ్యవసాయం, పరిశోధన రంగాల్లో అవకాశాలు ఇవ్వడం ద్వారా యువతకు దేశంలోనే ఉద్యోగాలు, పరిశ్రమలలో స్థానం కల్పించాలి. ఐటి, రోబోటిక్స్, వైద్య పరిశోధన, అంతరిక్ష పరిశోధన వంటి రంగాల్లో యువతకు ప్రత్యేక అవకాశాలు ఉండేలా చేయడం అత్యంత ముఖ్యం.రెండవ ముఖ్య విషయం, దేశంలో వృథా ఉద్యోగాలు తగ్గే విధంగా చర్యలు తీసుకోవడం. యువ ప్రతిభను సరైన విధంగా వినియోగించడం, పరిశ్రమలకు నేరుగా చేరే అవకాశాలను ఏర్పాటు చేయడం ద్వారా యువత విదేశాలకు వెళ్లకుండా, దేశ అభివృద్ధికి కృషి చేయగలరు.మూడవది, దేశంలో పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలను పెంచడం. రోబోటిక్స్, వైద్య, వ్యవసాయం, పరిశ్రమ, అంతరిక్ష రంగాల్లో యువత ప్రతిభను వినియోగించడం ద్వారా కొత్త పరిశ్రమలు, కొత్త అవకాశాలు సృష్టించవచ్చు.

నాలుగవది, సంతానోత్పత్తి రేటును స్థిరంగా ఉంచడం. ఇతర దేశాల్లో యువత తగ్గిపోతున్న సమయంలో, భారతదేశ యువ జన సంఖ్యను సమతుల్యంగా పెంచడం ముఖ్యం. మహిళలు, కుటుంబాలకు సరైన విద్య, ఆరోగ్యం, సంక్షేమ పథకాలు అందించడం ద్వారా సంతానోత్పత్తి రేటు తగ్గకుండా ఉండేలా చేయాలి. %-% ఇవన్నీ యువత ద్వారా సాధ్యమే. పరిశోధన రంగంలో యువకులు కొత్త ఆవిష్కరణలు, వైద్య, అంతరిక్ష, శాస్త్రీయ పరిశోధనలో భారతదేశాన్ని అంతర్జాతీయంగా ముందుకు తీసుకెళ్ళగలరు. భారత యువతకు మరో ముఖ్య కర్తవ్యం, దేశ భద్రతలో భాగస్వామ్యం కావడం. సైన్యం, పోలీస్, సముద్ర, అంతరిక్ష రంగాల్లో యువ శక్తిని వినియోగించడం ద్వారా దేశాన్ని భద్రంగా, స్థిరంగా ఉంచవచ్చు. యువత దేశభక్తితో, కృషితో ముందుకు రావడం ద్వారా అక్రమ వలసల వల్ల వచ్చే ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచవచ్చు.ఇలా యువ శక్తిని వినియోగించడం ద్వారా దేశంలో కొత్త ఉద్యోగాలు, పరిశ్రమలు, ఆర్థిక అవకాశాలు పెరుగుతాయి. యువత ఇతర దేశాల వలసవాదులను అంగీకరించకుండా, తమ ప్రతిభను దేశ అభివృద్ధికి ఉపయోగిస్తే, భారత్ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా నిలవగలదు. అందుకే యువత కృషి, శ్రమ, ప్రతిభ, ఆవిష్కరణలతో దేశ భవిష్యత్తును నిర్మించాలి. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో యువత సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, చైనా, రష్యా వంటి దేశాల్లో యువత కొరత కారణంగా ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు, వ్యవసాయం, రక్షణ రంగాలు సరిగా పనిచేయడం కష్టమవుతోంది. భారతదేశం, యువ శక్తి ఉన్న దేశంగా, ఈ పరిస్థితిని ఒక సరికొత్త అవకాశంగా ఉపయోగించుకోవచ్చు. మన యువతను సరిగ్గా వినియోగించి, పరిశ్రమలు, వ్యవసాయం, సాంకేతికత, వైద్య, అంతరిక్ష పరిశోధన రంగాల్లో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవవచ్చు.భారత యువతకు కర్తవ్యం ఎంతో. దేశంలోనే ఉద్యోగాలను, పరిశ్రమలను, పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేసి, తమ ప్రతిభను దేశాభివృద్ధికి వినియోగించాలి. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం కలిసి యువ ప్రతిభను నేరుగా దేశాభివృద్ధికి వినియోగించే విధానాలను రూపొందించాలి. సంతానోత్పత్తి రేటును సమతుల్యంగా ఉంచడం, మహిళలు, కుటుంబాలకు సరైన సంక్షేమ, ఆరోగ్యం, విద్య పథకాలు అందించడం, అక్రమ వలసలను నియంత్రించడంబీ ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో యువత కొరత సమస్యలు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు. ఇలా యువత దేశ భక్తితో, కృషి, ప్రతిభతో పని చేస్తే, ఇతర దేశాల లోటును ఒక అవకాశంగా మార్చి భారత్ ను ఆర్థిక, సాంకేతిక, సామాజిక రంగాల్లో అగ్రశక్తిగా తీర్చిదిద్దగలదు. దేశంలో పరిశ్రమలు, వ్యవసాయం, సాంకేతికత, వైద్య, అంతరిక్ష పరిశోధన రంగాల్లో నూతన అవకాశాలను సృష్టించడం, ఉద్యోగాలను పెంచడం, సామాజిక సమతుల్యతను కాపాడడంబీ ఈ లక్ష్యాలను సాధించడానికి యువత సక్రమంగా కృషి చేయాలి. దానికి తగ్గ అవకాశాలు ఇప్పుడు భారత్ కి ఉన్నాయి. ప్రపంచానికి తన యువశక్తితో భారత్ స్ఫూర్తిగా నిలిచే రోజు దగ్గరలోనే ఉంది.

దీని వల్ల భవిష్యత్తులో యువ జన సంఖ్య సమస్యలు ఎదురుకావు.ఐదవది, అక్రమ వలసలను నియంత్రించడం. ఇతర దేశాల యువత లోటును ఉపయోగించుకోవడం అవసరమయినప్పటికీ, అక్రమంగా ప్రవేశించే వలసవాదులు దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ, సామాజిక సమతుల్యతకు ముప్పు. అందువల్ల వలస విధానాలను కఠినంగా, చట్టబద్ధంగా అమలు చేయాలి. ఈ విధంగా భారత్ తన యువ శక్తిని సరిగ్గా వినియోగించి, ఇతర దేశాల లోటును ఉపయోగించి ఆర్థిక, సాంకేతిక, సామాజిక రంగాల్లో అగ్రస్థానంలో నిలవగలదు. అలాగే సమాజం, భద్రత, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థ అన్ని కోణాల్లో సమతుల్యతను కాపాడి, భవిష్యత్తులో యువ జన సంఖ్య సమస్యను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది.

ఇకపోతే మన దేశంలో యువతకు అన్ని రంగాల్లో అవకాశాలు ఉన్నాయి. సాంకేతికత రంగంలో యువతకు గొప్ప అవకాశం ఉంది. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాలలో యువ ప్రతిభను వినియోగించడం ద్వారా భారతదేశం ప్రపంచానికి అగ్రశ్రేణి సాంకేతిక దేశంగా నిలవవచ్చు. పరిశ్రమల రంగంలో యువత కొత్త పరిశ్రమలు, మేన్యుఫాక్చరింగ్ కేంద్రాలు, చిన్న వ్యాపారాలు ప్రారంభించి, మరిన్ని ఉద్యోగాలను సృష్టించగలరు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆర్థిక వృద్ధిని తీసుకురాగలదు. వ్యవసాయ రంగంలో కూడా యువత ప్రధాన పాత్ర పోషించగలదు. ఆధునిక పద్ధతులు, సాంకేతికత ఉపయోగించి ఉత్పత్తిని పెంచడం, ఆహార భద్రతకు సహకరించడం, కొత్త మార్కెట్లలో తురంపు తేవడం

# అచ్ఛేదిన్ తెస్తానన్న మోడీ ముందు బురేదిన్

- ఈ సారి ఎన్నికలతో బీహార్ తలరాత మార్చనున్నదా ?
- రాజకీయాలు వాస్తవ కోణంలో చూస్తే అనేక లోపాలు సుస్పష్టం
- ఇప్పటికే ఎన్నికల కమిషన్ వ్యవహారంపై రాజకీయ పార్టీల రచ్చరచ్చ
- ఓట్ చోరీ అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ నేతృత్వంలో యాత్రలు
- బిజేపి పంచన చేరిన జేడియు నేత నితీష్ పరిస్థితీ అగమ్యగోచరమే

సయ్యద్ నిసార్ అహ్మద్
780 101 9343

అచ్ఛేదిన్ తెస్తానన్న మోడీకి కాలచక్రం బురే దిన్(కష్టకాలం) తెచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనికి కారణాలు అనేకం కనిపిస్తున్నాయి. మోడీ మాయలో ఉన్నవారికి అర్థంకాకపోయినా రాజకీయాలు వాస్తవ కోణంలో చూసేవారికి మాత్రం ఇవి స్పష్టంగా కనిపిస్తాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికి మూడు దఫాలుగా అధికారంలోకి వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం బీజేపీకి 240 ఎంపీ సీట్లు వచ్చాయి. దాంతో ఏపీ నుంచి టీడీపీ, బీహార్ లో ఉన్న జేడీయూ మద్దతుతో మోడీ సర్కార్ కొనసాగుతోంది. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీకి సొంత ముచ్చట మాత్రం తీరేలా కనిపించడంలేదు. దేశ రాజకీయాలలో చోటు చేసుకొన్న పరిణామాల రీత్యా ఆయన ప్రభుత్వ మనగడ కష్టమేనని జాతీయ సోషల్ మీడియా లో ప్రచారం సాగుతోంది. సోషల్ మీడియాలో ఈ రకమైన కథనాలు ప్రసారం చేస్తున్నవారు ఒకపుడు ప్రధాన మీడియాలో పనిచేసిన పేరుగాంచిన జర్నలిస్టులే. అందుకే ఈ కథనాలను సోషల్ మీడియా ప్రచారంగా తీసేయలేం. జాతీయ రాజకీయాలలో సాగుతున్న చర్చఏమిటంటే బీహార్ ఎన్నికల ఫలితాల మీదే మోడీ సర్కార్ భవిష్యత్తు ఆధారపడివుందన్న వాదన. దీనికి బలమిచ్చేలా అనేక కారణాలు కళ్లేదుటే కనిపిస్తున్నాయి. దేశంలో మూడో సారి కేంద్రంలో ఎన్డీయే సర్కార్ వచ్చాక బీజేపీకి గ్రాఫ్ మెల్లగా తగ్గుతోంది. బీజేపీ ఆపరేషన్ సింధూర్ విషయంలో వ్యవహరించిన తీరు ట్రంప్ పదే పదే భారత్ ని తానే యుద్ధం ఆపించాను అని చెప్పడం దానికి ధీటుగా బదులు ఇవ్వలేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం మీద జనంలో అయితే సందేహాలు రోజుకు రోజుకు పెరుగుతున్నాయి. ఈ మధ్యలో ఓట్ల చోరీ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అతి పెద్ద ప్రచారం ప్రారంభించారు. ఆయన జనంలోకి వెళ్ళి ఈసీ మీద బీజేపీ మీద బలమైన ఆరోపణలు చేస్తున్నారు. జాతీయ ప్రధాన మీడియా వీటిని చూయించకపోయినా సోషల్ మీడియా పుణ్యమా అని బీహార్ లో కాంగ్రెస్ నేత యాత్రకు అనూహ్య ప్రజాస్పందన వస్తోందని దేశానికి తెలిసిపోతోంది.

ఈ నేపథ్యంలో బీహార్ లో కాంగ్రెస్ నాయకులు జనంలోకి వెళ్ళి చాలానే ప్రచారం చేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భవితవ్యం బీహార్ ఓటర్లు ఇచ్చే తీర్పు మీదనే ఉందన్న చర్చను తెరపైకి విపక్షం తెచ్చినా వాటిలో వాస్తవముందన్నది ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాల తీరుతో తెలిసిపోతోంది. బీహార్ లో ఎన్డీయే ఓడితే బీజేపీ నుంచి నితీశ్ కుమార్ సైడ్ అవ్వడం ఖాయమన్న ప్రచారముంది. వాస్తవానికి ఇప్పటికే బీజేపీకి దూరమవ్వాలని నితీశ్ కుమార్ మనస్సులో వున్నప్పటికి, అదే చేస్తే మాత్రం




జేడీయూను మోడీ, అమీత్ షా చీల్చుతారన్న ఓ భయంతోనే ఆగిపోయారన్నది బహిరంగ వాస్తవం. అదే సందర్భంలో మళ్లీ సీఎం కూర్చీ సాధించడం కూడా నితీశ్ ముందున్న సవాల్. బీహార్ లోఎన్డీయే ఓడితే ఆ పరిస్థితుల్లో బీజేపీకి దూరమైనా నితీశ్ కుమార్ పోయేది ఏమీ ఉండదు. మరోవైపు మోడీ సర్కార్ చర్యలతో చంద్రబాబు విసిగిపోతున్నారని, గత్యంతరం లేక ఎన్డీయేలో ఉన్నారన్న వాదన కూడా ఉంది. బీహార్ లో కొనసాగుతున్న ఓట్ల తొలగింపుపై పరోక్షంగా చంద్రబాబు తన నిరసన తెలిపారు. మరోవైపు బీజేపీ తనతో ఉంటూనే వైసీపీతో స్నేహం చేయడం, తాజాగా పదవుల్లో ఉన్నవారు నెలరోజులు జైలులో శిక్ష అనుభవిస్తే పదవీ ఉండేలా తీసుకొస్తున్న బిల్లుపై కూడా చంద్రబాబు నరాజ్ ఉన్నట్లు తెలుస్తోంది. వీటివల్ల నష్టపోయేది తామేనన్న అభిప్రాయం చంద్రబాబులో బలంగా ఉందన్నది వినిపిస్తోంది. అయితే గతంలో మాధిరిగా బీజేపీతో వన్ సైడ్ నిర్ణయంతో చంద్రబాబు తెగతెంపులు చేసుకొంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇలా ఏపీ నుంచి టీడీపీ బీహార్ నుంచి జేడీయూ ఎన్డీయే ప్రభుత్వం తో తెగదెంపులు చేసుకుంటారా అన్నది కూడా చర్చకు వస్తోంది. అసలు ఇది జరిగే పనేనా అన్న సందేహం కూడా రావచ్చు. అయితే రాజకీయాల్లో ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఈ మధ్యనే జగన్ రాహుల్ గాంధీ బాబుల మధ్య హాట్ లైన్ నడుస్తోందని ఆరోపించారు. ఆ విషయం కూడా పెద్ద ఎత్తున జాతీయ స్థాయిలో చర్చ జరిగింది. కానీ ఇపుడు కాంగ్రెస్ మహిళా నాయకురాలు అల్కా లాంబా దీని మీద చేస్తున్న ప్రకటనలు చెబుతున్న జోస్యాలు దేశంలో అతి పెద్ద చర్చకు ఆస్కారం ఇస్తున్నాయి. ఈ వ్యవహారం ఇలావుంటే బీజేపీలో బలంగా పాతుకుపోయిన మోడీని పీఎం స్థానం నుంచి ఎలా తప్పించాలా అన్న లెక్కల్లో ఆర్ఎస్ఎస్ తలమునకలైంది. మోడీని తప్పించాలంటే ఆయన బలహీనపడాలి. బీహార్ లో ఓడితే మోడీని గద్దె దించడం కోసం ఆర్ఎస్ఎస్ కు ఓ అస్త్రం అందినట్లే. మొత్తం మీద చూస్తే బీహార్ కి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఏదో బంధం ఉందా అన్నదే అంతా ఆలోచిస్తున్నారు. ఇవన్నీ లెక్క తేలాలీ అంటే నవంబర్ వరకూ వేచి చూడాల్సిందే.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## పబ్లిక్ ఇష్యూకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ రెడీ.. క్యూలో మరిన్ని ఐపీఓలు!




దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్జీ అనుబంధ ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. రూ.15 వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు అక్టోబర్‌లో సబ్‌స్క్రిప్షన్‌కు రానుందని సంబంధిత బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే 2025 అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ఎల్జీ ఒక్కటే కాదు.. టాటా క్యాపిటల్, అర్బన్ కంపెనీ, బోట్, జునిపెర్ గ్రీన్ వంటి కంపెనీలు సైతం ఐపీఓకు క్యూలో ఉన్నాయి. దీంతో ప్రైమరీ మార్కెట్‌లో మరోసారి ఐపీఓల సందడి కొనసాగనుంది.

హ్యుందాయ్ తర్వాత

గతేడాది డిసెంబర్‌లో ఐపీఓకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ దరఖాస్తు చేయగా.. ఈ ఏడాది మార్చిలో సెబీ నుంచి ఆమోదం పొందింది. ఐపీఓలో భాగంగా 15 శాతం లేదా 10.2 కోట్ల షేర్లను విక్రయించి రూ.15వేల కోట్లను మాతృ సంస్థ సమీకరించనుంది. వాస్తవానికి ఈ ఏడాది ఏప్రిల్- మే నెలల్లోనే ఐపీఓకు రావాలని ఎల్జీ సన్నాహాలు చేసినప్పటికీ.. మార్కెట్ పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వాయిదా వేసింది. గతేడాది అక్టోబర్‌లో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ మోటార్ ఐపీఓ ద్వారా రూ.27వేల కోట్లు సమీకరించిన సంగతి తెలిసిందే.

క్యూలో మరిన్ని కంపెనీలు

2025లో 30కి పైగా ఐపీఓలు మార్కెట్ నుంచి రూ.60వేల కోట్లు సమీకరించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.12,500 కోట్లు సమీకరించి ఈ ఏడాది అతిపెద్ద ఐపీఓగా నిలిచింది. రాబోయే మరికొన్ని నెలల్లో టాటా క్యాపిటల్, గ్రో, మీషో, ఫోన్‌పే, బోట్, లెన్స్‌కార్ట్, ఫిజిక్స్ వాలా వంటి కంపెనీలూ ఐపీఓకు రానున్నాయి.

అర్బన్ కంపెనీ ఈ వారమే

టెక్నాలజీ ఆధారంగా పనిచేసే ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ అర్బన్ కంపెనీ ఐపీఓ సెప్టెంబర్ 10న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 12తో ముగియనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.1900 కోట్లు సమీకరించనుంది. పూర్తి ఆఫర్ సేల్ ద్వారా ఈ ఇష్యూ జరగనుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.98-103గా నిర్ణయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ (145 షేర్లు) కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

### ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో జెన్జడ్ మైక్రోడ్రామా 'పార్టీ ఆఫ్ టూ'




ఇన్‌స్టాగ్రామ్ మరియు మెటా ఇండియా రూపొందించిన 'పార్టీ ఆఫ్ టూ' అనే మైక్రోడ్రామా సిరీస్ ద్వారా రెండు విభిన్న వ్యక్తిత్వాల కలిగిన జెన్జడ్ ఫ్లాట్‌మేట్స్ మధ్య స్నేహం, భావోద్వేగాలు మరియు నూతన అనుభవాలను చూపించనున్నారు. ఈ సిరీస్‌లో నిధి భానుశాలి మరియు సునాక్షి గ్రోవర్ ముఖ్య పాత్రల్లో నటించారు. కొత్తదనంతో కూడిన ఈ సిరీస్‌ను ప్రతి ప్రత్యమ్నాయ రోజున రీల్స్‌లో విడుదల చేయనున్నారు. స్నేహం, స్వీయ అభివ్యక్తి వంటి ఇతివృత్తాల ద్వారా యువతను సృజనాత్మకంగా తమ అనుభవాలను పంచుకోవాలని ప్రోత్సహించడం దీని ఉద్దేశ్యం.

### తెలంగాణ సెమికండక్టర్ రోడ్‌మ్యాప్: నాలుగు స్తంభాల వ్యూహం



తెలంగాణను భారతదేశంలోని సెమికండక్టర్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్స్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టును అధ్యక్షుడు సుందీప్ కుమార్ మక్తాలా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు సమర్పించారు. ఈ రిపోర్టు నాలుగు ప్రధాన స్తంభాల వ్యూహాన్ని ప్రతిపాదిస్తుంది: ప్రతిభ అభివృద్ధి, డిజైన్, తయారీ, అనువర్తనాలు. ప్రపంచ ప్రముఖ సంస్థలతో సంప్రదింపుల ద్వారా ఈ వ్యూహం రూపొందించబడింది. తెలంగాణను గ్లోబల్ సెమికండక్టర్ భాగస్వామ్యాలకు వేదికగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉంది.ల

### బీబా పండుగ కలెక్షన్‌ను అనుపమా పరిచయం చేసింది



భారతదేశపు ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ బీబా, హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తమ ప్రధాన షోరూంలో కొత్త పండుగ కలెక్షన్‌ను దక్షిణాది నటి అనుపమా పరమేశ్వరన్ చేతుల మీదుగా ఆవిష్కరించింది. "డిఫరెంట్ బై డిజైన్" భావనతో రూపొందించిన ఈ కలెక్షన్‌లో సంప్రదాయ శైలిని ఆధునికతతో మేళవించిన లెహంగాలు, ఫ్యూజన్ సెట్స్, నవరంగులతో నిండిన ఎంబ్రాయిడరీ సూట్ సెట్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అనుపమా అభిమానులతో చురుకుగా మాట్లాడుతూ, బ్రాండ్‌పై తన అభిమానాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణలో 20, ఆంధ్రప్రదేశ్‌లో 12 బీబా స్టోర్లు ఉన్నాయి.

### జీఎస్టీ తగ్గింపు లాభాలను జెఎస్‌డబ్ల్యూ ఎంజీ షేర్ చేసింది



జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా, ప్రభుత్వ జీఎస్టీ తగ్గింపును పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేస్తూ, తన ఐసీఈ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోలోని అస్టర్, హెటక్టర్, గ్లోస్టర్ వాహనాలపై రూ.3.04 లక్షల వరకు ప్రయోజనాలు అందిస్తోంది. సెప్టెంబర్ 7, 2025 నుంచి ఈ ధరల తగ్గింపు అమలులోకి వచ్చింది. వినయ్ రైనా తెలిపినట్టు, ఈ నిర్ణయం కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచి, వాహన యాజమాన్యాన్ని సులభతరం చేస్తుంది. దీనితోపాటు 100% ఆన్-రోడ్ ఫండింగ్, 3 నెలల ఈఎంఐ హాలిడే వంటి ఆర్థిక సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు.

### 16 నుంచి సిఐఐ ఫ్లాగ్ షిప్ ఈవెంట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ





హైదరాబాద్ - కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ భారతదేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సమావేశం, 24వ ఇంధన సామర్థ్యం సమ్మిట్‌ను 2025 సెప్టెంబర్ 16%-%18 వరకు హైదరాబాద్‌లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించనుంది.

హైదరాబాద్‌లోని సిఐఐ సోహ్రాబ్జీ గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ ప్రధాన కార్యక్రమం, ఇంధన సామర్థ్యం పద్ధతులను ముందుకు తీసుకెళ్లడానికి భారతదేశం మరియు విదేశాల నుండి ప్రధాన పరిశ్రమ సంఘాలు మరియు ప్రముఖ సంస్థలతో పాటు పరిశ్రమ నిపుణులు, నాయకులు, ప్రభుత్వం, విద్యావేత్తలు కలిసి ఒక ప్రధాన సమావేశం.ం"ఇంధన సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను వేగవంతం చేయడం" అనే థీమ్‌తో ఈ సంవత్సరం జరిగే ఇంధన సామర్థ్యం సమ్మిట్ 2,500ం ప్రతినిధులను ఒకచోట చేర్చి 100ం ం వక్తలను కలిగి ఉంటుంది, 18ం పరిశ్రమ రంగాలను కవర్ చేస్తుంది.

ఈ సమ్మిట్‌లో రెండు రంగాలపై దృష్టి సారించిన సమావేశాలు కూడా ఉంటాయి - 21వ ఎడిషన్ సిఐఐ పవర్ ప్లాంట్ సమ్మిట్ మరియు 19వ ఎడిషన్ సిఐఐ పేపర్‌టెక్ - ఇవి వరుసగా థర్మల్ పవర్ ప్లాంట్ మరియు పల్ప్ %ం% పేపర్ రంగాలలో కీలకమైన ఆవిష్కరణలు, సాంకేతికతలు మరియు వ్యూహాలను అన్వేషిస్తాయి


- ఇవి పర్యావరణ మరియు వాతావరణ పరివర్తనను నడిపించడానికి సహాయపడతాయి. స్థిరమైన ఇంధన పద్ధతులకు అత్యుత్తమ నిబద్ధతను ప్రదర్శించిన 200 కంటే ఎక్కువ కంపెనీలు మరియు వ్యక్తుల విజయాలను గుర్తించి, 26వ సిఐఐ నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఒక ముఖ్యమైన ముఖ్యాంశం అవుతుంది.ఈ ఈవెంట్‌లో 100ం కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు అత్యాధునిక సాంకేతికతలు మరియు పరిష్కారాలను ప్రదర్శిస్తారు, వీటిలో తక్కువ కార్బన్ టెక్నాలజీ ఆవిష్కరణల కోసం ప్రత్యేక పెవిలియన్ కూడా ఉంటుంది.

### హెచ్‌ఎస్‌ఎల్టెక్ బోర్డులో అమితాబ్ కాంత్ నియామకం



ప్రఖ్యాత పాలసీ మేధావి, భారత మాజీ జీ20 షెర్పా అమితాబ్ కాంత్‌ను హెచ్‌ఎస్‌ఎల్టెక్ సెప్టెంబర్ 8, 2025 నుంచి స్వతంత్ర డైరెక్టర్‌గా నియమించింది. నీతీ ఆయోగ్ సీఈఓగా, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలకు పునాది వేసిన కాంత్, ప్రభుత్వ రంగంలోని అనేక మార్పులకు నేతృత్వం వహించారు. అమితాబ్ గారి అనుభవం, దూరదృష్టి సంస్థ యొక్క వ్యూహాత్మక అభివృద్ధికి దోహదపడతాయని హెచ్‌ఎస్‌ఎల్టెక్ చైర్‌పర్సన్ రోషిణి నాదార్ తెలిపారు. జపాన్ ప్రభుత్వం గౌరవించిన "ఆర్డర్ ఆఫ్ ది రైజింగ్ సన్"తో పాటు, న్యూజిలాండ్ ప్రధాని ఇచ్చిన "సర్ ఎడ్మండ్ హిల్లరీ ఫెలోషిప్" వంటి ప్రతిష్టాత్మక అవార్డులు ఆయనను అలంకరించాయి.

### హైదరాబాద్‌లో సీఐఐ ఎనర్జీ సమ్మిట్ సెప్టెంబర్‌లో జరగనుంది




సీఐఐ-గోద్రెజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్ ఆధ్వర్యంలో 24వ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ సెప్టెంబర్ 16%-%18 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. "లో కార్బన్ ఆర్థిక వ్యవస్థ వైపు మార్పును వేగవంతం చేయడం" థీమ్‌తో నిర్వహించనున్న ఈ సమ్మిట్‌లో 2,500కి పైగా ప్రతినిధులు, 100కిపైగా ప్రఖ్యాత వక్తలు పాల్గొననున్నారు. పవర్ ప్లాంట్ సమ్మిట్, పేపర్‌టెక్‌తో పాటు 100కిపైగా ప్రదర్శకులు పలు లో-కార్బన్ సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించనున్నారు. ఉత్కృష్ట ఎనర్జీ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన 26వ జాతీయ అవార్డులు కూడా ఈ సందర్భంలో ప్రకటించనున్నారు.

### సెప్టెంబర్ 23 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్



అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ఈ సంవత్సరం సెప్టెంబర్ 23న ప్రారంభమవుతుండగా, ప్రైమ్ సభ్యులకు ఒకరోజు ముందే ప్రత్యేక ప్రవేశం లభిస్తుంది. 1 లక్షకు పైగా ఉత్పత్తులపై సరికొత్త ఆఫర్లు, భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉండనున్నాయి. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, గృహోపయోగ వస్తువులు, అమెజాన్ ఫ్రెష్ తదితర విభాగాల్లో 80% వరకు రాయితీలు ఉన్నాయి. ఎస్‌బీఐ కార్డులకు 10% తక్షణ డిస్కౌంట్‌తో పాటు ఇతర బ్యాంకింగ్ ఆఫర్లు కూడా ఉన్నాయి. రుఫస్ ఏఐ సహాయంతో జెనరేటివ్ ఎఐ షాపింగ్ అనుభవాలు, 45 కొత్త డెలివరీ స్టేషన్లతో వేగవంతమైన డెలివరీలు, 17 లక్షల మందికి పైగా విక్రేతలు, 150,000 పైగా సీజనల్ ఉద్యోగ అవకాశాలు ఈ ఉత్సవాన్ని మరింత విశేషంగా మార్చనున్నాయి.

## ఆఖర్లో అమ్మకాలు.. స్వల్ప లాభాల్లో సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఉదయం ఓ మోస్తరు లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖరి గంటలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. దీంతో ఇంట్రాడే లాభాలు ఆవిరయ్యాయి. ఆటోమొబైల్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు రాణించగా.. ఐటీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.ఈ ఉదయం 80,904.40 వద్ద ప్రారంభమైంది. తర్వాత పుంజుకున్న సూచీ 81,171.38 గరిష్ఠానికి చేరుకుంది. చివరకు ఇంట్రాడేలో 76.54 పాయింట్లు లాభపడి 80,787.30 వద్ద స్థిర పడింది. ఇక నిఫ్టీ 32.15 పాయింట్ల లాభంతో 24,773.15 వద్ద సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్‌మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిశాయి.

అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉండటంతో, దేశీయ మార్కెట్లు ప్రారంభంలో ఉత్సాహంగా ఉన్నప్పటికీ దశలవారీగా లాభాలు తగ్గిపోయాయి. అమెరికా ఫెడ్ పావులపై అనిశ్చితి, చైనా ఆర్థిక వృద్ధిలో మందకూడుతోందన్న వార్తలు గ్లోబల్ ఇన్వెస్టర్ల మూడ్‌పై ప్రభావం చూపించాయి. ఇదే సమయంలో ముడిచమురు ధరలు పెరగడం కూడా మార్కెట్‌పై ఒత్తిడి తేవడంలో భాగమైంది. ఇటీవల కాలంలో ఆటో రంగానికి సంబంధించి పాజిటివ్ డేటా రావడంతో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి పెరిగింది. సెప్టెంబర్ నెలలో కార్ల విక్రయాలు మంచి స్థాయిలో నమోదవడం, మరియు పండుగ సీజన్‌కు ముందు బుకింగ్స్ బాగా ఉండటం ఈ రంగానికి బలాన్నిచ్చింది. అదే సమయంలో మెటల్, ఇంధన రంగాల్లోనూ కొన్ని కంపెనీలు మదుపర్లను ఆకట్టుకున్నాయి. దీకి విరుద్ధంగా, టెక్నాలజీ రంగ షేర్లు మాత్రం అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ముఖ్యంగా అమెరికా నుండి వచ్చిన హెచ్1-బి వీసా సంబంధిత పరిమితులు, డాలర్ బలపడటం వంటి అంశాలు ఐటీ రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా వంటి కంపెనీల షేర్లు దీనివల్ల నష్టాల్లో ముగిశాయి. మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, రానున్న రోజుల్లో స్టాక్ మార్కెట్లు మాక్రో ఎకనామిక్ డేటా, కంపెనీల రెండవ త్రైమాసిక

## కియా ఇండియా జీఎస్టీ లాభాలను కస్టమర్లకు పూర్తి గా అందజేస్తుంది



కియా ఇండియా సెప్టెంబర్ 22, 2025 నుండి తమ మొత్తం ఐస్ వాహన పోర్ట్‌ఫోలియోపై జీఎస్టీ తగ్గింపులను కస్టమర్లకు పూర్తిగా బదిలీ చేస్తామని ప్రకటించింది. ఇది ప్రభుత్వ తాజా జీఎస్టీ తగ్గింపు నిర్ణయానికి అనుగుణంగా తీసుకున్న ముఖ్యమైన వ్యూహాత్మక నిర్ణయం. కియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగ్గు లీ మాట్లాడుతూ, ఈ చర్య వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు మరింత సరసమైన ధరలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

ఈ మార్పుతో జాతీయ స్థాయిలో ఆటోమొబైల్ పరిశ్రమలో ఉత్సాహం పెరుగుతుందని, పండుగ కాలంలో వినియోగదారుల నుండి మంచి స్పందన లభించనుందని అంచనా. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పౌరాభిముఖ సంస్కరణల ఫలితంగా, ఈ తగ్గింపు వాహన రంగాన్ని ముందుకు నడిపించేందుకు తోడ్పడనుంది. ఇది దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి మరియు శాశ్వత రవాణా పరిష్కారాల దిశగా ఒక దిశానిర్దేశక చర్యగా భావిస్తున్నారు.

ప్రత్యేకంగా, కియా మోడల్స్‌కి లభించే ధర తగ్గింపులు ఈ విధంగా ఉన్నాయి: కార్నివాల్%-%రూ. 4,48,542 వరకు, సైరోస్%-%రూ. 1,86,003,సోనెట్%-%రూ. 1,64,471, కారెన్స్ క్లావిస్%-%రూ. 78,674, సెల్టోస్%-%రూ. 75,372, మరియు కారెన్స్%-%రూ.

## కియాటయోటా కార్లపై జీఎస్టీ తగ్గింపు అందుబాటులోకి లాభాలు



టయోటా కిర్లోస్కర్ మోటార్ సెప్టెంబర్ 22, 2025 నుండి తమ వాహనాలపై కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేస్తామని ప్రకటించింది. సంస్థ ఉపాధ్యక్షుడు వరిందర్ వాధ్వా మాట్లాడుతూ, ఈ కీలక రీఫారంతో వాహన ధరలు మరింత సరసంగా మారడం వల్ల వినియోగదారుల నమ్మకం పెరిగిందన్నారు. పండుగ సీజన్ నేపథ్యంలో ఇది డిమాండ్‌ను పెంచేందుకు దోహదపడనుందని చెప్పారు.

టయోటా ఈ తగ్గింపును పారదర్శకంగా మరియు వినియోగదారుల ఆరాధనగా ప్రకటించింది. ప్రపంచ స్థాయి మొబిలిటీ పరిష్కారాలను అందుబాటులోకి తీసుకురావడం మరియు సమగ్ర అభివృద్ధికి తోడ్పడే చర్యలపై సంస్థ నిబద్ధంగా ఉందని తెలిపారు. టయోటా ఈ రీతిలో తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగాన్ని మరింత ప్రోత్సహించనున్నదిగా అంచనా.

వాహనాలపై లభించనున్న ధర తగ్గింపుల వివరాలు ఇలా ఉన్నాయి: ఫార్చునర్ %-% రూ. 3,49,000 వరకు, లెజెండర్ %-% రూ. 3,34,000, హిలక్స్ %-% రూ. 2,52,700, వెల్‌ఫైర్ %-% రూ. 2,78,000, క్యామ్రి %-% రూ. 1,01,800, హైక్రాస్ %-% రూ. 1,15,800, క్రిస్టా %-% రూ. 1,80,600, మరియు ఇతర మోడళ్లపై రూ. 48,700 నుండి రూ. 1,11,100 వరకు తగ్గింపులు ఉన్నాయి. వినియోగదారులు సమీప టయోటా డీలర్‌ను సంప్రదించి ధరలు నిర్ధారించుకోవాలని సూచించారు.

## వెల్త్ కంపెనీ ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ ప్రారంభం




పాంటోమాథ్ గ్రూప్‌కు చెందిన వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్ తమ తొలి ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ను సెప్టెంబర్ 8, 2025న ప్రకటించింది. ఇది లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో మల్టీ-క్యాప్ అవకాశాలను ఉపయోగించేందుకు రూపొందించిన ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. %చీఖీ% సెప్టెంబర్ 24న ప్రారంభమై అక్టోబర్ 8న ముగుస్తుంది. ఈ ఫండ్‌కి నిఫ్టీ 500 టిఆర్ఐ బెంచ్‌మార్క్‌గా ఉండగా, రిస్క్ స్థాయి "వెరీ హై". దీన్ని ప్రముఖ ఈక్విటీ నిపుణురాలు అపర్ణా శంకర్ (మునుపటి ఎస్బిఐ ఎంఎఫ్) నిర్వహించనున్నారు. ఈ ఫండ్‌ను తక్కువ ధరల వద్ద అధిక నాణ్యత గల స్టాక్స్‌ను గుర్తించేందుకు ప్రత్యేక పిఇ-స్టైల్ డ్యూయ్ డిలిజెన్స్, ప్రొప్రయటరీ ఫ్రేమ్‌వర్క్ (మార్పు %ఁ% అంచు) ఆధారంగా రూపకల్పన చేశారు. ప్రమోటర్ నడత, లీగల్ చెక్స్, ఫోరెన్సిక్ విశ్లేషణలు, క్వాంటిటేటివ్ స్కోరింగ్ మోడల్స్, మరియు రియల్ టైం డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా కంపెనీలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయబడతాయి. దీని లక్ష్యం దీర్ఘకాలిక సంపద సృష్టి మరియు నాణ్యమైన రిస్క్ మేనేజ్మెంట్ కలిగిన ఇన్వెస్ట్‌మెంట్ అనుభవాన్ని వినియోగదారులకు అందించడం.వెల్త్ కంపెనీ దేశవ్యాప్తంగా 110ం నగరాల్లో 450ం ఫ్రాంచైజీ పార్ట్‌నర్లతో డిస్ట్రిబ్యూటర్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. డిజిటల్ ఆన్‌బోర్డింగ్, సులభమైన ప్రక్రియలు, మరియు శిక్షణ ద్వారా డిస్ట్రిబ్యూటర్లను శక్తివంతం చేస్తోంది. సెబీ మ్యూచువల్ ఫండ్ నిబంధనల ప్రకారం కంపెనీకి జూలై 18, 2025న ఎఎంసిగా అధికారిక అనుమతి లభించింది. అలాగే, కంపెనీ ఇప్పటికే మూడు ఎఐఎఫ్ స్కీములను కూడా నిర్వహిస్తోంది. యుఎన్ పిఆర్ఐసంతకదారు అయిన ఈ సంస్థ ఇ.ఎస్.జి విలువలతో పాటు బాధ్యతాయుత ఇన్వెస్టింగ్‌పై నిబద్ధతను కలిగి ఉంది.



## టీవీఎస్ 150 సీసీ స్కూటర్

టీవీఎస్ మోటార్ హైపర్ స్పోర్ట్ స్కూటర్ 'ఎన్‌టార్క్ 150'ను హైదరాబాద్‌లో ఆవిష్కరించింది. స్పోర్టీ, ప్రీమియంలుక్‌తో ఈ మోడల్ రెండు వేరియంట్లలో లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఎక్స్‌షోరూం వద్ద బేస్ వేరియంట్ ధర రూ.1,19,000, అధునాతన టీఎఫ్‌టీ వేరియంట్ ధర రూ.1,29,000గా ఉంటుందని కంపెనీ పేర్కొంది. అయితే ఈ ధరల్లో ఇటీవలి జీఎస్టీ శ్లాబుల సరళీకరణను పరిగణించలేదని, సెప్టెంబర్ 22 తర్వాత కొత్త ధరలు అప్‌డేట్ అయ్యే అవకాశం ఉందని సంస్థ అధికారులు స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో స్కూటర్ ఆవిష్కరించిన నేపథ్యంలో కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(హెడ్ కమ్యూటర్, ఈవీ బిజినెస్ అండ్ హెడ్ (బ్రాండ్ మీడియా) అనిరుద్ధా హల్దార్ మాట్లాడుతూ..'అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించిన ఈ స్కూటర్‌ను జెన్‌జీ(2000 తర్వాత జన్మించినవారు) యువత ఎంతో ఇష్టపడుతారు. ఈ స్కూటర్ పర్ఫార్మెన్స్, ఫ్యుచరిస్టిక్ డిజైన్‌కు సంబంధించి మెరుగైన అనుభవాన్ని ఇస్తుంది. ఇందులోని టీఎఫ్‌టీ వేరియంట్‌లో స్మార్ట్ ఫీచర్లు ఉన్నాయి. అలెక్సా, స్మార్ట్ వాచ్ అడాప్టబిలిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, ఎస్ఎంఎస్/కాల్ అలర్ట్‌లు వంటివి ఉన్నాయి' అని చెప్పారు.

రైడ్ మోడ్‌లు, భద్రతకు సంబంధించి కూడా ఇందులో జాగ్రత్తలు వహించినట్లు కంపెనీ తెలిపింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..ఇందులో రేస్ మోడ్, స్ట్రీట్ మోడ్ అనే డ్యూయల్ రైడ్ మోడ్స్ ఉన్నాయి. పరిస్థితులుకు తగినట్లు ఏదైనా వాడుకునేందుకు వీలుంటుంది. క్రాష్ అలర్ట్, థెఫ్ట్ హెచ్చరిక, ఎమర్జెన్సీ బ్రేక్ వార్నింగ్, లైవ్ వెహికల్ ట్రాకింగ్, పార్క్ చేసిన ప్రదేశం, సింగిల్ ఛానల్ ఏబీఎస్ వంటి ఫీచర్లు ఉన్నాయని కంపెనీ పేర్కొంది.

## హెర్బలైఫ్ ఇండియాకు సస్టైనబుల్ సప్లై చైన్ అవార్డు లభ్యం




హెర్బలైఫ్ ఇండియా సెప్టెంబర్ 8, 2025న జరిగిన బిగ్‌బాక్స్ ఇండియా 2025 సమ్మిట్‌లో 'సస్టైనబుల్ సప్లై చైన్ అవార్డు' గెలుచుకుంది. ఈ అవార్డు ద్వారా కంపెనీ తన సరఫరా వ్యవస్థలో ప్రామాణికత, పర్యావరణ అనుకూలత, మరియు నైతిక వ్యాపార విధానాల పట్ల చూపిన నిబద్ధతకు గుర్తింపునిచ్చారు. హెర్బలైఫ్ తన ఆపరేషన్లలో ప్రతి దశలో సస్టైనబిలిటీకి ప్రాధాన్యతనిస్తుందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా పేర్కొన్నారు.

బిగ్‌బాక్స్ ఇండియా సమ్మిట్‌లో ఈ-కామర్స్ మరియు రిటైల్ రంగాల నుండి ప్రముఖులు, ఆవిష్కర్తలు మరియు మార్పు దారులు పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో క్విక్ కామర్స్, ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరణ, డైరెక్ట్ టు కస్టమర్ (డి2సి) మోడల్స్, మరియు కొత్త వాణిజ్య అవకాశాలపై చర్చ జరిగింది. హెర్బలైఫ్‌కు లభించిన ఈ అవార్డు, సంస్థ తన రంగంలో పర్యావరణ దృష్టికోణంతో ముందున్న నాయకత్వాన్ని చాటుతుంది.ఈ పురస్కారం హెర్బలైఫ్ ఇండియా యొక్క వ్యాపార విలువలు, సమాజం పట్ల ఉన్న బాధ్యత మరియు ఆరోగ్యవంతమైన, స్థిరమైన భవిష్యత్తు నిర్మాణం పట్ల వారి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. పర్యావరణ అనుకూల సరఫరా గొలుసు పరంగా తాము తీసుకున్న చర్యలు మార్కెట్‌లో ఆదర్శంగా నిలుస్తున్నాయని కంపెనీ భావిస్తోంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్ విడుదల




సామ్‌సంగ్ తాజాగా గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్‌ను విడుదల చేసింది, ఇందులో గెలాక్సీ ట్యాబ్ ఎస్11, ఎస్11 అల్ట్రా మోడల్స్ ఉన్నాయి. కొత్తగా రూపొందించిన ఎస్ పెన్, మెరుగైన డెక్స్ అనుభవం, మరియు శక్తివంతమైన 3ఎన్ఎమ్ ప్రాసెసర్ సహా అనేక సాంకేతిక నూతనతలతో ఇది వస్తోంది. 5.1మిమీ మందంతో ట్యాబ్ ఎస్11 అల్ట్రా ఇప్పటి వరకూ సామ్‌సంగ్ తయారుచేసిన అతిపెద్ద స్లిమ్ ట్యాబ్. వన్ యుఐ 8 ద్వారా ఏఐ ఫీచర్లు వినియోగదారుల ఉత్పాదకతను మరింత పెంచుతున్నాయి.జెమినీ లైవ్, డ్రాయింగ్ అసిస్టు, రైటింగ్ అసిస్టు, సర్కిల్ టు సెర్చ్ వంటి ఫీచర్లు ఉపయోగించి వినియోగదారులు స్క్రీన్ మీదే సహాయాన్ని పొందగలుగుతారు. టాబ్‌తో వచ్చిన కొత్త ఎస్ పెన్ మెరుగైన ఎర్గోనామిక్ డిజైన్‌తో తయారుచేయబడింది.

సామ్‌సంగ్ డెక్స్ ఇప్పుడు మరింత శక్తివంతంగా మారి, డ్యూయల్ స్క్రీన్ మోడ్, కస్టమ్ వర్క్‌స్పేస్‌లను అందిస్తోంది. బుక్ కవర్ కీబోర్డ్‌తో ట్యాబ్‌ను మొబైల్ వర్క్‌స్టేషన్‌గా మార్చుకోవచ్చు.ధరలు ₹74,999 నుండి ప్రారంభమవుతాయి. పలు వేరియంట్లలో వేరువేరు మెమోరీ, స్టోరేజ్ ఎంపికలు ఉన్నాయి.

### భారత పరిశ్రమల ఎదుగుదలకు వ్యూహాత్మక ధర నిర్ణయం కీలకం

భారతదేశపు రూ.750 బిలియన్ల విలువగల ఇండస్ట్రియల్ గూడ్స్ రంగం జిడిపిలో 13% వాటా కలిగి ఉన్నప్పటికీ, ధరల నిర్ణయంలో ఆధునికత లోపిస్తోంది అని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) తాజా నివేదిక వెల్లడించింది. 81 సంస్థలపై నిర్వహించిన సర్వేలో 60% పైగా సంస్థలు ఇప్పటికీ సాంప్రదాయ కాస్ట్-ప్లస్ విధానాలపై ఆధారపడుతున్నాయని, 40% కన్నా తక్కువ కంపెనీలు మాత్రమే డేటా ఆధారిత, కస్టమర్-స్పెసిఫిక్ ధరల విధానాలను అనుసరిస్తున్నాయని తెలిపింది. ప్రపంచ స్థాయిలో పోటీకి అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, ఏఐ ఆధారిత డైనమిక్ ప్రైసింగ్ అనుసరణ అవసరమని, ఇండియన్ కంపెనీలు కూడా వ్యూహాత్మక ధరల విధానాలకు మారాలని బిసిజి పిలుపునిచ్చింది. ఇది లాభదాయకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని నివేదిక సూచిస్తోంది.

### 'స్వస్థ హాత్, స్వస్థ బచ్పన్' ద్వారా హైజీన్ ప్రచారం




ఇల్నెస్ టూ వెల్నెస్ ఫౌండేషన్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పిఇఎఫ్ఐ) సంయుక్తంగా ప్రారంభించిన 'స్వస్థ హాత్, స్వస్థ బచ్పన్' ప్రచారం ద్వారా 100 పాఠశాలల్లో సుమారు 40,000 మంది విద్యార్థులకు చేతులు కడుక్కోవడం వంటి ఆరోగ్యను నేర్పించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. సెప్టెంబర్ 6న ఢిల్లీలో మొదలైన ఈ కార్యక్రమంలో ఇంటరాక్టివ్ సెషన్లు, క్విజ్‌లు, హ్యాండ్వాషింగ్ డెమోలు నిర్వహించబడుతున్నాయి. వేశ్య విధానాలతో పిల్లలకు హైజీన్ పట్ల అవగాహన కల్పించి, దీన్ని వారి నిత్య జీవనశైలి భాగంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం కీలకంగా నిలవనుంది. కార్యక్రమాన్ని సావ్లాన్ బ్రాండ్ మద్దతు ఇస్తోంది.

### ఉజ్జీవన్ బ్యాంక్ లక్ష్యం ₹1 లక్ష కోట్ల లోన్ పుస్తకం

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఆర్థిక సంవత్సరం 30 నాటికి ₹1 లక్ష కోట్ల గ్రాస్ లోన్ పుస్తకాన్ని సాధించేందుకు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించింది. ప్రస్తుతం 46% ఉన్న సెక్యూర్డ్ లోన్స్ వాటాను 65%-70% వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న బ్యాంక్, హౌసింగ్, ఎంఎస్ఎంఈ, వెహికల్, గోల్డ్, అగ్రి లోన్లపై దృష్టి పెడుతోంది. అలాగే, కస్టమర్ బేస్ విస్తరణతో కాసా డిపాజిట్లను 35% వరకు పెంచాలని, బ్రాంచ్ నెట్‌వర్క్‌ను 752 నుంచి 1,150కు విస్తరించాలని ప్రణాళిక. టెక్నాలజీ, ఖర్చు నియంత్రణ, హై ప్రొడక్టివిటీతో ఆర్ఓఏ 1.8%-2.0% మరియు ఆర్ఓఈ 16%-18% సాధించడమే లక్ష్యం. ఆర్థిక సంవత్సరం 17లో ₹7,560 కోట్లతో ప్రారంభమైన లోన్ పుస్తకం, ప్రస్తుతం ₹33,287 కోట్లకు చేరిన నేపథ్యంలో, బ్యాంక్ వృద్ధి పథంలో స్థిరంగా ముందుకు సాగుతోంది.

### లెక్సస్ ఇండియా ధరల తగ్గింపు




బెంగళూరు, 8 సెప్టెంబర్ 2025: లెక్సస్ ఇండియా తన మొత్తం వాహన శ్రేణిపై ధరల తగ్గింపును ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న జీఎస్టీ రేటు కోత ద్వారా వచ్చిన ప్రయోజనాలను పూర్తిగా వినియోగదారులకు అందజేస్తూ, ఈ ధరలు 22 సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వస్తాయి.ఈ తగ్గింపులు ప్రత్యేకంగా ఫెస్టివ్ సీజన్ కు ముందు లగ్జరీ వాహనాలను మరింత అందుబాటులో ఉంచడానికి చేయబడింది. ప్రధానంగా ఎల్ఎక్స్ 500డి మోడల్ ధరలో ₹20.8 లక్షల వరకు తగ్గింపు, ఎల్ఎం350హెచ్ ₹5.77 లక్షలు తగ్గింపు ఉన్నాయి. ఇఎస్ 300హెచ్, ఎన్ఎక్స్ 350హెచ్ వంటి మోడల్స్ పై కూడా తగ్గింపులు లభిస్తాయి.లెక్సస్ ఇండియా అధ్యక్షుడు హికారు ఇకుయుచి మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం తీసుకున్న ఆదాయ పన్ను సంస్కరణలను మనమంతా ఆహ్వానిస్తున్నాం, వినియోగదారులకు మరింత సంతృప్తికరమైన అనుభవాలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### లింక్డిన్ కొత్త ధృవీకరణతో నమ్మకం పెంపు

భారతదేశంలో లింక్డిన్ కొత్త ధృవీకరణ ఫీచర్లు ప్రొఫెషనల్ నమ్మకాన్ని బలోపేతం చేస్తూ, ఆన్‌లైన్ ఉద్యోగాలకు సురక్షిత వాతావరణాన్ని అందిస్తున్నాయి. సంస్థ చిన్న వ్యాపారాల నుండి సీనియర్ నాయకుల వరకు వివిధ స్థాయిలపై ధృవీకరణను పెంచింది. ఈ చర్యల వల్ల ఉద్యోగార్థులు నిజమైన సంస్థలతో మాత్రమే సంప్రదింపులు జరపగలుగుతారు. అదనంగా, పాస్కీ, రెండు దశల ధృవీకరణ వంటి భద్రతా మార్గదర్శకాలు ఆన్‌లైన్ వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి. ఈ చర్యలు ఉద్యోగావకాశాలను వెతకడంలో విశ్వాసాన్ని పెంచుతాయి.

### హైదరాబాద్‌లో టోస్కానో రెస్టారెంట్ కొత్త బ్రాంచ్ ప్రారంభం



హైదరాబాద్‌లో ప్రముఖ ఇటాలియన్ రెస్టారెంట్ టోస్కానో వీఎస్‌డీ టెక్‌పార్క్‌లో తన రెండవ శాఖను ప్రారంభించింది. టోస్కానో తమ ప్రసిద్ధ టస్కన్ శైలీ పిజ్జాలు, పాస్తాలు, డెజర్ట్స్‌తో ఖాతాదారులకు అసలు ఇటాలియన్ రుచులను అందిస్తోంది. చెఫ్ జీన్-మిచెల్ జాస్సెరాండ్ మరియు చెఫ్ గౌతమ్ నేతృత్వంలో ప్రాచీన యూరోపియన్ సాంప్రదాయాలు మరియు స్థానిక సృజనాత్మకత కలగలిపి ప్రత్యేకమైన మెనూ రూపొందించారు. ఆకర్షణీయమైన వాతావరణం, సున్నితమైన వంటకాలు, తాజా మాక్‌టెయిల్స్‌తో టోస్కానో వినోదాన్ని మరియు రుచిని అందిస్తోంది.

### లెండ్‌ఏన్‌క్లబ్ గ్రూప్ 340% లాభాల వృద్ధి



లెండ్‌ఏన్‌క్లబ్ గ్రూప్ ఆర్థిక సంవత్సరం 25లో ₹34 కోట్లు లాభం సాధించి, గత సంవత్సరం నష్టానికి 340% పైగా వృద్ధిని నమోదు చేసింది. గ్రూప్ ఆదాయం 28% పెరిగి ₹236 కోట్లు చేరుకుంది. ఆపరేషనల్ సామర్థ్యాలు మెరుగ్గా, ఖర్చుల నియంత్రణతో ఇబిఐటిడిఏ ₹50 కోట్లుగా 300% పెరిగింది. పి2పి లోనింగ్, లోన్ సర్వీస్ ప్రొవైడర్, టెక్నాలజీ సేవల విభాగాల్లో వ్యాపార విస్తరణ కారణంగా ఈ విజయాన్ని సాధించింది. లెండ్‌ఏన్‌క్లబ్ 3 కోట్ల పైగా వినియోగదారులతో ₹16,000 కోట్లు క్రెడిట్ పంపిణీ చేసింది. భవిష్యత్‌లో డేటా ఆధారిత పరిజ్ఞానం, విస్తృత భాగస్వామ్యాలతో ఆర్థిక సేవల విస్తరణ లక్ష్యం.

### బిఎస్ఏ గోల్డ్ స్టార్: భారత్‌లో తొలి వార్షికోత్సవం




బిఎస్ఏ గోల్డ్ స్టార్ ఇండియాలో ప్రవేశించిన తరువాత ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా, సాహసిక ప్రియులకు ప్రత్యేక ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్ ప్రకటించింది, ఇందులో ఏ రెండు చక్రాల వాహనం మార్చిన వారికి రూ.10,000 వరకు బోనస్ ఇవ్వబడుతుంది. కొనుగోలుకు ప్రత్యేకంగా రూపొందించిన లిమిటెడ్ ఎడిషన్ గోల్డీ కిట్ అందుబాటులో ఉంది, ఇది విండ్షీల్డ్, పిలియన్ బ్యాక్‌రెస్ట్, పాలిష్ చేసిన ఎగ్జాస్ట్ గార్డ్, రియర్ రైల్‌లతో కూడి ఉంటుంది. రూ.15,896 విలువైన ఈ బోనస్ తో పాటు, సెప్టెంబర్ 21క్రితం కొనుగోలు చేసిన వారికి రూ.23,702 వరకు అదనపు ఆఫర్లు లభిస్తాయి. బిఎస్ఏ గోల్డ్ స్టార్ తన శుద్ధమైన బ్రిటిష్ డిజైన్, శక్తివంతమైన 652సీసీ ఇంజిన్, ఆధునిక సాంకేతికతతో ఈ హాలిడే సీజన్‌ను ప్రత్యేకంగా మార్చుతోంది. ఐదు ప్రత్యేక రంగుల్లో అందుబాటులో ఉండే ఈ మోటార్ సైకిల్, క్లాసిక్ మరియు ఆధునికతను కలిపి వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందిస్తోంది.

### టాటా మోటార్స్ కొత్త ఎల్‌పిటి 812 ప్రారంభం



టాటా మోటార్స్ ఇండియాలో కొత్త ఎల్‌పిటి 812 ట్రక్కును ఆవిష్కరించింది, ఇది 5 టన్నుల పెయ్లోడ్ సామర్థ్యం కలిగిన నాలుగు టైర్లు ఉన్న దేశంలో తొలి వాహనం. ఈ ట్రక్కు నగరాల్లో సులభంగా ఉపయోగించదగినది కాగా, ఆరు టైర్ల ట్రక్కు శక్తి, కానీ నాలుగు టైర్ల ట్రక్కు తక్కువ నిర్వహణ ఖర్చులతో రూపొందించబడింది. 125 హెచ్‌పి ఇంజిన్, 360 ఎన్ఎం టార్క్‌తో ఈ వాహనం అధిక ఇంధన సామర్థ్యాన్ని మరియు మృదువైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ట్రక్కులో ఫ్యాక్టరీ ఆర్‌కండీషనింగ్, మెరుగైన బ్రేకింగ్, భారీ రేడియల్ టైర్లు, సౌకర్యవంతమైన సస్పెన్షన్ ఉన్నాయి. 3 సంవత్సరాలు లేదా 3 లక్షల కిలోమీటర్ల వారంటీతో ఫ్లీట్ యజమానులకు దీర్ఘకాల విశ్వసనీయతను కల్పిస్తుంది.

### మహీంద్రా అర్జున్ ట్రాక్టర్లకు 25 ఏళ్ల విజయోత్సవం



మహీంద్రా ట్రాక్టర్స్‌కు చెందిన అర్జున్ సిరీస్ తన 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. 2000లో ప్రారంభమైన ఈ శక్తివంతమైన ట్రాక్టర్ శ్రేణి దేశవ్యాప్తంగా 2.5 లక్షల కంటే ఎక్కువ మంది రైతుల నమ్మకాన్ని గెలుచుకుంది. 60 హెచ్‌పి వరకు శక్తి సామర్థ్యంతో 2డబ్ల్యుడి, 4డబ్ల్యుడి వేరియంట్లలో లభించే ఈ ట్రాక్టర్లు ఎండీఐ మరియు సిఆర్‌డిఇ 4-సిలిండర్ ఇంజిన్లతో నడుస్తూ గొప్ప మైలేజ్, అధిక పిటిఓ పవర్, మరియు టోర్క్ అందిస్తాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా ఐదు వేరియంట్లలో ఈ ట్రాక్టర్లు అందుబాటులో ఉండి, మెరుగైన పనితీరు, 6 ఏళ్ల వారంటీ, ఫైనాన్స్ సదుపాయాలతో రైతులకి విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తున్నాయి.



“డెత్ భయం ఉన్నా సరే సరైన విధంగా పని చేయగలగడం ధైర్యమే.”
- అర్జన్ సింగ్



“మనసును పండించడం మానవ జీవిత లక్ష్యం కావాలి.”
- డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్



“భవిష్యత్తు దానికి ఇవాళే సన్నద్ధమయ్యే వారికి చెందినది.”
- జవహర్లాల్ నెహ్రూ

# రీల్స్ లేవు.. షార్ట్స్ లేవు..



- రోడ్డెక్కిన నేపాల్ యువత
- సోషల్ మీడియా పై నేపాల్ సర్కార్ నిషేధం
- జెన్ జెడ్ పేరుతో ఖాట్మండ్ లో ఆందోళనలు
- యాప్స్ పై నిషేధాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం
- పార్లమెంట్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నం-. భద్రతా బలగాలు కాల్పులు
- 18 మంది మృతి 80 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి.

భూటాన్ : నేపాల్ రాజధాని నగరం ఖాట్మండ్ లో జెన్ జెడ్ పేరుతో యువత సారథ్యంలో భారీ ఆందోళనలు చోటుచేసుకుంటున్నాయి. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రభుత్వంలో అవినీతి, సోషల్ మీడియా యాప్స్ పై నిషేధాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతోంది. మొదట అంతంతా మాత్రంగా మొదలైన ఈ ఉద్యమం నగరాలకు వ్యాపించి.. అనంతరం పార్లమెంట్ సమీపంలో యువత పెద్ద ఎత్తున ఆందోళనకు దిగింది. ఒక్కసారిగా యువత పార్లమెంట్ లోనికి వెళ్లేందుకు ప్రయత్నించింది. భద్రతా బలగాలు కాల్పులు జరిపడంతో 16 మంది యువకులు మృతిచెందగా.. 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి.




వేలాది మంది యువకులు ‘జెన్ జెడ్ విప్లవం’ పేరుతో ఖాట్మండ్ నగర వీధుల్లో నిరసనకు దిగారు. నిషేధిత ప్రాంతాల్లోకి చొచ్చుకుపోయి బారికేడ్లను తొలగించారు. ఘర్షణలు తీవ్రమవడంతో పోలీసులు అనేక చోట్ల కాల్పులకు దిగారు. దీంతో ప్రభుత్వం ఖాట్మండ్ లో కర్ఫ్యూ విధించింది. పార్లమెంట్ ప్రాంతం, ఇతర ముఖ్య ప్రాంతాల్లో ఈ ఆదేశాలు అమలవుతున్నాయి. ఉదయం నుంచి పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. సెప్టెంబర్ 4న నేపాల్ ప్రభుత్వం 26 సోషల్ మీడియా యాప్ లను నిషేధించడం ఈ ఉద్యమానికి దారితీసింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్, యూట్యూబ్ వంటి ప్రధాన యాప్ లు కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో రిజిస్టర్ కానందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇది నియంత్రణ చర్య అని చెబుతుండగా.. ఆందోళనకారులు మాత్రం ఇది విమర్శలను అణచివేసే సెన్సార్‌షిప్ అని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం ఫోన్, ఇంటర్నెట్ బ్లాకౌట్ విధించినా, జెన్ జెడ్ యాక్టివిస్టులు టిక్‌టాక్, రెడ్డిట్ వంటి ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి యువతకు ఒక తాటిపైకి వచ్చారు. వేలాది మంది ఆందోళనకారులు స్లోగన్ లు చేస్తూ మైతిఘర్ మండల్ నుంచి పార్లమెంట్ వైపు ఆందోళనకు దిగ్గా. పార్లమెంట్ సమీపంలో పోలీసులు అడ్డంకులు ఏర్పాటు చేసినా.. ఆగ్రహావేశంతో ఆందోళనకారులు వాటిని ధ్వంసం చేశారు. పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ కానన్లు ప్రయోగించారు. కొందరు ఆందోళనకారులు పార్లమెంట్ కాంపౌండ్‌లోకి చొచ్చుకుపోయారు.

నేపాల్ లో ఈ ఆందోళనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. టియర్ గ్యాస్ కానిస్టర్లు గాలిలో ఎగురుతున్న దృశ్యాలు, ఆందోళనకారుల చేతుల్లో కర్రలు, వాటర్ బాటిల్స్ విసురుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. విశ్లేషకుల మాటల్లో.. ఈ ‘జెన్ జెడ్ విప్లవం’ అవినీతి, ఆర్థిక అసమానతలపై కురిస్తున్న ఆగ్రహానికి ప్రతీక. సోషల్ మీడియా యాప్ ల నిషేధం ఈ అగ్నికి చివరి స్పార్క్ అయింది. డిజిటల్ సావీ యువత ఆన్‌లైన్ నుంచి వీధుల్లోకి వచ్చి, ధైర్యసాహసాలతో ప్రదర్శనలు చేస్తోంది.

మరోవైపు, ప్రధాని కెపి శర్మ ఓలి సోషల్ మీడియా యాప్స్ నిషేధాన్ని సమర్థించారు. ‘దేశాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నీ సహించం’ అని అన్నారు. రూలింగ్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అహంకారాలకు వ్యతిరేకంగా పార్టీ నిలబడుతుందని చెప్పారు. ‘దేశ స్వాతంత్ర్యం కొందరి ఉద్యోగాల కన్నా గొప్పది. చట్టాలు, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం, జాతీయ గౌరవాన్ని అవమానించడం ఎలా సమ్మతమవుతుంది’ అని ప్రశ్నించారు.





# జీఎస్టీ 2.0.. స్వదేశీ అని గర్వంగా చెప్పండి

**ఎంపీలకు ప్రధాని మోడీ సూచన - సంస్కరణలను మేక్ ఇన్ ఇండియా లోనే భాగం**
**అవగాహన కల్పించేలా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండని పిలుపు**
**20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు**
**హస్తకళాకారులు, చిన్న పరిశ్రమలు పాల్గొనేలా స్వదేశీ ప్రదర్శనలు, జాతరలు పెట్టాలి**



న్యూఢిల్లీః జీఎస్టీ 2.0 పేరిట తెచ్చిన సంస్కరణలను మేక్ ఇన్ ఇండియా ప్రచారంలో భాగంగానే పరిగణించాలని.. వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ల డంతో పాటు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్డీయే ఎంపీలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సోమవారం ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన.. ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. జీఎస్టి 2.0 సంస్కరణల గురించి ప్రజల్లో అవగాహన పెంచే దుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రతి ఎంపీ తమ నియోజకవర్గంలో 20 నుంచి 30 సమావేశాలు నిర్వహించాలి. స్థానిక వ్యాపారులు, దుకాణదారులకు జీఎస్టి 2.0 ప్రయోజనాలు వివరించాలి. అన్నారు. నవరాత్రి నుంచి దీపావళి మధ్య.. స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం స్థానిక హస్తకళాకారులు, చిన్న పరిశ్రమలు పాల్గొనే స్వదేశీ ప్రదర్శనలు, జాతరలు నిర్వహించాలి. గర్వంగా చెప్పండి.. ఇది స్వదేశీ అనే నినాదంతో అన్ని రంగాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహించాలని సూచించారు. అదే సమయంలో పంజాబ్ సహా దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వరదలు కారణంగా ఎన్డీయే ఎంపీల విందు కార్యక్రమాన్ని ఆయన వాయిదా వేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, నేను ఉత్సవ విందు ఎలా నిర్వహించగలను? అని అన్నారాయన. ప్రజలపై పన్ను భారం తగ్గించడంతో పాటు భారత ఎకానమీకి బూస్ట్ ఇస్తుందని భావిస్తోంది. జీఎస్టీ 2.0 అనేది భారత ప్రభుత్వం తీసుకొచ్చిన తాజా పన్ను సంస్కరణ. ఇది 2025 సెప్టెంబర్ 22 నుండి అమలులోకి రానుంది. 2017లో ప్రారంభమైన జీఎస్టీ వ్యవస్థకు పెద్ద మార్పుగా భావించబడుతోంది.జీఎస్టీ 2.0 లక్ష్యాల్లో ప్రధానమైంది సాధారణీకరణ. పన్ను స్లాబ్స్ తగ్గించడం ద్వారా వ్యాపారులకు సులభతరం అవుతుంది. అవసరమైన వస్తువులపై పన్ను తగ్గింపుతో పాటు ఆర్థిక వృద్ధికి తోడ్పాటు, తద్వారా వినియోగం పెరగడం ద్వారా జీడిపి వృద్ధి చెందుతుంది. పన్ను వ్యవస్థలో స్పష్టత, పారదర్శకత కారణంగా.. వివాదాలు, విమర్శలు తొలగిపోతాయనే ఆలోచనతోనూ ఎన్డీయే ప్రభుత్వం ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా రె’డీ’



- ఉపరాష్ట్రపతి పదవికి జగ్దీప్ ధన?డ్ రాజీనామా తో అనివార్య ఎన్నిక
- ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు
- తొలి ఓటు వేయనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- సాయంత్రానికి ఫలితం వెలువడే అవకాశం

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. ఈ ఎన్నికకు దూరంగా ఉంటామని ఇప్పటికే బీఆర్ఎస్, బీజేడీలు ప్రకటించాయి.

**రాధాకృష్ణన్ా వెసర్స్ సుదర్శన్ా:** జగదీప్ ధన?డ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి స్థానాన్ని భర్తీ చేసేందుకు మంగళవారం జరిగే పోలింగ్కు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం జరగనున్న ఈ ఎన్నికలో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఓటింగ్ను ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి. ఈ ఎన్నికలో ప్రధాని తొలి ఓటు వేయనున్నట్లు తెలిపాయి. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం 6 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఫలితాలను ప్రకటించనున్నారు. రాజ్యసభ, లోక్సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

**అభ్యర్థుల బలాబలాలు :** ఎలక్టోరల్ కాలేజీ విషయానికి వస్తే, లోక్సభలో 542 మంది సభ్యులు, రాజ్యసభలో 239 మంది సభ్యులు కలిసి మొత్తం 781 మంది ఉన్నారు. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. మెజార్టీ మార్కు 391 కాగా, అధికార ఎన్డీఏ కూటమికి ఇప్పటి వరకు 425 సభ్యుల బలముంది. 11 మంది సభ్యులున్న వైసీపీ పార్టీ ఎన్డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంతో మెజార్టీ పెరిగింది. దీంతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపు ఖాయంగానే కనిపిస్తోంది. అటు విపక్షాల ఇండియా కూటమికి 324 మంది బలముంది. కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా విపక్ష అభ్యర్థి విజయానికి దూరంగానే కనిపిస్తుంది.

**ఎన్నికకు దూరంగా బీఆర్ఎస్, బీజేడీ :** మరో వైపు ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్తో పాటు బిజు జనతాదళ్ (బీజేడీ) ప్రకటించాయి. దీంతో బీఆర్ఎస్ నలుగురు, బీజేడీ ఏడుగురు సభ్యులు ఓటింగ్లో పాల్గొనే అవకాశం లేదు. శిరోమణి అకాలీదళ్, జోరమ్ పీపుల్స్ మూమెంట్ -మిజోరం లాంటి పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పది మంది ఎంపీలు ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించినప్పటికీ, ఎంపీ స్వాతి మాలివాల్కు ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గు చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది.

**మాక్ డ్రిల్ :** మరోవైపు ఎన్నిక ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎన్డీఏ, ఇండియా కూటమిలు తమ ఎంపీలతో వేర్వేలు సమావేశాలు నిర్వహించాయి. సంవిధాన్ సదన్లోని సెంట్రల్ హాల్లో తమ ఎంపీలతో భేటీ నిర్వహించి ఈ ఎన్నికలో ఓటు వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను సభ్యులకు ఇండియా కూటమి వివరించింది. సమావేశం అనంతరం వారికి మాక్ పోల్ నిర్వహించారు. తమ కూటమి బలంగా ఉందని ప్రతిపక్షాలు పూర్తిగా ఐక్యంగా ఉన్నాయని విపక్ష ఎంపీలు అన్నారు. మెజార్టీ మార్జిన్ తక్కువగా ఉందని, అందువల్ల తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పుడు ఓటింగ్ జరిగే అవకాశం లేకుండా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.

**పార్టీలకు అతీతంగా!** పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. వంద శాతం ఈ ఎన్నికల్లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేసిన ఆయన, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరూ దేశం పట్ల మాత్రమే ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

**తొలి ఓటు మోడీదే :** ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు.

**ఎన్డీయే ఎంపీలకు మోదీ డిన్నర్ :**
మరి కొద్ది గంటల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి 8 గంటలకు డిన్నర్ ఇస్తున్నారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజు జగ్దీప్ ధన?డ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మధ్య ముఖాముఖీ పోరు నెలకొంది. ఉభయసభల్లోని ఎంపీలు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 64, 68 అధికరణలోని నిబంధనల కింద ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నోటిఫై చేసింది. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరగనుంది.

# గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్‌తో పర్యావరణం నాశనం

**ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కాంగ్రెస్ నేత సోనియా గాంధీ వ్యాసం**
**జాతీయస్థాయిలో చర్చనీయాంశమైన వైనం**
**ప్రాజెక్టును ఒక “పెద్ద పర్యావరణ విపత్తు”గా అభివర్ణించిన సోనియా**



న్యూఢిల్లీ : భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్టు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ పర్యావరణాన్ని మాత్రమే కాకుండా, స్థానిక ఆదివాసీల హక్కులను కూడా తీవ్రంగా ప్రమాదంలోకి నెట్టేస్తోందని ఆమె హెచ్చరించారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ఆమె రాసిన వ్యాసం ప్రస్తుతం జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది. సోనియా గాంధీ ఈ ప్రాజెక్టును ఒక “పెద్ద పర్యావరణ విపత్తు”గా అభివర్ణించారు. రూ. 2.72 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్ వల్ల గ్రేట్ నికోబార్ దీవిలో నివసించే షోంపెన్, నికోబారీస్ వంటి ఆదిమ తెగల జీవన శైలి పూర్తిగా నాశనం అవుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇవే మన దేశ అత్యంత సంక్లిష్టమైన, అరుదైన జీవవైవిధ్యం కలిగిన ప్రాంతాలు. ఇవి కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది అని సోనియా స్పష్టం చేశారు.

**ప్రజల మనస్సాక్షి మౌనంగా ఉండకూడదు :** ఆదివాసీలను వారి భూముల నుంచి బలవంతంగా వేరు చేయడం, పర్యావరణాన్ని నాశనం చేయడం న్యాయమైనదా? అంటూ ఆమె ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల 8.5 లక్షల చెట్లు తొలగించాల్సి వస్తుందని అధికార లెక్కలు చెబుతున్నా, స్వతంత్ర వర్గాల అంచనాల ప్రకారం ఇది 32 లక్షల నుంచి 58 లక్షల చెట్ల వరకు ఉండవచ్చని సోనియా పేర్కొన్నారు. ఈ దెబ్బ తట్టుకోలేనిది. హర్యానాలో మొక్కలు నాటి పరిహారం ఇస్తామనడం హాస్యాస్పదం అని ఆమె విమర్శించారు.

**రాజ్యాంగబద్ధమైన ప్రక్రియల్ని పాటించలేదన్న ఆరోపణలు :** ప్రాజెక్ట్ అభివృద్ధి ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా తీసుకోవలసిన అనుమతులు, సంప్రదింపులు పూర్తిగా విస్మరించిందని సోనియా ఆరోపించారు. షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ను సంప్రదించకపోవడమే కాక, గ్రేట్ నికోబార్ గిరిజన మండలి అభ్యర్థనలను కూడా పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. భూసేకరణ చట్టం-2013 కింద సామాజిక ప్రభావ అంచనాలో స్థానిక తెగలు భాగస్వాములుగా ఉండాల్సి ఉన్నప్పటికీ, షోంపెన్, నికోబారీస్ తెగలను పూర్తిగా పక్కన పెట్టారని ఆమె మండిప డ్డారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు, సమాజ న్యాయానికి వ్యతిరేకంగా ఉన్న చర్య అని పేర్కొన్నారు.

**భూకంపాల ముప్పు ఉన్న ప్రాంతంలో భారీ నిర్మాణాలు ప్రమాదకరం :** ఈ ప్రాజెక్టు భాగంగా నిర్మించబోయే ట్రాన్షిప్మెంట్ పోర్టు, అంతర్జాతీయ విమానాశ్రయం, టౌన్షిప్, పవర్ ప్లాంట్ వంటివి తీవ్రంగా పర్యావరణాన్ని ప్రభావితం చేస్తాయని, భూకంప ముప్పు ఎక్కువగా ఉన్న జోన్ 5 ప్రాంతంలో ఇవి చాలా ప్రమాదకరమని సోనియా హెచ్చరించారు. తాబేళ్లు గుడ్లు పెట్టే సున్నితమైన తీర ప్రాంతంలో పోర్టు నిర్మించడం ప్రకృతికి నేరంగా భావించాలన్నారు.

**భవిష్యత్ తరాల కోసం బాధ్యత తీసుకోవాలి :** ఇలాంటి అన్యాయానికి దేశ ప్రజలంతా గళం విప్పాలి. ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో మన దేశ పర్యావరణ భద్రతపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. అందువల్ల భవిష్యత్ తరాల కోసం ఈ అరుదైన జీవవైవిధ్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఆమె తన వ్యాసంలో పేర్కొన్నారు.

# మల్లెపూలు తీసుకెళ్లినందుకు జరిమానా

- మలయాళ నటి నవ్య నాయర్ కు చేదు అనుభవం
- రూ.1.14 లక్షల జరిమానా విధించిన విమానాశ్రయ అధికారులు
- ఆస్ట్రేలియాలో పలు వస్తువులకు నో ఎంట్రీ అని ప్రకటన
- జరిమానాతో పాటు ఒక్కోసారి జైలు శిక్ష విధించే అవకాశం

న్యూఢిల్లీ: మల్లెపూలు తీసుకెళ్లినందుకు మలయాళ నటి నవ్య నాయర్ కు ఆస్ట్రేలియా లోని విమానాశ్రయ అధికారులు రూ.1.14 లక్షల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అయితే అక్కడ పాటించే కఠినమైన నిబంధనల మేరకు కేవలం మల్లెపూలు మాత్రమే కాదు.. మనం వినియోగించే అనేక వస్తువులు, పదార్థాలపై ఆస్ట్రేలియాలో నిషేధం ఉన్నట్లు తెలుస్తోంది. వాటిని తీసుకువెళ్లిన వారికి జరిమానాతో పాటు ఒక్కోసారి జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉందట.

**ఆస్ట్రేలియాలో నిషేధిత వస్తువులు, పదార్థాలు** తాజా లేదా ఎండిన పువ్వులు, పండ్లు, కూరగాయలు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ముడి గింజలు, విత్తనాలు, పాల ఉత్పత్తులు, బర్ఫీ, రసమలై, రసగుల్లా, దూద్పేడ, గులాబ్ జామున్, మైసూర్ పాక్ వంటి స్వీట్లు, బియ్యం, టీ, తేనె , ఇంట్లో తయారుచేసిన ఆహారం, పెంపుడు జంతువుల ఆహారం, పక్షులు, జంతువుల ఈకలు, ఎముకలు, చర్మంతో చేసిన జాకెట్లు, బ్యాగులు, దుప్పట్లు, మూలికలు,

**ఈ వస్తువులను తీసుకువస్తే?** తమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఆస్ట్రేలియా (%ూాబర్‌తీుశ్రీఖు%) అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. విదేశీ ప్రయాణికులు నిషేధిత వస్తువులను తీసుకువస్తే.. వాటిని స్వాధీనం చేసుకున్న వెంటనే ధ్వంసం చేసి.. ఆ ప్రయాణికులకు జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తారు. ఒకవేళ అవి తీవ్రమైన ఉల్లంఘనలైతే ప్రయాణికుల వీసాలను సైతం రద్దు చేసే అవకాశం ఉంటుంది. అయితే ఆస్ట్రేలియాకు వెళ్లేవారు తీసుకువెళ్తున్న ఆహార పదార్థాలు, వస్తువులకు సంబంధించిన వివరాలను ముందుగానే అక్కడి అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఒకవేళ అవి నిషేధిత జాబితాలో ఉంటే విమానాశ్రయం అధి కారులు వాటిని జప్తు చేస్తారు. ఎటువంటి జరిమానా విధించరు. అలాకాకుండా దొంగచాటుగా లేదంటే తెలియకుండా నిషేధిత వస్తువులను తీసుకెళ్తే మాత్రం తగిన



పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

**నిషేధం ఎందుకంటే?** కొన్నిరకాల ఆహార పదార్థాలు, వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండడం, ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటువంటి నిబంధనలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా ఆస్ట్రేలియా పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది.

# ఆధార్‌ను ఐడీ ప్రూఫ్‌గా వాడొచ్చు

- ఎన్నికల కమిషన్ కు సుప్రీం కోర్టు ఆదేశాలు
- బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణ పై ధర్మాసనం మార్గదర్శకాలు

న్యూఢిల్లీ : బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణ లో ఆధార్ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్కు మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే అదే సమయంలో ఆధార్ పౌరసత్వానికి మాత్రం ధ్రువీకరణ కాదని పేర్కొంది. అక్రమ వలసదారుల సమస్య దృష్ట్యా.. అవసరమైన వేళ ఎన్నికల కమిషన్ సదరు ఆధార్ సరైనదేనా అనేది తనిఖీ చేయవచ్చని వెల్లడించింది రాష్ట్రీయ జనతాదళ్ , ఏఐఎంఐఎం ఇతర పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల ధర్మాసనానికి తమ వాదనలు వినిపించాయి. దీనికి సంబంధించి నేడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జాబితాలో చేర్చడానికి లేదా



తొలగించడానికి ఆధార్ను కూడా కమిషన్ ప్రకటించిన ధ్రువీకరణ పత్రాల జాబితాలో 12వ పత్రంగా పరిగణించాలని పేర్కొంది. ఇది 1950 నాటికి ప్రజాప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా తీసుకొన్న నిర్ణయమని తెలిపింది. ఇప్పటికే ఈ జాబితాలో పాస్పోర్టు బర్త్ సర్టిఫికెట్ వంటి 11 పత్రాలను ఐడీ ప్రూఫ్లుగా ఈసీ స్వీకరిస్తోంది. తమ ఆదేశాలు ప్రజలకు తెలిసేలా ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో ప్రదర్శించాలని దాని న్యాయవాది ద్వివేదికి సూచించింది.

అంతకు ముందు రాకేష్ ద్వివేది తన వాదనలు వినిపిస్తూ ఈసీఐ ఆధార్ను ప్రూఫ్గా స్వీకరించడానికి అంగీకరించినా.. పిటిషనర్లు దానిని 12వ గుర్తింపు పత్రంగా చేర్చమని కోరడం దేనికని ప్రశ్నించారు. పౌరసత్వ ధ్రువీకరణ విషయంలో పాస్పోర్టుకు ఉన్న విలువ ఆధార్కు లేదని చెప్పారు. అలాంటప్పుడు దానిని ఆ జాబితాలో ఎలా చేరుస్తామని చెప్పారు.

# జెరూసలెంలో ఉగ్రదాడి..

- ఐదుగురి మృతి
- పోలీసులు,భద్రతా దళాలు విస్తృత దర్యాప్తు

జెరూసలెంః ఇజ్రాయెల్ రాజధాని జెరూసలెం నగరం లోని రామోట్ ప్రాంతంలో దారుణమైన దాడి చోటు చేసుకుంది. పట్నపగలు కాల్పుల కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా, 15 మంది గాయపడ్డారు.గాయపడిన వారి లో ఏడుగురి పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ దాడికి హమాస్ బాధ్యత వహించింది.దాడి అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్‌నెతన్యాహు అత్యవసర భద్రతా సమా వేశాన్ని నిర్వహించినట్లు వివిధ మీడియా నివేదికలు వెల్లడించాయి.జెరూసలెం రామోట్ ప్రాంతంలోని ఒక బస్ స్టాప్ వద్ద మధ్యాహ్నం ఇద్దరు దుండగులు ఒక బస్సు ఎక్కి కాల్పులు ప్రారంభించారు.భద్రతా దళాలు త్వరితగతిన స్పందించి ఇద్దరినీ అక్కడిక క్కడే హతమార్చాయి. ఈ దుండగులు వెస్ట్ బ్యాంక్కు చెందిన పాలస్తీని యన్లు అని భద్రతా అధికారులు నిర్ధారించారు. పోలీసులు ఈఘటనపై విస్తృతంగా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. జెరూసలెంలో జరిగిన ఈ దాడిని హమాస్ సంస్థ ప్రశంసించింది.హమాస్ నాయకత్వం ఈ దాడిని వీరోచిత ఆపరేషన్ గా పేర్కొంది.“ఈదాడి మన ప్రజలపై జరిగిన విధ్వంసక యుద్ధానికి ప్రత్యుత్తరం”అని హమాస్ ఒక ప్రకటనలో పేర్కొంది.2024 అక్టోబర్ నెలలో జరిగిన దాడి తర్వాత ఇది ఇజ్రాయెల్ లో జరిగిన అతిపెద్ద కాల్పుల సంఘటనగా నిలిచింది.గత సంవత్సరం కూడా వెస్ట్ బ్యాంక్కు చెందిన రెండు పాలస్తీనియన్లు టెల్ అవీవ్ రైల్వే స్టేషన్ పై కాల్పులు జరిపి 7గురిని హత్య చేశారు. ఆ దాడికి కూడా హమాస్ బాధ్యత వహించింది.రామోట్ జంక్షన్ కాల్పులపై పోలీసులు,భద్రతా దళాలు విస్తృత దర్యాప్తు



చేపట్టాయి.దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు హై అలర్ట్ లో కొనసాగుతున్నాయి. కాల్పుల తర్వాత ఇజ్రాయెల్ సైన్యం వెస్ట్ బ్యాంక్లోని రామల్లా,పరిసర ప్రాంతాలలోని అనేక పాలస్తీనా గ్రామాల్లో గస్తీని పెంచింది.తాజా సమాచారం ప్రకారం,దాడికి పాల్పడ్డ వారు ఈ గ్రామాల నుంచి జెరూసలేం చేరినట్టు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి.ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటమార్ బెన్ గ్విర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
9 సెప్టెంబరు 2025






"మొక్కపెట్టి మూసుకున్న చేతితో శకం చేయలేరు."
- ఇందిరా గాంధీ



"కలలు ఆలోచనల్లోకి మారతాయి, ఆలోచనలు చర్యలకు దారితీస్తాయి."
- నరేంద్ర మోడీ



"మీరు రచయిత ఎందుకంటే మీరు వ్రాస్తారు."
- అటల్ బిహారీ వాజ్పేయి

# నవీన్, రమాదేవిలకు అవార్డు

**● ఈనెల 13న రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం**
**● పొన్నం సత్తయ్య జీవితసాపల్య పురస్కారం అందించనున్న మంత్రి పొన్నం**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏటా రచయితలకు, కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య జీవితసాపల్య పురస్కారాలకు ఈ ఏడాది సాహిత్యం విభాగంలో ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కళారంగంలో అంతడుపల రమాదేవి లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపిక కమిటీ కన్వీనర్ డా.పొన్నం రవిచంద్ర సారధ్యంలో జ్యూరీ కమిటీలో సీనియర్ పాత్రికేయులు కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ,సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ , రచయిత్రి అయినంపూడి శ్రీ లక్ష్మీ సభ్యులుగా ఉన్న కమిటీ ఈ వార్డులను ఎంపిక చేసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎంపిక పత్రాన్ని అందచేసారు. గత మూడు సంవత్సరాలు ఈ అవార్డులను సాహిత్య విభాగంలో నాళేశ్వరం శంకరం, నలిమెలా భాస్కర్, చంద్రబోస్ లు అందుకోగా కళాకారుల విభాగంలో ఒగ్గు ధర్మయ్య, కామ్రేడ్ విమలక్క, బలగం ఫేమ్ కొమురమ్మ అందుకున్నారు.

లఈ సంవత్సరం కమిటీ పలువురు రచయితలు , కళాకారుల పేర్లను పరిశీలించి అంపశయ్య నవీన్, అంతడుపుల రమాదేవి పేర్లను ఎంపిక చేశారు. కాగా.. నవీన్ రచనలు నిజాయితీ, సామాజిక చైతన్యం ,వ్యక్తిగత మానసిక స్థితులకు ప్రతిబింబంగా నిలుస్తాయి. వీరి రచనలు ఎక్కువగా వస్తూ ఆధారిత , విప్లవాత్మక మనో వైజ్ఞానిక కోణంలో ఉంటాయి. తెలుగు నవలా జానర్ లో సైకలాజికల్ రియలిజం తీసుకొచ్చిన రచయితల్లో అగ్రగణ్యుడు. అలాగే..అంతడుపుల రమాదేవి తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ,తెలంగాణ అస్తిత్వ గానాలతో తనదైన స్వరాలతో దశాబ్దల కాలం



నుండి ఎన్నో భక్తిగీతాలు తెలంగాణ జానపద పాటల తో ఉత్తేజపరుస్తున్న కళాకారిణి ప్రజా గాయని అంతడుపుల రమాదేవి.

పొన్నం సత్తయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు. అవార్డు గ్రహీతలకు రూ.51 వేల నగదుతో పాటు మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందించడం జరుగుతుంది.

# సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధిపై

**● తెలంగాణ ప్రభుత్వానికి టీ-చిప్ రోడ్మ్యాప్ సమర్పణ**
**● టీ-చిప్ నివేదిక తెలంగాణ సెమీకండక్టర్ విజన్లో మైలురాయి**
**రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రశంస**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ సెమీకండక్టర్ విప్లవానికి తెలంగాణను లాంచ్ప్యాడ్గా నిలబెట్టే దిశగా, టీ-చిప్ (టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రాం) చైర్మన్ ఎండి సందీప్ కుమార్ మక్తాలా , తెలంగాణ ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి సోమవారం నాడు తెలంగాణ సచివాలయంలో సమగ్ర సెమీకండక్టర్ డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ( డీపీఆర్ ) సమర్పించారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ మేరకు ఈ నివేదికను అభినందిస్తూ తెలంగాణను సెమీకండక్టర్ హబ్గా తీర్చిదిద్దే లక్ష్యంలో ఇది ఒక చారిత్రాత్మక ముందడుగు అని ప్రశంసించారు. టీ-చిప్ బృందం ఇటీవల తైవాన్, హాంకాంగ్ పర్యటనలో సేకరించిన కీలక వివరాలతో ఈ డీపీఆర్ సిద్ధమైంది. ఈ సందర్భంగా బృందం టీఎస్ఎంసీ, ఊఆర్ఎం, సెనాప్సెస్, ఫారడే టెక్నాలజీ, పీయూఎఫ్ సెక్యూరిటీ, పీయూఎఫ్ అకాడమి, జీయూఎస్ టెక్నాలజీ, లైట్ మ్యాక్స్ , సూపర్ మైక్రో , నేషనల్ యాంగ్ మింగ్ చియావో టంగ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ అగ్ర సంస్థలతో పాటు టీఏఐ ఆర్ఓఎస్ (తైవాన్ ఆటోమేషన్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోట్ షో లో కూడా పాల్గొంది.ఈ పర్యటన ద్వారా చిప్ డిజైన్, సెక్యూర్ ఆర్కిటెక్చర్స్, మాన్యుఫాక్చరింగ్ మోడల్స్, పారిశ్రామిక వినియోగాలపై విలువైన అవగాహన పొందింది. డీపీఆర్ లో సూచించిన నాలుగు స్తంభాల వ్యూహం టాలెంట్ డెవలప్మెంట్ – 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఏర్పడే 1.5 మిలియన్ సెమీకండక్టర్ నిపుణుల కొరతను దృష్టిలో పెట్టుకుని, భారత్లో అవసరమయ్యే 85,000 నిపుణులను తీర్చేందుకు 1,000 ప్రొఫెసర్లు, 10,000 విద్యార్థులకు శిక్షణ. డిజైన్ – ఏఆర్ఎం వంటి గ్లోబల్ నేతృత్వ సంస్థల భాగస్వామ్యంతో డిజైన్ హబ్లు, ఆధునిక ఈడీఏ టూల్స్, ఐపీ ఐపీ లైబ్రరీల ఏర్పాట్లు. 3. మాన్యుఫాక్చరింగ్ – టీఎస్ఎంసీ, ఫారడే మోడల్స్ మోడల్స్ ప్రేరణతో పీయూఎఫ్ సెక్యూర్ ఫ్రేమ్వర్క్ అనుసరణ తదితర అంశాలను వివరించి సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి విజన్, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో తెలంగాణను భారత్ సెమీకండక్టర్ విప్లవానికి లాంచ్ప్యాడ్గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తెలంగాణ మోడల్ గ్లోబల్ రిప్లికేషన్కి అనుకూలంగా ఉండి, యూఏఈ మలేషియా, ఆసియా మరియు మిడిల్ ఈస్ట్ దేశాలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# నేత్రదానానికి టీజీఎస్ఆర్టీసీ తోడ్పాటు

**● ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా కార్నియాల తరలింపు ● సరోజిని దేవి కంటి ఆసుపత్రితో టీజీఎస్ఆర్టీసీ ఒప్పందం**




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: సామాజిక బాధ్యతలో భాగంగా నేత్రదానానికి టీజీఎస్ఆర్టీసీ తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన నేత్రాలను ఉచితంగా తమ బస్సుల్లో హైదరాబాద్కు తరలించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే 'నెట్వర్క్ టు సైట్' పేరుతో సరోజిని దేవి కంటి ఆసుపత్రితో టీజీఎస్ఆర్టీసీ ఒక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ మెహిదిపట్నంలోని సరోజిని దేవి కంటి ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒప్పంద పత్రాలపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్.. ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియాలను ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా హైదరాబాద్కు పంపిస్తారు. సేకరించిన కార్నియాలను ఐస్ బాక్సో భద్రపరిచి ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందజేస్తారు. వాటిని తమ బస్సుల్లో హైదరాబాద్కు ఆర్టీసీ డ్రైవర్లు తీసుకువస్తారు. బస్సులు హైదరాబాద్ చేరుకోగానే సరోజిని కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి వాటిని తీసుకుని ఐ బ్యాంక్లో భద్రపరుస్తారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. పవిత్రమైన ఈ దాతృత్వ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. 'నెట్వర్క్ టు సైట్' పై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

మృతి చెందాక అత్యంత విలువైన అవయవాలను మట్టిపాలు చేసేకన్నా అంధత్వంతో లోకాన్ని చూడలేని వారికి చూపునీయడం గొప్పకార్యమని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రతి ఏటా 3 లక్షలకు పైగా మంది నేత్రాల కోసం ఎదురుచూస్తుంటే.. కేవలం 18 వేల మార్పిడిలు మాత్రమే జరుగుతున్నాయని గుర్తుచేశారు. మరణాంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని మాట్లాడుతూ.. ఉచితంగా కార్నియాలను బస్సుల్లో ఉచితంగా తరలించేందుకు ముందుకువచ్చిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా కార్నియాలను సరోజిని కంటి ఆసుపత్రికి తీసుకువచ్చి రోగులకు అమర్చుతామని ఆమె చెప్పారు.

**నేత్రదాన ప్రతిజ్ఞ చేసిన సజ్జనర్**

ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదినికి అందజేశారు.

అంతకుముందు నేత్రదానంలో కీలకపాత్ర పోషిస్తోన్న జీవన్దాన్ కోఆర్డినేటర్లు రియాజుద్దీన్, విశ్వరలింగం, అరుణ, శ్రీలతలను సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు కార్నియాలను తరలించే ఐస్ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు, ఎన్పీసీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతి, ప్రభుత్వ ఆసుపత్రి సిద్దిపేట సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఎందుకీ దౌర్భాగ్యం

**● విద్యార్థులను ఎలుకలు కొరకడమా ● సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి ● విద్యా వ్యవస్థను పరిష్టం చేయాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణలో విద్యా వ్యవస్థను పరిష్టం చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట గురుకుల విద్యార్థుల సమస్యలు రోడ్డున పడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో నూతన విద్యా విధానం కావాలని ప్రకటించాడాన్ని స్వాగతిస్తున్నామని ఆ దిశగా ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఒక వైపు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాలు ఉండటం వల్ల బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నిత్యం బీసీల సమస్యలపై ప్రభుత్వానికి పలు సూచనలు ఇస్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పెరుగుతున్న విద్యార్థులకనుగుణంగా గురుకుల పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వనపర్తి జిల్లా గోపాలపేట మండల పరిధిలోని బుద్దారంగండిలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏడుగురు విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటన బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అని, ఆ దిశగా సర్కార్ అడుగులు వేయాలని, లేని పక్షంలో ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బలమైన ఉద్యమాన్ని చేపడతామని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి

**● దసరా లోపు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి ● భువనగిరిలో లక్ష మందితో బీసీల రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తాం ● బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీనే మొదటి ముద్దాయి ● ఒకరిద్దరు వ్యక్తులకు పదవులు కాదు, 42% రిజర్వేషన్లు పెంచి బీసీ వ్యవస్థకు మేలు చేయాలి ● బీసీ కులాల చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దసరా పండుగ లోపు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే పండుగ తర్వాత లో లక్షలాది మందితో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు . బీసీ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి కుల సంఘాల మీడియా సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, గత 22 నెలలుగా బీసీలు రిజర్వేషన్లు పెంచాలని పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని, బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అంటుంటే ఇంకొక వైపు ను బూచిగా చూపిస్తూ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రిజర్వేషన్లు పెంచకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు మద్దతు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలు వాటి ఆమోదం కోసం చివరి వరకు కృషి చేయడం లేదని రాజకీయ ఎజెండా తోని పని చేస్తున్నారే తప్ప బీసీ రిజర్వేషన్లపై ఏ రాజకీయ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆయన మండిపడ్డారు

రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిసి బిల్లు రాష్ట్రపతి భవన్ లో మూలుగుతుందని ఆర్డినెన్స్ బిల్లు అంటిపెట్టుకొని ఉన్నదని చివరికి మొన్న జరిగిన అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టం కూడా వారం రోజులు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర గవర్నర్ చట్టాన్ని ఆమోదించడం లేదని ఆయన అన్నారు, బిజెపి పెద్దలే అటు రాష్ట్రపతి భవన్ ను ఇటు రాజభవన్ ను బీసీ రిజర్వేషన్లను ఆయన తీవ్రంగా మండిపడ్డారు . బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఇప్పటివరకు రాజకీయ పార్టీలను నేటి వరకు గదుమ పట్టుకుని అడిగామని, ఎవరిని దేహి అని అడిగేది లేదని నిలదీయడాని దసరా తర్వాత పోరాటాలకు పురిటి గడ్డ అయినా భువనగిరిలో లక్షల మందితో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహించి బీసీల రాజకీయ శక్తిని ప్రదర్శించి బీసీలు రాజకీయ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న రాజకీయంగా పార్టీలను భూస్థాపితం చేస్తామని ఆయనే హెచ్చరించారు.

బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్లి బీసీ రిజర్వేషన్లపై తమ చాటుకోవాలని, బీసీ రిజర్వేషన్లు పెంపు ఎజెండాగా బేసరదుగా అన్ని రాజకీయ పార్టీలు ఆయన పిలుపునిచ్చారు . బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, బీసీ




కల్చరల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాసులులి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై తెలంగాణ ఉద్యమ తరాలోనే ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి ఎంతోమంది వీరుల గన్న భువనగిరిని కేంద్రంగా చేసుకొని బీసీల రాజకీయ ఉద్యమానికి వారు పిలుపునిచ్చారు.

గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిటి మల్లయ్య, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగి శ్రీనివాస్ గౌడ్, బీసీ కళాకారుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కౌల్లె జగన్నాథం, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్ మేరు, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, ఇంద్రం రజక, సంధ్యారాణి, శ్యామల, గుంటి మహేష్ మేరు , తదితరులు పాల్గొన్నారు.

# గండిపేటకు వస్తున్న నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టువే

**● గోదావరి జలాలను వాడుకుంటూ కాళేశ్వరం ప్రాజెక్టు పై చిల్లర ప్రచారం చేస్తున్నారు ● సీఎం రేవంత్తో సహా కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గండిపేటకు వస్తున్న నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టువేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ కల్పతరువు, కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టే అన్న నిజాన్ని ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి మూసీకి గోదావరి జలాలను తీసుకువచ్చే పథకానికి శంఖుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డికి మల్లన్నసాగర్ కు గోదావరి నీళ్లు ఎక్కడి నుంచే వస్తాయో చెప్పే నీతి, నిజాయితీ,దమ్ము ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ వర ప్రదాయని కాళేశ్వరంను విఫల ప్రాజెక్టుగా ప్రచారం చేసినందుకు రేవంత్ తో సహా కాంగ్రెస్ నేతలంతా ముందుగాల ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం మీద చెప్పిన అబద్దాలను కప్పి పుచ్చుకోవడానికి మల్లన్న సాగర్ దగ్గర కాకుండా గండిపేట దగ్గర ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నాడని విమర్శించారు. లక్షకోట్ల అవినీతి, కాళేశ్వరం కూలేశ్వరం అన్న ఆరోపణలు చేసిన రేవంత్ , ముఖం చెల్లకనే ఇలా చేశారని చెప్పారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఎలాంటి స్టోరేజ్ కెపాసిటీలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదన్న కేటీఆర్, తాము మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టులో 141 టిఎంసి ల నిల్వ సామర్థ్యంతో 15 రిజర్వాయర్లను నిర్మించామన్నారు.

దీంతో సహజంగానే నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. 2006లో అంచనాలు రూపొందించిన ప్రాణహిత చేవెళ్లకు, 2015లో అంచనాలు రూపొందించిన కాళేశ్వరానికి మధ్య తేడా ఉంటుందన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు తమ హయాంలో 1100 కోట్లతో రూపొందించిన అంచనాలను 7390 కోట్లకు అంటే ఏడు రెట్లు పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేస్తుందన్నారు. ఇంతేకాదు 16 వేల కోట్లతో పూర్తయ్యే మూసి సుందరీకరణ ప్రాజెక్టును కూడా 1,50,000 కోట్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచితే హైదరాబాద్ ప్రజలతో కలిసి దాన్ని బీఆర్ఎస్ అడ్డుకుందన్నారు. దీంతో రూటు మార్చిన రేవంత్ రెడ్డి విడతల వారీగా జనాల సొమ్మును దోచుకునేందుకే ఈ పథకాలను మొదలుపెట్టారని కేటీఆర్ విమర్శించారు. మొన్న 12 లక్షల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకుని చెక్కు చెదరకుండా ఉన్న మేడిగడ్డ బరాజ్ లోని మూడు పిల్లర్లను ఇప్పటివరకు ఎందుకు రిపేర్ చేయించడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. 4 వేల కోట్లతో నిర్మించిన మొత్తం మేడిగడ్డ బరాజ్ లో కేవలం 250 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యే 7వ బ్లాక్ లోని మూడు పిల్లర్ల రిపేర్లను తమ సొంత డబ్బులతో చేస్తామని నిర్మాణ కంపెనీ ఎల్.అండ్. టీ చెప్తుంటే ఇంక ప్రజాధనం వృథా అయ్యే ప్రశ్న ఎక్కడి నుంచి వచ్చిందో రేవంత్ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బనక చర్ల కోసమే మేడిగడ్డను బొందపెట్టే కుట్రలకు రేవంత్ తెర తీశాడని ఆరోపించారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో ఇంకా విచారణ అవసరం లేదన్నారు. పిసిసి ప్రెసిడెంట్ , కడియం శ్రీహరి అప్రూవర్ లుగా మారి నేరాన్ని అంగీకరించారని చెప్పారు. స్పీకర్ వెంటనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాలని డిమాండ్ చేశారు. యూరియా దొరక్క ఇబ్బందులు పడుతున్న 71 లక్షల తెలంగాణ రైతుల కోసం తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనడం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

**ఇంకా కేటీఆర్ ఏమన్నారంటే..**

తెలంగాణ ను సస్యశ్యామలం చేసిన చేసిన బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం ..ఎన్నికలకు మూడు నాలుగు ఏండ్లముందే కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ భయంకరంగా విషం చిమ్మింది. అడ్డమైన అబద్దాలతో ప్రాజెక్టును బద్నాం చేసి ప్రజలకు లేనిపోని అనుమానాలను కలిగించింది. ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అవే విమర్శలు ,ఆరోపణలు కొనసాగిస్తుంది.. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడీలను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బిజెపి జేబు సంస్థలు అని విమర్శిస్తారు కోట్ల రూపాయలు గంగలో కలిపి 22 నెలలు టైం పాస్ చేసి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదన్నట్టుగా ఘోష్ కమిషన్ తోని ఏం సాధించలేకపోయారు.అందుకే రాహుల్ గాంధీ అనునిత్యం విమర్శించే సిబిఐ తోని కాళేశ్వరం మీద విచారణ జరిపిస్తున్నారు.మల్లన్న సాగర్ నుంచి నీళ్లను తీసుకొచ్చి మూసికి పునర్ వైభవాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనంతో పత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది.సరిగ్గా వారం క్రితం కాళేశ్వరం మీద సిబిఐ విచారణకు ఆదేశించిన రేవంత్ రెడ్డి ఇవాళ అదే కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన మల్లన్న సాగర్, మూసి నదుల అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నారు. కాళేశ్వరం కూలేశ్వరం అని వాగిన నోటితోనే ఇవాళ అవే కాళేశ్వరం నీళ్లను హైదరాబాద్ కు తీసుకొస్తా అని చెపుతున్నాడు. మేం చెప్పినట్టుగానే కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు, కామధేనువు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఒప్పుకుంది.

ఇవాళ మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తరలించే పథకానికి శంకుస్థాపన, మొన్న కొండపోచమ్మ సాగర్ నుంచి గంధమల్లకు నీళ్లు తీసుకువచ్చే పనులకు శంకుస్థాపన. కానీ తెల్లారి లేస్తే కాళేశ్వరం మీద అవాకులు, చెవాకులు శాపనార్థాలు. ఇంతకంటే సిగ్గుమాలిన ప్రభుత్వం ఈ దేశంలో లేదు.కాళేశ్వరం ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకుంటూనే దాన్ని బదనాం చేస్తున్న ముఖ్యమంత్రి వైఖరి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా ఉంది.గండిపేటకు తీసుకు వస్తున్నది కాళేశ్వరం నీళ్లా? కాదా అన్న విషయాన్ని ప్రభుత్వ స్పష్టం చేయాలి.కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినందుకు, దానిమీద కమిషన్ వేసి అట్టర్ ఫ్లాప్ అయినందుకు, మళ్లీ సిబిఐ విచారణ పేరుతో మోసం చేస్తున్నందుకు ముందుగా ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా ఏ ముఖ్యమంత్రి కూడా చిత్రీకరించదు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీస్తున్నాడు. కాళేశ్వరం అంటే ఒక బ్యారేజ్ కాదు ఒక రిజర్వాయర్ కాదు ఒక కాల్వ కాదు.

కాళేశ్వరం అంటే ఒక మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ , అనంతగిరి రిజర్వాయర్, గంధ మల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ , మిడ్ మానేరు రాజరాజేశ్వర సాగర్, ఎస్సారెస్పీ పునర్జీవ ప్రాజెక్టు మొత్తంగా కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు ,19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల సొరంగ మార్గం, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాలువలు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్. కాళేశ్వరం అంటే 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, సముద్ర మట్టం కంటే 530 మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోయడం.ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం కాళేశ్వరం తో ఇప్పటిదాకా 240 టీఎంసీల నీటి వినియోగం జరిగింది. 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది.12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకపోలేదు నిక్షేపంలా ఉంది. మీరేమో కూలిపోయిందని అబద్దాలు చెపుతున్నారని మొన్న అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ఎత్తిచూపారు. 20 నెలలుగా బ్యారేజీలు ఎందుకు రిపేరు చేయడం లేదని కూడా అక్బరుద్దీన్ అడిగారు.మొదటినుంచి లక్ష కోట్ల అవినీతి అని కాళేశ్వరంపై కాంగ్రెస్లోని ప్రతి ఒక్కరూ తప్పుడు ప్రచారం చేశారు.94 వేల కోట్ల ఖర్చు చేసిన ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుంది ? ఇదంతా రాజకీయ ఆరోపణ అని రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ పద్మా రెడ్డి గారు కొట్టిపారేసినా ఇంకా ముఖ్యమంత్రికి బుద్ధి రావడం లేదు. 4000 కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో భూసేకరణ ,రిటైనింగ్ వాల్ నిర్మాణం కు అయిన వ్యయాన్ని తీసేస్తే 85 పిల్లర్లు ఉన్న బ్యారేజీ సిమెంట్ స్ట్రక్చర్ నిర్మాణానికే సుమారు 2000 కోట్లు ఖర్చు అయ్యాయి కుంగిన మూడు పిల్లర్లు కల ఏడవ బ్లాక్ ను మాత్రం పునర్నిర్మానం చేస్తే సరిపోతుందని ఎన్డీఎస్ఏ రిపోర్ట్ లో కూడా స్పష్టంగా ఉంది.ఆ ఒక్క ఏడవ బ్లాకు నిర్మాణానికి 250 నుంచి 300 కోట్ల ఖర్చయింది.ప్రభుత్వం నుంచి రూపాయి తీసుకోకుండా తామే సొంతంగా ఆ బ్లాకును పునర్నిర్మిస్తామని ఎల్ అండ్ టీ కంపెనీ చెప్పినా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇందులో ప్రజాధనం ఎక్కడ వృథా అయ్యింది.

బనకచర్ల ప్రాజెక్టు కోసమే మేడిగడ్డ బరాజ్ ను రిపేర్ చేయించకుండా నీళ్లను కిందికి వృథాగా వదులుతున్నారు.94,000 కోట్ల ప్రాజెక్టులో 250 కోట్లు నష్టం జరిగితే, ఆ డబ్బుల్ని కూడా తామే సొంతంగా పెట్టుకుంటామని ఏజెన్సీ ముందుకు వస్తే పట్టించుకోకుండా లక్ష కోట్ల కుంభకోణం అని అబద్ధాలు ప్రచారం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ముక్కు నేలకు రాసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి.17 మే 2023 నాడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేవలం 1100 కోట్ల ఖర్చుతో గోదావరి జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చే పథకానికి రూపకల్పన చేశారు.సముద్ర మట్టానికి 618 మీటర్ల ఎత్తులో కొండపోచమ్మ సాగర్ ఉంటే, 560 మీటర్ల ఎత్తులో మల్లన్న సాగర్ ఉంటుంది. 540 మీటర్లు ఎత్తులో గండిపేట చెరువు ఉంటుంది.కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు గోదావరి జలాలను గ్రావిటీ ద్వారానే తేవచ్చు.అయితే గోదావరి, మూసీ అనుసంధానికి కొండపోచమ్మ సాగర్ సోర్స్ ని ఎందుకు తీసేసారో తెలియదు. ? లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక 1100 కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును ఇవాళ 7390 కోట్లకు పెంచారు అంటే దాదాపు 7 రేట్లు పెంచారు.

ఎవరికోసం ? ఎందుకోసం సమాధానం చెప్పాలి.1100 కోట్లతో కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జిల్లాలను తీసుకొచ్చి రావల్ కోల్ చెరువును నింపి అక్కడి నుంచి గండిపేటకు గ్రావిటీ ద్వారా తీసుకురావొచ్చు.కాని రేవంత్ ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టు పేరు చెప్పి మూడు నీటి శుద్ధి కేంద్రాలు, ఐదు పంప్ హౌస్ లను కడుతుంది. ఎవరి లాభం కోసం కడుతున్నారా? కమిషన్లు దండుకోవడానికా? కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికా.? ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.ఖజానాలో పైసలు లేక పథకాలు అమలు చేయడం లేదని చెప్తున్న రేవంత్ రెడ్డి మరోవైపు ప్రజాధనాన్ని దండుకుంటున్నాడు.తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు రెండు లక్షల కోట్లు అని మొన్న పార్లమెంట్ లోనే కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పినా.. సిగ్గులేకుండా మొన్న అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు 8 లక్షల కోట్లు, 7 లక్షల కోట్ల అప్పు అని నోటికి వచ్చినట్లు వాగారు.సంక్షేమ పథకాలు అమలుకు పైసలు లేవు అని చెప్తున్న ప్రభుత్వం ?7400 కోట్ల ప్రాజెక్టుకు అర్జెంటుగా శంకుస్థాపన ఎందుకు చేస్తుందో ముఖ్య మంత్రి సమాధానం చెప్పాలి.

**తెలంగాణ ప్రభుత్వము**
**రెవిన్యు (భూసేకరణ) శాఖ**
**(చట్టం 30/2013 లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ - (1) రూల్ 25 ప్రకారం 10 ఎ అనుసరించి)**
**కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)**
**ఫారం-7**
**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం. 70/2025 తేది: 03-09-2025
జిల్లా కార్యాలయపు ఫైల్ నెం. జి4/4250/2023 తేది: 28-08-2025
ఫైల్ నెం. సి/33/1/2024 తేది: 20-08-2025

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లాకలెక్టరు యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఆలేరు మండలం, టంగుటూర్ గ్రామములో విస్తీర్ణము ఎ.5.04 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-PHASE-II 1R OF D13 OF CRMC PROJECT నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావునయాదాద్రి - భువనగిరి జిల్లాలో ఆలేరు మండలం, టంగుటూర్ గ్రామములో విస్తీర్ణము ఎ.5.04 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-PHASE-II 1R OF D13 OF CRMC PROJECT నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

**గ్రామము : టంగుటూర్ షెడ్యూలు మండలము: ఆలేరు జిల్లా: యాదాద్రి భువనగిరి,**

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ ఇనాం) | పట్టాదారు పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారు తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్లు రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 435/ 0.38 | ఖుష్కి/పటా | తూటుకూరు రాజ్యలక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డి | తూటుకూరు రాజ్యలక్ష్మి భర్త శ్రీనివాస్ రెడ్డి | 0.09 | - |
| | | రుద్రోజు రవి శంకర్ ప్రసాద్ | రుద్రోజు రవి శంకర్ ప్రసాద్ | 0.10 | - |
| | | రుద్రోజు సంపత్ కుమార్ | రుద్రోజు సంపత్ కుమార్ | 0.10 | - |
| | | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.09 | - |
| 438/0.02 1/4 | ఖుష్కి/పట్టా | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.02 1/4 | - |
| 434/ 0.29 1/2 | ఖుష్కి/పటా | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | ఎంబరి రమేష్ కుమార్ తండ్రి రాజయ్య | 0.08 | 1 |
| | | కటాశా లక్ష్మీ గణపతి ప్రవేట్ లిమిటెడ్ | కటాశా లక్ష్మీ గణపతి ప్రవేట్ లిమిటెడ్ | 0.18 1/2 | - |
| 433 1.29 1/2 | ఖుష్కి/పటా | దొంతి ఎల్లమ్మ భర్త అంజయ్య | దొంతి ఎల్లమ్మ భర్త అంజయ్య | 0.26 3/4 | - |
| | | గడిపల్లి ఉదయ్ కుమార్ తండ్రి రంగా రెడ్డి | గడిపల్లి ఉదయ్ కుమార్ తండ్రి రంగా రెడ్డి | 0.01 1/2 | - |
| | | బుర్రి అయిలయ్య | బుర్రి అయిలయ్య | 0.00 3/4 | - |
| | | తునికి ఇస్తారి తండ్రి నర్సయ్య | తునికి ఇస్తారి తండ్రి నర్సయ్య | 0.22 1/2 | టేకుచెట్లు-10 |
| | | దంతాలపల్లి శివారెడ్డి తండ్రి జంగారెడ్డి | దంతాలపల్లి శివారెడ్డి తండ్రి జంగారెడ్డి | 0.18 | - |
| 431/ 1.01 1/2 | ఖుష్కి/పట్టా | డి. రావణ బ్రహ్మారెడ్డి తండ్రి శివారెడ్డి | డి. రావణ బ్రహ్మారెడ్డి తండ్రి శివారెడ్డి | 0.06 1/2 | - |
| | | బొప్పిడి పుష్పకళ భర్త సోమ రాజు బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య బొప్పిడి పద్మ భర్త కుమారస్వామి | బొప్పిడి పుష్పకళ భర్త సోమ రాజు బొప్పిడి అయిలయ్య తండ్రి అయిలయ్య బొప్పిడి పద్మ భర్త కుమారస్వామి | 0.35 | - |
| 426 0.26 1/4 | ఖుష్కి/పటా | గాడిపల్లి వెంకట రమణా రెడ్డి తండ్రి రామక్రిష్ణారెడ్డి | గాడిపల్లి వెంకట రమణా రెడ్డి తండ్రి రామక్రిష్ణారెడ్డి | 0.26 1/4 | - |
| | | | మొత్తము | 5.04 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణవలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, అ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళలనందు చూసుకోనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.589/LA-PP/ADVT/PUB/2025-26

# 'బుకీ' గ్రాండ్‌గా లాంచ్

అజయ్ దిషన్, ధనుష హీరో హీరోయిన్స్‌గా గణేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ 'బుకీ'. విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, శరవంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై రామంజేయులు జవ్వాజీ నిర్మిస్తున్నారు. వివిఎఫ్సి ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈ రోజు గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి సత్య దేవ్ ఫస్ట్ క్లాప్ కొట్టారు. సి కళ్యాణ్ కెమెరా



స్విచ్ ఆన్ చేశారు. మంచు లక్ష్మి స్క్రిప్ట్ అందించారు. విజయ్ ఆంథోని, రామాంజనేయులు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పాండియరాజన్, సునీల్, లక్ష్మి మంచు, ఇందుమతి, వివేక్ ప్రసన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ ఆంటోని మ్యూజిక్ అందిస్తున్నారు. మూవీ లాంచింగ్ ప్రెస్ మీట్ లో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ.. ఈ సినిమా షూటింగ్ ని ఆల్రెడీ మొదలుపెట్టాం. సినిమా ఫుటేజ్ చూశాను. చాలా అద్భుతంగా ఉంది. డైరెక్టర్ మాట్లాడుతూ.. విజయ్ డాక్టర్ సలీం సినిమాకి నేను సినిమాటోగ్రాఫర్‌గా పని చేశాను. నాకు అవకాశం ఇచ్చిన విజయ్‌కి థాంక్యూ. డైరెక్టర్‌గా బుకి నా ఫస్ట్ సినిమా. విజయ్ ఆంటోనీ గారు లేకపోతే నేను ఉండే వాడిని కాదు. నన్ను బిలీవ్ చేసి ఈ సినిమా ఇచ్చిన నిర్మాత రామ్ గారికి ధన్యవాదాలు. సినిమా చాలా అద్భుతంగా వస్తుంది. మీ అందరి బ్లెస్సింగ్స్ కావాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ రామంజేయులు మాట్లాడుతూ.. మా పూజా కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. ఇప్పుడున్న యూత్ కి అద్భుతంగా కనెక్ట్ అయ్యేలా ఈ స్క్రిప్ట్ ని రెడీ చేసాము. ఈ సినిమాలో మంచి మెసేజ్ కూడా ఉంది. చిన్నలకు పెద్దలకు అందరికీ నచ్చేలా ఉంటుంది. అజయ్ చాలా టాలెంటెడ్. మంచు లక్ష్మి గారు సునీల్ గారు మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ గారు ఈ సినిమాలో ఉండడం పెద్ద ఎసెట్. డైరెక్టర్ గారికి చాలా విజన్ ఉంది. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

# 'తెలుసు కదా' షూటింగ్ పూర్తి చేసుకున్న రాశీ ఖన్నా

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న నిర్మిస్తున్నారు. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు. 'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ.. కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి... 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన అద్భుతమైన టీంకి కృతజ్ఞతలు. మేము



సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌గా ఉంటుంది. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.ఫస్ట్ సింగిల్ – మల్లికా గంధ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీకి డీవోపీ జ్ఞాన శేఖర్. నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్ల ఆర్ట్ డైరెక్షన్, కాస్ట్యూమ్స్ షీతల్ శర్మ. తెలుసు కదా సినిమా ఈ దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల కానుంది.

# విమల్ కృష్ణ దర్శకత్వంలో రాగ్ మయూర్

రచయిత-దర్శకుడు విమల్ కృష్ణ, సృజనాత్మక కథలకు పేరుగాంచాడు, 2022 కామెడీ డిజె టిల్లు తో విజయవంతంగా అరంగేట్రం చేశాడు. ఈ చిత్రం భారీ సంచలనంగా మారింది మరియు ఆ పాత్ర తెలుగు రాష్ట్రాల్లో ఇంటి పేరుగా మారింది. ప్రతిభావంతులైన దర్శకుడు చిన్న విరామం తర్వాత తిరిగి వచ్చాడు, అన్ని సినీ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. అతను మరో వింత పాత్రను క్రేజీ విధంగా సృష్టించడానికి మరియు పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నాడు. చిత్రనిర్మాత ఇప్పుడు చిలకా ప్రొడక్షన్స్ నిర్మించనున్న తన తదుపరి ప్రాజెక్ట్‌తో తిరిగి వచ్చాడు. ఇటీవల మేకర్స్ విమల్ కృష్ణ మరియు సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల




నటించిన సరదా వీడియోతో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఈ వీడియో వైరల్ అయ్యింది మరియు ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై అంచనాలను పెంచింది. అధికారిక పూజా వేడుకను పూర్తి చేయడం ద్వారా మేకర్స్ ఆశ్చర్యపోయారు. ఈ చిత్రంలో ప్రతిభావంతులైన రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్, ప్రిన్స్ సెసిల్, అనన్యయ, చరిత్ర్ మరియు ఇతరులు నటించారు. విమల్ కృష్ణ ప్రతిభావంతులైన సాంకేతిక బృందాన్ని ఎంపిక చేశారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు మరియు శ్రీ చరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. జె.కె. మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు మరియు ఎడిటింగ్‌ను అభినవ్ కునప రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం బృందం హాజరయ్యారు. మేఘ చిలక మరియు స్నేహ జగ్తి యాని క్లాప్ కొట్టారు. సునీల్ నామా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, విమల్ కృష్ణ స్క్రిప్ట్ అందజేశారు. పూజా కార్యక్రమంలో చాలా ప్రత్యేక క్షణాలు జరిగాయి. ఈ చిత్రం షూటింగ్ ఈరోజు నటీనటులతో ప్రారంభమైంది చేరారు.

# 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ

'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. దేశంలోని ప్రతిష్టాత్మక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE)లో బెల్ మోగించిన తొలి దక్షిణ భారత నటుడిగా గౌరవం దక్కించుకున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టం బాలకృష్ణ ఎన్ఎస్ఈ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు బసవతా రకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ &రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు హాజరయ్యారు. తన తల్లి స్మారకార్థంగా స్థాపించబడిన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు బాలకృష్ణ ఎన్నేళ్లుగా అండగా నిలుస్తూ, దేశవ్యాప్తంగా వేలాది మంది ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్యం అందేలా కృషి చేస్తున్నారు. ఎన్ఎస్ఈలో బెల్ మోగించే గౌరవం పారిశ్రామిక దిగ్గజాలు, సంస్కరణకారులు, జాతీయ ప్రాధాన్యత కలిగిన వ్యక్తులకే లభిస్తుంది. ఆ జాబితాలో బాల కృష్ణ చేరడం ఆయన సినీ, రాజకీయ ప్రస్థానం మాత్రమే కాదు సామాజిక సేవ, వైద్య రంగంపై చూపుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. ఇటీవలే బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కిన విషయం తెలిసిందే. ఆయన నటించిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం అఖండ 2 విడుదలకు సిద్ధమవుతుండగా, ఈ చారిత్రాత్మక ఘట్టం ఆయన కెరీర్‌లో మరో విశిష్ట మైలురాయిగా నిలిచిపోయింది. సినీ, రాజకీయాలకు మించి బాలకృష్ణ మాన వతా విలువలు, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల




హృదయాల్లో చెరగని ముద్ర వేసినట్టు ఈ ఘట్టం మరోసారి రుజువు చేసింది.

# 'భద్రకాళి' చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది - తృప్తి రవీంద్ర, రియా జిత్తు



హీరో విజయ్ ఆంటోనీ 'మార్గన్' విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కనెక్ట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ తృప్తి రవీంద్ర, రియా జిత్తు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. హీరోయిన్ తృప్తి రవీంద్ర మాట్లాడుతూ.. మాది మహారాష్ట్ర. తమిళ్లో హీరోయిన్‌గా ఇది నా ఫస్ట్ సినిమా. సినిమాల్లోకి రాకముందు నేను సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పని చేశాను. ఇంజనీరింగ్ సమయంలోనే నాకు సినిమా పట్ల చాలా ఆసక్తి ఉండేది. థియేటర్స్ ప్లేస్ కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కెమెరా ముందు నటించడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చే విషయం. కొన్ని టీవీ కమర్షియల్స్ కూడా చేశాను. అరుణ్ డైరెక్షన్ టీం నుంచి ఈ సినిమా కోసం ఆడిషన్ కాల్ వచ్చింది. తర్వాత ఆడిషన్ ఇచ్చాను. లుక్ టెస్ట్ చేసిన తర్వాత ఈ క్యారెక్టర్ కోసం ఓకే చేశారు. ఈ సినిమాలో చాలా రిలేటబుల్ క్యారెక్టర్ చేస్తున్నాను. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా క్యారెక్టర్ డిజైన్ చేశారు. ఈ సినిమా చాలా బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను.

# తెలుగు సినిమా ఖ్యాతిని మరో మెట్టు పైకి తీసుకెళ్లేలా "ఏ మాస్టర్ పీస్"

శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు పూర్వాజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వజ్, మనీష్ గిలాడ, అషు రెడ్డి లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీకాంత్ కంద్రేగుల, మనీష్ గిలాడ, ప్రజయ్ కామత్ నిర్మిస్తున్నారు. "ఏ మాస్టర్ పీస్" సినిమా ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. క్లైమాక్స్ సీన్స్ రూపొందిస్తున్నారు. ఈ రోజు "ఏ మాస్టర్ పీస్" షూటింగ్ కవరేజ్ కు మీడియా మిత్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో దర్శకుడు పూర్వాజ్ మాట్లాడుతూ – "ఏ మాస్టర్ పీస్" సినిమా షూటింగ్ కవరేజ్ కు వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ ప్రాజెక్ట్ మొదలయ్యేందుకు శ్రీకాంత్ కంద్రేగుల గారు కారణం. ఆ తర్వాత మనీష్ గిలాడ మా చిత్ర ప్రొడక్షన్ లో భాగమై



సినిమాను ఇంకో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఈ చిత్రంలో సూపర్ విలన్ గా నటిస్తున్నారు. అరవింద్ కృష్ణ కెరీర్ గురించి మీ అందరికీ తెలిసిందే. "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో సూపర్ హీరోగా ఆయన కనిపిస్తారు. ఈ చిత్ర కథను మన పురాణా ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొంది తయారుచేశాను. దశరథ మహారాజు మంత్రుల్లో ఒకరైన సుమంత్రుడికి శ్రీరాముడు వనవాసం వెళ్తున్న సమయంలో ఒక వరం లభిస్తుంది, ఆ వరం నేపథ్యంగా సూపర్ హీరో క్యారెక్టర్ ను, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి చెందిన ఒక అంశంతో సూపర్ విలన్ పాత్రను క్రియేట్ చేశాం. శ్రీరాముడి త్రేతాయుగానికి, హిరణ్యకశ్యపుడి ద్వాపర యుగానికి, ఇప్పటి కలియుగానికి అనుసంధానిస్తూ సాగే ఒక కొత్త తరహా స్క్రిప్ట్ ను "ఏ మాస్టర్ పీస్" చిత్రంలో చూస్తారు. అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా అద్భుతంగా పర్ ఫార్మ్ చేశారు. అలాగే మనీష్ గిలాడ సూపర్ విలన్ గా ఆకట్టుకుంటాడు. డిఫరెంట్ రోల్స్ లో జ్యోతి పూర్వజ్ నా వైఫ్, ఎంతో బాగా నటించింది. మా టీమ్ అంతా నా వెన్నంటి ఉండి మూవీకి వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ షూటింగ్ జరుగుతోంది. ఈ కథలో శివుడి నేపథ్యం ఉంటుంది కాబట్టి మేము అనుకున్న వర్క్ అనుకున్నట్లు జరిగితే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

# 'మిరాయ్' పండగ లాంటి సినిమా. టీజర్ ట్రైలర్ అద్భుతంగా వున్నాయి - హీరో ధ్రువా సర్జా

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ బెంగళూరులో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ధ్రువ సర్జా ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. హీరో ధ్రువా సర్జా మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా



ధన్యవాదాలు. సెప్టెంబర్ 12న ఒక పండగ లాంటి మిరాయ్ సినిమా విడుదలవుతుంది. చాలా అద్భుతమైన నటీనటులు టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేశారు. తేజ, మంచు మనోజ్, జగపతిబాబు, జయరాం గారు డైరెక్టర్ కార్తిక్ టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. విశ్వప్రసాద్ గారు చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని చాలా అద్భుతంగా నిర్మించారు. తేజ చేసిన హనుమాన్ సినిమా నాకు చాలా ఇష్టం. మిరాయ్ టీజర్ ట్రైలర్ చాలా అద్భుతంగా ఉన్నాయి. తప్పకుండా ఈ సినిమాని కన్నడ ప్రేక్షకులందు చూసి గొప్పగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. హీరో తేజా సజ్జా మాట్లాడుతూ.. కన్నడ ప్రజలందరికీ నమస్కారం.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' సాంగ్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూకా ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలేతో తన పెన్ పవర్ చూపించారు. మహేష్‌బాబు పి దర్శకత్వంలో ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ పాట అగ్రస్థానంలో కొనసాగుతోంది. బిగ్గెస్ట్ మ్యూజిక్ హిట్లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు, సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. రామ్ పోతినేని హై-ఆక్టేన్ వోకల్స్, అద్భుతమైన స్క్రీన్ ప్రజెన్స్ హైలైట్ నిలిచింది. వివేక్ & మెర్విన్



స్వరపరిచిన ఈ ట్రాక్, ఎనర్జిటిక్ బీట్స్‌తో యూత్ అండ్ ఫెస్టివల్ వైబ్‌ను సృష్టిస్తుంది. ఈ పాట రామ్, అతని గ్యాంగ్ తమ అభిమాన స్టార్ చిత్రం విజయంపై ఆనందిస్తున్నప్పుడు, పందెం ఓడిపోయిన యాంటీ-ఫ్యాన్స్‌ను ట్రోల్ చేస్తున్న మూమెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది. భాస్కర భట్ల క్యాచి లిరిక్స్ తో వినోదాన్ని, అభిమానుల జ్ఞాపకాలను అద్భుతంగా అందించారు. ఈ ట్రాక్ ముఖ్యంగా ఫస్ట్ డే ఫస్ట్ షో FDFS మ్యాడ్ నెస్‌ని ప్రజెంట్ చేసింది. ఇది రామ్ అభిమానులకే కాకుండా ప్రతిస్టార్ అభిమానులకు ఒక వేడుకగా మారింది. రామ్‌పోతినేని తొలిసా రిగా పాడిన ఈ సాంగ్ లో ఆయన వోకల్స్ ఎనర్జీ, ఫన్, వైబ్, కరిజ్మా పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# 'కిష్కింధపురి' చాలా ఎంగేజింగ్ హారర్ మిస్టరీ థ్రిల్లర్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్ల పాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సిని మాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కౌశిక్ పెగల్లపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

నా ఫస్ట్ సినిమా చావు కబురు చల్లగా. ఆ సినిమా తర్వాత గీత ఆర్ట్స్ లోనే మరో సినిమా చేయాలి. అయితే కొన్ని కారణాల వల్ల డిలే అయింది. ఒక సందర్భంలో నిర్మాత సాహు గారికి ఈ కథ చెప్పాను. ఆయనకి చాలా నచ్చింది. తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ గారు విన్నారు. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అందరికీ కథ నచ్చుడంతో ప్రాజెక్ట్ ని మొదలుపెట్టాం.

**హారర్ సినిమానే చెప్పాలని ఎందుకు అనిపించింది?**

నాకు హారర్ సినిమా చాలా ఇష్టం, ఆ జానెర్‌కి ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. హారర్‌ని ఇష్టపడే ఆడియన్స్‌కి నచ్చేలా ఒక కథ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. కిష్కిందపురి హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా. ఇందులో ఎడ్జ్ అఫ్ ది సీట్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా వున్నాయి. ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనే ఈ సినిమా చేయడం జరిగింది. నాకు ప్రతి సినిమాలో ఒక కొత్త విషయాన్ని చెప్పాలని ఆలోచన ఉంటుంది. నాకు తొలి సినిమాలో కూడా చాలా వైవిధ్యమైనటు వంటి అంశాన్ని చెప్పడం జరిగింది. ఈ సినిమా కూడా హారర్ లో ఒక కొత్త అనుభూతిని అందించబోతుంది. చాలా ఇంపార్టెంట్ విషయాన్ని ఈ సినిమాతో చెబుతున్నాం.

**ఈ కథ విన్న తర్వాత సాయి శ్రీనివాస్ గారు ఎలా రియాక్ట్ అయ్యారు?**

ఈ కథ ఆయనకు చాలా నచ్చి. సాయి గారు యాక్షన్ హల్క్ హీరో. ఆయన ఈ కథ విని ఉన్నది ఉన్నట్లుగా తీయమని చెప్పారు. మేము ఏదైతే అనుకున్నామో అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది. కథ, విజువల్, టెక్నికల్ గా ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని సాయి గారు మొదటి నుంచి నన్ను చాలా సపోర్ట్ చేశారు.

**కిస్కిందపురి టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

కిష్కింధపురి అంటే మనకి రామాయణం గుర్తొస్తుంది. ఈ కథకి స్ఫూర్తి రామాయణం. అయితే ఆ స్ఫూర్తి చాలా మెటాఫర్ గా వుంటుంది. ఈ సినిమాని డీ కోడ్ చేసుకున్న వారికి రామాయణం నుంచి చాలా రిఫరెన్స్ దొరుకుతాయి.

**అనుపమ క్యారెక్టర్ గురించి?**

అనుపమ ఇప్పటివరకు చేయని క్యారెక్టర్ చేశారు. ఇందులో హీరో హీరోయిన్ క్యారెక్టర్స్ నేను చూసిన రియల్ లైఫ్ ఇన్సిడెంట్ ఇన్స్పిరేషన్ గా తీసుకున్నాను. ఇద్దరు కూడా కొత్తగా కనిపిస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044